visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

సంపుటి 18 | సంచిక 154

బుధవారం | 26 మార్చి 2025 | విజయవాడ

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

☞ కరెంట్ అఫైర్స్

☞ నమూనా ప్రశ్నాపత్రాలు

☞ విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, ఫాల్గుణమాసం బహుళ. ద్వాదశి రా.10.37, ధనిష్ఠ రా.11.47, వర్జ్యం లేదు

రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.48 నుంచి 12.34 వరకు

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



5లో

● 32 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్ ● 10 పాయింట్లు పెరిగిన నిఫ్టీ ● 5.79 శాతం పతనమైన జొమాటో షేర్లు

## జమిలి ఎన్నికల జేపీసీ గడువు పొడిగింపు






6లో

● రాజ్యాంగ సవరణ బిల్లుపై అధ్యయనానికి మరికొంత సమయం ● జేపీసీ కాల పరిమితి పెంపునకు లోక్‌సభ ఆమోదం

# విధ్వంసం నుంచి వికాసం వైపు

● మాట ఇచ్చినట్లుగానే మంచి పాలన అందిస్తున్నాం ● 15 శాతం వృద్ధితోనే స్వర్ణాంధ్ర-2047 సాధ్యం ● ప్రతీ అధికారి ప్రజల పట్ల బాధ్యతగా వ్యవహరించాలి ● గౌరవభావంతో సంక్షేమ పథకాలు అందించండి ● ఏప్రిల్ మొదటివారంలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ● జిల్లాల కలెక్టర్ల తొలిరోజు సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

విధ్వంసమైన రాష్ట్రాన్ని గాడిన పెట్టి, పునర్నిర్మిస్తామని ఎన్నికల ముందు ప్రజలకు హామీ ఇచ్చినట్టుగానే... దానిని నిలబెట్టుకునేందుకు ఈ 9 నెలల పాలనలో కృషి చేశామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లూ తమ విధ్వంస పాలనతో రాష్ట్రాన్ని వెనక్కి తీసుకెళ్లిందని, జరిగిన నష్టాన్ని రాష్ట్రం అధిగమించి అభివృద్ధి చెందేలా, ప్రజలకు సంక్షేమం అందించేలా చిత్తశుద్ధితో పనిచేయాలని ముఖ్యమంత్రి జిల్లాల కలెక్టర్లకు సూచించారు. సచివాలయంలో మంగళవారం జరిగిన మొదటిరోజు కలెక్టర్ల సమావేశంలో మాట్లాడిన ముఖ్యమంత్రి... రానున్న రోజుల్లో ప్రజల కోసం, జిల్లా కోసం ఏం చేయాలనే దానిపై యాక్షన్ ప్లాన్ తయారుచేసుకోవాలని కలెక్టర్లకు సూచించారు.






2లో

# క్షయపై పోరు తీవ్రతరం

● టీబీ ముక్త్ భారత్ అభియాన్ క్షయ రహిత భారత్‌కు 100 రోజుల ప్రచారం ● క్షయ రహితమే భారత్‌కు బలమైన పునాది ● ప్రచారం ముగింపు సందర్భంగా ఎక్స్‌లో షేర్ చేసిన ప్రధానమంత్రి మోడీ ● 12.97 కోట్ల మంది ప్రజలను పరీక్షించినట్టు ప్రకటించిన ఆరోగ్య మంత్రి నడ్డా ● 21,000 కంటే ఎక్కువ టీబీ అవగాహన కార్యక్రమాలు నిర్వహణ





6లో

టిబికి వ్యతిరేకంగా భారతదేశం యొక్క పోరాటం అద్భుతమైన పురోగతిని సాధిస్తోందని ప్రధాని మోడీ అన్నారు. డిసెంబర్ 7న ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రారంభించిన 100 రోజుల ప్రచారం మార్చి 24న ముగిసిన సందర్భంగా టిబి -రహిత భారతదేశం కోసం బలమైన పునాదిని నెలకొల్పడమే లక్ష్యం అని నడ్డా కథనంలో తెలిపారు.

## పీఎం కిసాన్... అనర్హుల నుంచి రూ.416 కోట్లు రికవరీ

### కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకంలో అనర్హుల ఏరివేతకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోన్న విషయం తెలిసిందే.



6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## నాలుగు నెలల్లో మాస్టర్ ప్లాన్



2లో

● రాబోయే 30 సంవత్సరాలను పరిగణనలోకి తీసుకుని ప్రణాళికలు ● త్వరలో టి ఆర్ బాండ్ల సమస్య పరిష్కారం ● 43 వేల కోట్లతో సీఆర్‌డిఏ పనులకు టెండర్లు ● మంత్రి నారాయణ

## ఐటీ, అడ్వాన్స్డ్ కోర్సుల్లో నైపుణ్యాభివృద్ధికి సిస్కోతో ఒప్పందం

● ఒప్పందం ద్వారా 50 వేల మంది యువతకు డిజిటల్, ఐటీ నైపుణ్యాభివృద్ధి శిక్షణ ● మంత్రి నారా లోకేష్ సమక్షంలో సిస్కో - ఏపీఎస్ఎస్ డీసీ ఎంఓయు

వివరాలు-2లో



## ఏప్రిల్ 8 వరకు వంశీ రిమాండ్ పొడగింపు



2లో

గన్నవరం టీడీపీ ఆఫీసులో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేసే సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పోలీసులు అరెస్ట్ చేయడం తెలిసిందే. ప్రస్తుతం విజయవాడ జైల్లో వంశీ రిమాండ్ ఖైదీగా ఉన్నారు. తాజాగా, విజయవాడ ఎస్సీ, ఎస్టీ న్యాయస్థానం వంశీకి ఏప్రిల్ 8 వరకు రిమాండ్ పొడిగించింది. ఇటీవల కోర్టు వంశీకి ఈ నెల 25 వరకు రిమాండ్ విధించగా, అది నేటితో ముగిసింది. దాంతో, వంశీని పోలీసులు న్యాయస్థానంలో హాజరుపరిచారు.

## చేనేతలకు 365 రోజుల పనే లక్ష్యం

● చేనేతలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం ● ఎగ్జిబిషన్ల ఏర్పాటుతో చేనేత వస్త్రాల అమ్మకాలు పెరిగాయన్న మంత్రి ● మంత్రి సవితకు నేతన్నల ధన్యవాదాలు ● ఎగ్జిబిషన్ల నిర్వహణతో రోజూ మాకు పని దొరుకుతోందని వెల్లడి ● రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత

నేతన్నలకు 365 రోజుల పాటు పని కల్పించడంతో పాటు మార్కెటింగ్ సదుపాయం కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం మరిన్ని ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయనున్నామని స్పష్టం చేశారు.



2లో

అంతా ఇంతే!



మన ఆస్తులు కాపాడటానికే సారొచ్చినట్టున్నారు

## ప్రైవేటు భూములేవీ 22ఏలో ఉండకూడదు

● పేదలకు న్యాయం చేయాలన్నదే సీఎం తపన ● 22ఏ, ఫ్రీహోల్డ్ భూములపై ప్రత్యేక డ్రైవ్ ● జిల్లాల్లో ప్రత్యేకంగా రియల్ ఎస్టేట్ కమిటీల ఏర్పాటు ● భూ సమస్యలపైన కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి ● రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్



2లో

రాష్ట్రంలో ప్రైవేటు భూములేవీ కూడా 22ఏలో ఉండకూడదనేదే ప్రభుత్వ ఆశయమని, ఆ దిశగా జిల్లా కలెక్టర్లు పనిచేయాలని రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ జిల్లా కలెక్టర్లకు సూచించారు.

## న్యాయమూర్తి ఇంట్లో నోట్ల కట్టలు



6లో

● పార్లమెంట్ సీరియస్, అఖిలపక్షం ఏర్పాటు

స్వతంత్ర భారత దేశ చరిత్రలోనే ఇది ఓ చీకటి అధ్యాయం. ఇప్పటి వరకు లంచం తీసుకున్న ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకుల గురించి విన్నాం, చదివాం, చూశాం. న్యాయ వ్యవస్థలో కూడా ఇలాంటి చీడపురుగులు అక్కడక్కడా ఉంటాయని తెలుసు, అప్పుడప్పుడూ కొందరి బండారాలు బయటపడ్డాయి కూడా.

## వివేకా హత్య కేసును ఎంపీ అవినాష్ తప్పుదోవ పట్టించారు



2లో

మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసును వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డి తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నం చేశారని ఏపీ ప్రభుత్వం తెలిపింది. దీనిపై సుప్రీం కోర్టులో అదనపు అఫిడవిట్‌ను దాఖలు చేసింది. ఎంపీ అవినాష్ రెడ్డి మార్గదర్శకత్వంలోనే సీబీఐ అధికారి రాంసింగ్, సునీత, నర్రెడ్డిలపై కేసు నమోదు చేశారని అందులో పేర్కొంది.



● సుప్రీంకోర్టుకు అఫిడవిట్ లో తెలియచేసిన ఏపీ ప్రభుత్వం ● వివేక హత్య ఉద్దేశ పూర్వకంగానే జరిగింది ● రాంసింగ్, సునీత, ఆమె భర్తను ఇరికించే ప్రయత్నం చేశారన్న ఏపీ ప్రభుత్వం ● తనను అవినాశ్ బెదిరించారని ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ రాజు అంగీకరించారని వెల్లడి ● రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ కె.రాజేశ్వరరెడ్డి, ఏఎస్ ఐజీ రామకృష్ణారెడ్డి కేసు మొత్తాన్ని నడిపించారన్న ప్రభుత్వం

## డిజిటల్ మోసాలపై కేంద్రం దృష్టి



6లో


● డిజిటల్ అరెస్టులపై చర్యలకు ఉపక్రమణ ● ఇప్పటివరకు 7.81 లక్షల సిమ్ కార్డులు, 83 వేల వాట్సాప్ ఖాతాలను నిలిపివేత ● లోక్‌సభలో కేంద్ర హోమ్‌శాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి

## వివేకా హత్య కేసును ఎంపీ అవినాష్ తప్పుదోవ పట్టించారు

స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసును వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డి తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నం చేశారని ఏపీ ప్రభుత్వం తెలిపింది. దీనిపై సుప్రీం కోర్టులో అదనపు అఫిడవిట్‌ను దాఖలు చేసింది. ఎంపీ అవినాష్ రెడ్డి మార్గదర్శకత్వంలోనే సీబీఐ అధికారి రాంసింగ్, సునీత, నర్రెడ్డిలపై కేసు నమోదు చేశారని అందులో పేర్కొంది. వైఎస్ వివేకా హత్య కేసును ఉద్దేశపూర్వకంగా తారుమారు చేసేందుకు కుట్ర జరిగిందని ఏపీ సర్కార్ వివరించింది. సుప్రీంలో దాఖలు చేసిన అదనపు అఫిడవిట్‌లో ఏపీ ప్రభుత్వం ఆశ్చర్యకరమైన విషయాలను వెల్లడించింది. రాంసింగ్, సునీత, నర్రెడ్డిలపై వివేకా పీఏ కృష్ణారెడ్డి దాఖలు చేసిన కేసులో అదనపు డాక్యుమెంట్లను సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం దాఖలు చేసింది. ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటీషన్‌లో ఆశ్చర్యకరమైన అంశాలు వెలుగులోకి వచ్చాయి. సునీతా, నర్రెడ్డి రాజశేఖరరెడ్డిలను కూడా కుట్రకోణంలో భాగంగా ఈ కేసులో ఇరికించాలని చూశారని పేర్కొంది. రాంసింగ్‌పై కేసు పెట్టినప్పుడు ఉన్న ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ జి.రాజు ప్రొఫెషనల్‌గా కేసును విచారించలేదని తెలిపింది. తనను అవినాష్ రెడ్డి బెదిరించినట్లు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ జి. రాజు అంగీకరించినట్లు పిటీషన్‌లో ఏపీ ప్రభుత్వం చెప్పింది. రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ కె. రాజేశ్వరరెడ్డి, ఏఎస్ఐజి. రామకృష్ణారెడ్డిలే ప్రధాన పాత్రదారులని.. వారిద్దరే ఈ కేసు మొత్తాన్ని నడిపించారని సర్కార్ తెలిపింది. ఎఫ్ఐఆర్ నమోదు చేయడం, సాక్ష్యులను విచారించినట్లు దొంగ వాంగ్మూలాలు పుట్టించడం, చార్జిషీటు దాఖలు చేయడం ... ఇలా ప్రతి ఒక్కటీ రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ కె. రాజేశ్వరరెడ్డి, ఏ ఎస్ ఐ జి. రామకృష్ణారెడ్డిలే చేశారని పిటిషన్‌లో తెలిపింది. ఎంపీ కృష్ణారెడ్డి చెప్పిన వాటిల్లో ఏ ఒక్కదానికీ సరైన ఆధారాలను చూపలేకపోయారని.. అసలు ఎంపీ కృష్ణారెడ్డిని రాంసింగ్ ఎప్పుడూ విచారించలేదని చెప్పింది. తనను రాంసింగ్ హింసించి, థర్డ్ డిగ్రీ ఉపయోగించి వైఎస్ అవినాష్, ఆయన కుటుంబసభ్యులకు వ్యతిరేకంగా స్టేట్‌మెంట్ తీసుకున్నారని ఎంపీ కృష్ణారెడ్డి చెప్పిన వాటిల్లో ఏ ఒక్కటీ నిజం లేదని వెల్లడించింది. సాక్ష్యులను విచారించకుండానే విచారించినట్లు చార్జిషీటును తయారు చేశారని తెలిపింది. ఏఎస్ఐజి రామకృష్ణారెడ్డి నివాసంలోనే తతంగం అంతా పూర్తి చేశారని.. కేవలం 12 రోజుల్లోనే కట్టు కథలన్నీ అల్లి రాంసింగ్, సునీత, నర్రెడ్డి పైన కేసు నమోదు చేశారని పిటిషన్‌లో తెలిపింది.

# విధ్వంసం నుంచి వికాసం వైపు

**● మాట ఇచ్చినట్లుగానే మంచి పాలన అందిస్తున్నాం ● 15శాతం వృద్ధితోనే స్వర్ణాంధ్ర-2047 సాధ్యం ● ప్రతీ అధికారి ప్రజల పట్ల బాధ్యతగా వ్యవహరించాలి ● గౌరవభావంతో సంక్షేమ పథకాలు అందించండి ● ఏప్రిల్ మొదటివారంలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ● జిల్లాల కలెక్టర్ల తొలిరోజు సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు**



అమరావతి, మార్చి 25 : విధ్వంసమైన రాష్ట్రాన్ని గాడిన పెట్టి, పునర్నిర్మిస్తామని ఎన్నికల ముందు ప్రజలకు హామీ ఇచ్చినట్టుగానే... దానిని నిలబెట్టుకునేందుకు ఈ 9 నెలల పాలనలో కృషి చేశామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లు తమ విధ్వంస పాలనతో రాష్ట్రాన్ని వెనక్కి తీసుకెళ్లిందని, జరిగిన నష్టాన్ని రాష్ట్రం అధిగమించి అభివృద్ధి చెందేలా, ప్రజలకు సంక్షేమం అందించేలా చిత్తశుద్ధితో పనిచేయాలని ముఖ్యమంత్రి జిల్లాల కలెక్టర్లకు సూచించారు. సచివాలయంలో మంగళవారం జరిగిన మొదటిరోజు కలెక్టర్ల సమావేశంలో మాట్లాడిన ముఖ్యమంత్రి... రానున్న రోజుల్లో ప్రజల కోసం, జిల్లా కోసం ఏం చేయాలనే దానిపై యాక్షన్ ప్లాన్ తయారుచేసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ప్రజలపై మీ ప్రభావం ఎక్కువగా ఉంటుందని, మీ పనితీరుతో వచ్చే ఫలితాలు వారిపై శాశ్వతంగా చూపిస్తాయని కలెక్టర్లను ఉద్దేశించి అన్నారు. 26 జిల్లాల కలెక్టర్ల పనితీరును నిరంతరం సమీక్షిస్తున్నామని చెప్పారు.

**ప్రజా సంక్షేమం మీ బాధ్యత :** సంక్షేమం ఫలాలు సక్రమంగా ప్రజలకు అందాలి. ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమం చివరిస్థాయి వరకు చేరాలి. ప్రజలకు ఇచ్చే సంక్షేమ పథకాలను దానం చేసినట్లు కాకుండా గౌరవభావంతో ఇవ్వాలి. ప్రతి అధికారి బాధ్యతగా వ్యవహరించాలి. ప్రజలే ఫస్ట్ విధానంతో ముందుకెళ్లాలి. మీరు చేసే ప్రతిపనిని మేము సమీక్షిస్తున్నాం. పౌరులకు అందించే 22 సేవల నుంచి అభిప్రాయాలు తీసుకుంటున్నాం. ఈ ప్రభుత్వం మా కోసమే పని చేస్తోందన్న నమ్మకం ప్రజల్లో కలిగించాలి.

**డీఎస్సీ మెగా నోటిఫికేషన్ :** ఏప్రిల్ మొదటి వారంలోనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తాం. పగడ్బంధీగా మెగా డీఎస్సీ నిర్వహించాలి. 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేయాలనే దస్త్రంపైనే మొదటి సంతకం చేశాం. పాఠశాలలు ప్రారంభించే సమయానికి నియామకాలు పూర్తవ్వాలి. గతంలో రాష్ట్రంలో ఒకేసారి 1.5 లక్షల టీచర్ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత టీడీపీ ప్రభుత్వానిది. 80 శాతం ఉపాధ్యాయులను మా హయాంలోనే నియమించాం.

**విజన్ మనకు ఒక డైరెక్షన్ :** స్వర్ణాంధ్ర 2047 డాక్యుమెంట్ లో 10 సూత్రాలు పొందుపరిచాం. రాష్ట్రం, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామ సచివాలయ పరిధి వరకూ ప్రణాళికలు ఉండాల్సిందే. జిల్లాలో విజన్ ఎక్జిక్యూటివ్ ఛైర్మన్‌గా కలెక్టర్ ఉంటారు. నియోజవకర్గాలకు ఎమ్మెల్యే ఛైర్మన్‌గా ఉంటారు. రాష్ట్రంలో రూ.55 వేల కోట్ల విలువైన జాతీయ రహదారుల పనులు జరుగుతున్నాయి. రెండేళ్లలో ఈ ప్రాజెక్టులన్నీ పూర్తవ్వాలి. పర్యావరణ, ఇతర అనుమతులకు కలెక్టర్లు చొరవ తీసుకోవాలి.

**పాలనకు ప్రజామోదం ఉండాలి :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు అయింది. ఈ 9 నెలల్లో 3వ సారి కలెక్టర్లతో సమావేశం నిర్వహించుకుంటున్నాం. ప్రతి త్రైమాసికానికి ఒక సమావేశం పెట్టుకుని రాబోయే 3 నెలలు ఏం చేయాలో యాక్షన్ ప్లాన్ రూపొందించుకుంటున్నాం. అధికార యంత్రాంగం ప్రజలకు ఆమోదయోగ్యమైన పాలన అందించడానికి మీరు ప్రయత్నించాలి. గత ఐదేళ్లు రాష్ట్రంలో విధ్వంసమే జరిగింది. దీంతో ప్రజల్లో తీవ్రమైన అసహనం వ్యక్తమైంది. ఎన్నికల్లో కూటమికి 93 శాతం స్ట్రైక్‌రేట్ వచ్చింది. దీనికి కారణం విధ్వంస పాలనను ప్రజలు ఆమోదించలేదు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు ఆశలు కూడా ఎక్కువగానే పెట్టుకున్నారు.

**ఆదాయంతోనే సంక్షేమం సాధ్యం :** సంక్షేమం, అభివృద్ధి, స్వపరిపాలన అనే మూల స్తంభాలపైనే సుపరిపాలన ఆధార ఉంటుంది. పేదరికం పోయి ప్రజలు సంతోషంగా ఉండాలంటే సంక్షేమ కార్యక్రమాల అమలు తప్పనిసరి. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలంటే తగినంత ఆదాయం రావాలి. అప్పులతో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తే స్థిరంగా కొనసాగవు. గత ప్రభుత్వం రూ.9.74 లక్షల కోట్లు అప్పులు చేసింది. ఆ అప్పులు తీర్చాలి, వాటికి వడ్డీలు కట్టాలి.

**చాలా హామీలు నెరవేర్చాం :** అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అనేక హామీలు నెరవేర్చాం. దేశంలో ఎక్కడా లేని విధంగా ఫింఛన్‌లు రూ.4 వేలు ఇస్తున్నాం. రూ.200 ఉన్న పింఛన్‌ను 2014లో రూ.2 వేలు చేశాం. ఇప్పుడు రూ.3 వేల నుంచి రూ.4 వేలకు ఒకేసారి పెంచాం. రూ.500 ఉన్న దివ్యాంగుల పింఛన్‌ను రూ.3 వేలు చేశాం. దాన్ని మళ్లీ ఇప్పుడు రూ. 6 వేలకు పెంచాం. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు రూ.10 వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమైనవారికి మానవతా దృక్పథంతో రూ.15 వేలు ఇస్తున్నాం. ఇంతమంచి కార్యక్రమాలు చేస్తున్నప్పుడు ప్రజలకు తెలియజేయాలి. అందుకే ప్రతినెలా 1వ తేదీన పేదల సేవలో కార్యక్రమం నిర్వహిస్తున్నాం.

**అన్నా క్యాంటీన్‌లు సందర్శించండి :** రాష్ట్రంలో పేదల ఆకలి తీర్చడానికి 204 అన్నా క్యాంటీన్‌లు నెలకొల్పాం. కలెక్టర్‌లు కూడా అన్నాక్యాంటీన్‌లను సందర్శించాలి. దీపం-2 పథకం కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్‌లు ఇస్తున్నాం. ఇచ్చినమాట ప్రకారం చెత్త పన్ను, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. మత్స్యకారుల పొట్టగొట్టే 217 జీవో రద్దు చేశాం. గీత కార్మికులకు మద్యం షాపులు 10 శాతం కేటాయించాం. చేనేత వస్త్రాలపై జీఎస్టీ రద్దు చేశాం. మగ్గాలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందిస్తున్నాం. బీసీ, ఎస్సీలకు ఇంటి నిర్మాణానికి రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు అదనంగా ఇస్తున్నాం. ఈ వేసవి కాలంలో వడదెబ్బ తగిలి ఎవరూ ప్రాణాలు కోల్పోకూడదు. ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ జాగ్రత్తలు సూచించాలి. ఎక్కడా తాగునీరు లేదనే మాట రాకూడదు.

**2027 కల్లా పోలవరం నిర్మాణం పూర్తి :** పోలవరాన్ని కేంద్ర సహకారంతో గాడినపెట్టాం. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం. అమరావతి రాజధాని పనులు కూడా చేపట్టాం. ప్రపంచబ్యాంకు, ఏడీబీ వంటి సంస్థల నుంచి ఆర్థిక సాయం తీసుకుంటున్నాం. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్. ప్రపంచంలోనే బెస్ట్ మోడల్‌గా అమరావతి అభివృద్ధి చేస్తున్నాం. ప్రజలూ భాగస్వాములయ్యేలా చర్యలు ఉండాలి. నక్కపల్లి స్టీల్ ప్లాంట్ నిర్మాణంలోనూ ఈ తరహా మోడల్స్ చేపట్టాలి. అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేయడం అమరావతితో ప్రారంభమైంది. అమరావతి రాజధానికి కొత్త రైల్వేలైన్‌తో పాటు, విశాఖ రైల్వేజోన్ సాధించాం.

**ప్రయాణం సాఫీగా సాగేలా రోడ్లు :** గత ప్రభుత్వం రోడ్ల మరమ్మతులను పట్టించుకోలేదు. ఎక్కడ చూసినా గోతులే ఉన్నాయి. అందుకే రూ.861 కోట్లతో 20 వేల కి.మీ మేర గుంతలు పూడ్చివేస్తున్నాం. దాదావు 95 శాతం మేర పనులు పూర్తయ్యాయి. పీఎం సూర్యఘర్ పథకం ద్వారా ఇళ్లపై సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకునేవారికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ ఇస్తున్నాయి. రాష్ట్రంలో 20 లక్షల సోలార్ రూఫ్‌టాప్‌ల ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకున్నాం. విద్యా వ్యవస్థను ప్రక్షాళను చేశాం. రూ.4 వేల కోట్లతో 40 వేల పనులను పల్లె పండుగ కార్యక్రమం కింద ప్రారంభించాం. వాటర్ మేనేజ్మెంట్‌పై దృష్టి పెట్టాలి. మే నెలలో తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి రూ.15 వేలు అందిస్తాం. స్కూళ్లు తెరిచేలోపు అమ్మఒడి అందజేస్తాం. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో రూ.20వేలు అందిస్తాం.

**జీఎస్డీపీ పెరుగుదల తప్పనిసరి :** విజన్ అమల్లో రాజకీయ ఒత్తిడిలు తలెత్తకుండా జిల్లాలకు స్థానికేతర అధికారులను జిల్లా ప్లానింగ్ బోర్డు ఛైర్మన్‌గా నియమించాం. జిల్లాల్లో సంపద సృష్టికి ఏం చేయగలుగుతారో ఆలోచించాలి. జీఎస్డీపీ పెరుగుదల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి, ప్రభుత్వ ఆదాయం పెరుగుతంది, తద్వారా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టవచ్చు. రూ.3.27 లక్షల కోట్లతో రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపట్టాం. వచ్చే ఏడాదికి 15 శాతం తగ్గకుండా జీఎస్డీపీ సాధించేలా కలెక్టర్‌లు కృషిచేయాలి. 2014-19 మధ్య 13.5 శాతం గ్రోత్ రేట్ ఉంటే 2019-24 మధ్య 10.32 శాతానికి తగ్గింది. 2024-25 మధ్య 12.02 గ్రోత్‌రేట్ సాధించాం. 1 శాతం గ్రోత్ రేట్ పెరిగితే రూ.15 వేల కోట్ల ఆదాయం వస్తుంది. 2047 నాటికి రూ.54.60 లక్షల తలసరి ఆదాయం లక్ష్యంగా పెట్టుకున్నాం. తలసరి ఆదాయం 2023-24 మధ్య రూ.2.66 లక్షల ఉంటే, 2024-25 మధ్య రూ.2.98 లక్షలకు పెరిగింది. స్వర్ణాంధ్ర విజన్‌లో రూ.308 లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థగా ఏపీని ఆవిష్కరించాలనేది మన సంకల్పం.

**వ్యవసాయరంగంపైనా దృష్టి పెట్టాలి :** ఏపీ అంటే ఒకప్పుడు అన్నపూర్ణగా పేరుంది. జిల్లాల్లో వ్యవసాయం, దాని అనుబంధ రంగాలపైన దృష్టి పెట్టాలి. మారిన ఆహారపు అలవాట్లకు అనుగుణంగా ఉత్పత్తులు రావాలి. హార్టికల్చర్‌కు సీమలో మంచి అవకాశాలు ఉన్నాయి. సీమలో ఇప్పుడు డెల్టా కంటే మంచి ఆదాయం వస్తోంది. అనంతపురం ఒకప్పుడు కరువు జిల్లాగా మారుతుంది అనుకున్నాం... కానీ హార్టికల్చర్, పరిశ్రమల రాకతో రాష్ట్రంలో 5వ ఆర్థిక వ్యవస్థగా మారింది. సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజీ ఎనర్జీ పరిశ్రమలు వస్తున్నాయి. రాబోయే 5 ఏళ్లలో గ్రీన్ ఎనర్జీలో రూ.10 లక్షల కోట్లు పెట్టుబడులు, 7.5 లక్షల ఉద్యోగాలు సాధించేలా ముందుకెళ్తున్నాం. పర్యాటకంలో 20 శాతం గ్రోత్ రేట్ లక్ష్యంగా పెట్టుకున్నాం.

**బకాయిలు అన్నీ వసూలు చేయాలి :** జీఎస్టీపై సమీక్షలు చేసి బకాయిలు వసూలు చేయాలి. పన్ను ఎగవేతదారుల పట్ల కఠినంగా ఉండాలి. స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖను కూడా ప్రక్షాళన చేస్తాం. మున్సిపల్ శాఖలో ఫిర్యాదుల రాకుండా ఉన్నప్పుడే బాగా పనిచేసినట్లు భావిస్తాం. శాంతి భద్రతల విషయంలో రాజీపడొద్దు. గంజాయి సరఫరా చేసి, రౌడీయిజం చేసేవారి పట్ల ఉక్కుపాదం మోపండి. శాంతిభద్రతల పరిరక్షణకు కలెక్టర్లు జిల్లా ఎస్పీలతో కలిసి పనిచేయాలి.

# ప్రైవేటు భూములేవీ 22ఏలో ఉండకూడదు

**● పేదలకు న్యాయం చేయాలన్నదే సీఎం తపన ● 22ఏ, ఫ్రీహోల్డ్ భూములపై ప్రత్యేక డ్రైవ్ ● జిల్లాల్లో ప్రత్యేకంగా రియల్ ఎస్టేట్ కమిటీల ఏర్పాటు ● భూ సమస్యలపైన కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి ● రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో ప్రైవేటు భూములేవీ కూడా 22ఏలో ఉండకూడదనేదే ప్రభుత్వ ఆశయమని, ఆ దిశగా జిల్లా కలెక్టర్లు పనిచేయాలని రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. ప్రజలకు భూమి అనేది సెంటిమెంటుతో కూడుకున్న వ్యవహారమని, పేదలకైతే అది ఒక భరోసా, క్షేత్రస్థాయిలో ప్రజలు తమ భూములకు సంబంధించి వివాదాలు లేకుండా హాయిగా ఉండాలని చూడటమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల భూ వివాదాల పరిష్కారానికి జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. సచివాలయంలో మంగళవారం ప్రారంభమైన 3వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదలకు మేలు చేయాలనే ఒక దృఢసంకల్పంతో పనిచేస్తున్నారని, జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలో ప్రజలు, ప్రభుత్వానికి మధ్య అనుసంధాన కర్తలుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. చరిత్రలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రభుత్వం ఏర్పడిన తొమ్మిది నెలల్లో మూడు సార్లు కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. సామన్యులకు, పేదలకు ఎటువంటి నష్టం కల్గకుండా క్షేత్రస్థాయిలో భూ సంబంధ సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు గారు ఎప్పుడూ చెబుతుంటారని, క్షేత్రస్థాయిలో పేదలు తమ భూములకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నదే ముఖ్యమంత్రి ఆశయమన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఈ తొమ్మిది నెలల కాలంలో రెవెన్యూ శాఖలో పలు సంస్కరణలు చేపట్టామన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన చీకటి చట్టం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ను రద్దు చేయడంతో పాటు, ల్యాండ్ గ్రాబింగ్ నిరోధక చట్టాన్ని, ఆర్ ఓ ఆర్ చట్టాలను తీసుకొచ్చామని తెలిపారు. ఆర్ ఓ ఆర్ చట్టాన్ని సవరించి అప్పీల్ అధికారాన్ని డీ ఆర్వో ల నుండి ఆర్డీవోలకు మార్చాం. దీంతో భూ యజమానులకు త్వరగా వారి అప్పీళ్లు పరిష్కారమవుతాయని తెలిపారు. ప్రైవేటు భూములు ఎట్టిపరిస్థితి లోనూ 22ఏ వివాదాల్లో ఉండకూడదన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. చాలా మందికి తమ భూమి ఎందుకు 22ఏ వివాదంలో ఉందో కూడా తెలీదన్నారు. జిల్లా కలెక్టర్లు కూడా జిల్లాల్లో భూ వివాదాలపైన ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రెవెన్యూ శాఖలో భూ వివాదాలకు సంబంధించి ప్రజల నుంచి అందిన ఫిర్యాదులు, అర్జీలను అన్నిటిని పరిష్కరిస్తున్నామన్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను కూడా పరిష్కరిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం రూ.700 కోట్లు దుర్వినియోగం చేసి సర్వే రాళ్లపై బొమ్మలు వేసుకుంటే ఇప్పుడు వాటిని తొలగిస్తున్నామన్నారు. రైతులకు గతంలో ఎన్నడూ లేనివిధంగా పట్టాదారు పాసుపుస్తకాలను అత్యంత పారదర్శక విధానంతో అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో అన్ అబ్జెక్షనబుల్ ల్యాండ్స్ ఉన్న పేదలకు ఆ భూమిని క్రమబద్ధీకరించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతోందని, 22ఏ భూముల వివాదాల పరిష్కారంపైన ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వీటి కోసం ఒక ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నామని, దీనికి జిల్లా కలెక్టర్లు సహకారం అందివ్వాలని కోరారు. గత ప్రభుత్వం నిర్వహించిన రీ సర్వే తప్పుల తడకగా సాగింది. రీ సర్వేపైన గ్రామ సభలు పెట్టాం. ఆ తర్వాత రెవెన్యూ సదస్సులు నిర్వహించాం. వీటితోపాటు పిజిఆర్ఎస్ లోనూ గ్రీవెన్స్ వస్తున్నాయి. వీటిల్లో 90 శాతం పరిష్కరించామని, వీటిని క్వాలిటీ డిస్పోజల్ చేయాలని ముఖ్యమంత్రి ఎప్పుడూ చెబుతుంటారు. కలెక్టర్లు ఆ దిశగా పని చేయాలన్నారు. రీ సర్వేను కూటమి ప్రభుత్వం చాలా పకడ్బందీగా చేస్తోంది. రోజుకు 20 ఎకరాల్లోనే చేస్తున్నాం. కొత్తగా పాసువుస్తకం జారీ చేయడంతో పాటు, దానికి జియోట్యాగింగ్ చేస్తున్నామని తెలిపారు. జిల్లాల్లో పలు చోట్ల భూములు కోర్టు కేసుల్లో ఉన్నాయని, ఇలాంటి కేసులు కూడా త్వరితగతిన పరిష్కరించడానికి జిల్లా కలెక్టర్లు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ ప్లీడర్లతో సమావేశమై ఆ కేసులు త్వరితగతిన పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. ప్రజలు తమ భూముల సమస్యలకు సంబంధించి క్షేత్రస్థాయిలో అధికారుల వద్దకు వచ్చినప్పుడు వాటిని పరిష్కరించి న్యాయం చేయాలని, ఒకవేళ చేయలేకపోతే ఎందుకు చేయలేకపోతున్నామో చెప్పగలిగేలా ఒక స్పీకింగ్ నోట్ ఇచ్చే పరిస్థితికి చేరుకోవాలని కోరారు. ఎమ్మార్వో కార్యాలయాల్లో అధికారులు సిబ్బంది సిటిజన్ ఫ్రెండ్లీగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి వల్ల రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎంతోమంది ముందుకు వస్తున్నారని, అయితే క్షేత్రస్థాయిలో ప్రభుత్వ ఫ్రీ హోల్డ్ భూములు ఎలాంటి వివాదాలు లేకుండా చూసుకోవాలన్నారు. వివాదాలుంటే పెట్టుబడులపై ప్రతికూల ప్రభావం చూపించే ప్రమాదముంటుందన్నారు. దీనికోసం జిల్లాల్లో ప్రత్యేకించి ఒక రియల్ ఎస్టేట్ కమిటీ ఏర్పాటు చేసుకోవాలన్నారు. జిల్లా, రెవెన్యూ, మున్సిపాల్టీ, పంచాయతీ, పట్టణాభివృద్ధి సంస్థలు, బ్యాంకర్లు అందరూ ఈ కమిటీలో సభ్యులుగా ఉండేలా చూడాలన్నారు. ఈ కమిటీ ప్రతి నెల లేదా రెండు నెలలకు ఒకసారి సమావేశమై ఆయా జిల్లాల్లో ప్రభుత్వ భూములకు సంబంధించి ఉన్న వివాదాలు పరిష్కరించాలని కోరారు.

# చేనేతలకు 365 రోజుల పనే లక్ష్యం

**● చేనేతలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం ● త్వరలో మరిన్ని చేనేత ఎగ్జిబిషన్లు ● ఎగ్జిబిషన్ల ఏర్పాటుతో చేనేత వస్త్రాల అమ్మకాలు పెరిగాయన్న మంత్రి ● మంత్రి సవితకు నేతన్నల ధన్యవాదాలు ● ఎగ్జిబిషన్ల నిర్వహణతో రోజూ మాకు పని దొరుకుతోందని వెల్లడి ● రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నేతన్నలకు 365 రోజుల పాటు పని కల్పించడంతో పాటు చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం మరిన్ని ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయనున్నామని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. నగరంలోని ఓ కల్యాణమండపంలో చేనేత వస్త్ర ప్రదర్శన, అమ్మకాల స్టాళ్లను మంగళవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. చేనేత వస్త్రాల అమ్మకాల కోసం రాష్ట్రంలోని అన్ని ప్రధాన నగరాల్లోనూ ఎగ్జిబిషన్లు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా రాబోయే ఉగాది సంబరాల నేపథ్యంలో విజయవాడలో చేనేత ఎగ్జిబిషన్ ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ ఎగ్జిబిషన్ లో రాష్ట్రానికి చెందిన పొందూరు, ఉప్పాడ, అంగర, వులగర్త, బందరు, మంగళగిరిచీరలు మరియు డ్రెస్ మెటీరియల్స్ చీరాల చీరలు మరియు డ్రెస్ మెటీరియల్స్ వెంకటగిరి,ధర్మవరం మదనపల్లి ఏమిగనూరు, గద్వాల్, కంచివురం, పోచంపల్లి శారీల స్టాళ్లతో పాటు తెలంగాణ, తమిళనాడు, పశ్చిమబెంగాల్, జమ్మూ కశ్మీర్, బీహార్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్ కు చెందిన నేతన్నలు 89 స్టాళ్లు ఏర్పాటు చేశారన్నారు. ఎగ్జిబిషన్ లో పాల్గొన్న నేతన్నలందరికీ ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పిస్తున్నామన్నారు.

**నేతన్నలకు ఇచ్చిన హామీల అమలు**

నేతన్నలకు 365 రోజుల పాటు పని కల్పించాలన్న లక్ష్యంతో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేనేతలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని మంత్రి సవిత వెల్లడించారు. సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చిన విధంగా మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తున్నామన్నారు. నూలుపై 15 శాతం సబ్సిడీ అందజేస్తున్నామన్నారు. ఆధునిక పని ముట్లను 90 శాతం సబ్సిడీ చేనేతలకు సరఫరా చేస్తున్నామన్నారు. ముడి సరకులు కూడా సబ్సిడీపై అందజేస్తున్నామన్నారు. త్రిఫ్ట్ పథకంలో ప్రభుత్వం వాటాను 8 నుంచి 16 శాతానికి పెంచామన్నారు. గత ఏడాది 10 క్లస్టర్లు ఏర్పాటు చేశామన్నారు. జగన్ ప్రభుత్వం తొమ్మిది పర్యాయాలు విద్యుత్ ఛార్జీలు పెంచి, చేనేతలపై అధిక భారం మోపిందని మండిపడ్డారు.

**త్వరలో మరిన్ని ఎగ్జిబిషనన్లు**

చేనేత వస్త్రాలకు మరింత మార్కెట్ సదుపాయం కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగా రానున్న రోజుల్లో మరిన్ని ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయనున్నామని మంత్రి సవిత తెలిపారు. రాబోయే తెలుగు సంవత్సర పండగను దృష్ట్యా ప్రజలందరూ సంప్రదాయానికి ప్రాధాన్యమిస్తూ చేనేత వస్త్రాలు ధరించాలని మంత్రి సవిత పిలువునిచ్చారు.



**రోజూ మాకు పని దొరుకుతోంది : నేతన్నల హర్షం**

అనంతరం చేనేత వస్త్రాలు, హ్యాండీ క్రాఫ్ట్ స్టాళ్లను సందర్శించారు. ఏ రాష్ట్రం నుంచి వచ్చారు...ఏయే వస్త్రాలు అమ్మకాలకు పెట్టారు..? అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు చేనేత కార్మికులు... మంత్రి సవితతో మాట్లాడుతూ, తరుచూ ఎగ్జిబిషన్లు నిర్వహించడంపై ధన్యవాదాలు తెలిపారు. ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయడం వల్ల చేనేత వస్త్రాల అమ్మకాలు పెరిగాయని, రోజూ పని దొరుకుతోందని, దీంతో తమకు ఆదాయం పెరిగిందని స్టాళ్లు నిర్వాహకులు ఆనందం వెలిబుచ్చారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి తమకు మంచి రోజులు ప్రారంభమయ్యాయని నేతన్నలు ఆనందం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు వీరంకి వెంకట గురుమూర్తి, అబద్ధయ్య, పలువురు డైరెక్టర్లు, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, జాయింట్ డైరెక్టర్ కన్నబాబు, ఆప్కో జీఎం రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాల ఆదాయంలో అనూహ్య మార్పులు

### కలెక్టర్లకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మూడవ కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు జిల్లాల మధ్య తలసరి ఆదాయంలో వచ్చిన మార్పులపై కొన్ని ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. 2022-23 సంవత్సరానికి గాను సత్యసాయి జిల్లాలో తలసరి ఆదాయం 2,19,234 రూపాయలు, అనంతపురం జిల్లాలో 2,33,521 రూపాయలు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 1,93,763 రూపాయలుగా నమోదైంది. సాధారణంగా అనంతపురం జిల్లా కరువు పీడిత ప్రాంతంగా, వెనుకబడిన జిల్లాగా పరిగణించబడుతుంది. అయితే, కోనసీమలో తలసరి ఆదాయం ఎక్కువగా ఉంటుందని భావిస్తారు. ఉద్యానవన రంగంలో సాధించిన అభివృద్ధి కారణంగా అనంతపురం జిల్లాలు తలసరి ఆదాయంలో వృద్ధిని సాధించింది. తలసరి ఆదాయంలో ముందున్న జిల్లాలలోని ఉత్తమ విధానాలను వెనుకబడిన జిల్లాలలో కూడా అమలు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా, పశుసంవర్ధక రంగం అధిక ఆదాయాన్ని అందిస్తూ, ఎక్కువ మందికి ఉపాధి కల్పిస్తోందని, ఆ తర్వాత ఉద్యానవన, తయారీ రంగాలు ఉన్నాయని, ఈ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు.

## పిఠాపురంలో ఆర్వోబీ నిర్మాణానికి అనుమతి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాతినిథ్యం వహిస్తోన్న పిఠాపురం నియోజకవర్గంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ) నిర్మాణానికి పరిపాలనా అనుమతులు ఇచ్చినట్లు రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.. రైల్వే భద్రత పనుల కింద రోడ్లు మరియు బ్రిడ్జిల నిర్మాణంలో భాగంగా సేతుబంధన్ - కేంద్ర రోడ్లు మౌలిక సదుపాయాల నిధి () పథకం కింద కాకినాడ జిల్లా పిఠాపురం మున్సిపాలిటీ పరిధిలో - సెక్షన్ మీదుగా సామర్లకోట ఉప్పాడ రోడ్డులో రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ) నిర్మాణానికి ఆమోదం తెలపడం జరిగిందన్నారు. సామర్లకోట - ఉప్పాడ రోడ్డులోని రైల్వే కి.మీ 640/30-32 వద్ద లెవెల్ క్రాసింగ్ నంబర్ 431 కు బదులుగా రైల్వే ఓవర్ బ్రిడ్జి () నిర్మాణానికి రెండవ దశ పరిపాలనా అనుమతుల కింద రూ. 59.70 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. పిఠాపురం నియోజకవర్గంలో ట్రాఫిక్ రద్దీ, స్థానిక ప్రజల ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకుని, గత ఎన్నికల సమయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్థానిక ప్రజలకు ఈ రైల్వే ఓవర్ బ్రిడ్జిని నిర్మిస్తామంటూ హామీ ఇవ్వడం జరిగింది.. నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాని నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో కీలకమైన ప్రాజెక్టులు, ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు.. నేడు ఆర్థిక ఇబ్బందులు రాష్ట్రాన్ని వెంటాడుతున్నా, నాడు ప్రతిపక్షంలో ఉండగా ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నేరవేరుస్తూ కూటమి ప్రభుత్వం విజయవంతంగా పయనిస్తోందన్నారు. గత 5 ఏళ్లలో రాష్ట్రంలో కనీస మౌలిక సదుపాయాల కల్పనపై వైసీపీ ప్రభుత్వం ఎక్కడా దృష్టి పెట్టిన దాఖలానే లేదు.. దీంతో రాష్ట్రంలోని రహదారులు అత్యంత దారుణంగా మారిపోయిన పరిస్థితిలో ప్రజలు పడ్డ తీవ్ర ఇబ్బందులు మన కళ్లతో చూశాం.. దీంతో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం చేపట్టగానే గుంతల రహిత రోడ్ల మిషన్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని, విజయవంతంగా పూర్తి చేశామన్నారు.. రాష్ట్ర వ్యాప్తంగా దాదావు 20 వేల కి.మీ మేర రోడ్లను గుంతల రహితంగా తీర్చిదిద్ది.. 95 శాతం పైగా గుంతల రోడ్ల రూపురేఖలను నేడు పూర్తిగా మార్చివేయడం జరిగిందన్నారు.. అతి త్వరలో రాష్ట్రంలో 100 % రోడ్లను గుంతల రహితంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.

## సేవలపై సంతృప్తి స్థాయి పెరిగేందుకు కృషి చేయాలి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాలపై ప్రజల్లో మరింత సంతృప్తి స్థాయి పెంచేలా జిల్లాల్లో యంత్రాంగం పనిచేయాలని ఆ దిశగా జిల్లా కలెక్టర్లు కృషి చేయాలని రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా అన్నారు. సచివాలయంలో జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన పీపుల్స్ పెర్సెప్షన్ పైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండటం లాంటి అంశాల్లో ఇంకా సంతృప్తి పెరగాల్సిన అవసరముందన్నారు. గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ గతంలోకంటే ప్రస్తుతం మెరుగైందని, అయితే అది మరింత మెరుగుపడాల్సి ఉందన్నారు. ఆర్టీసీ సేవలు, ఇసుక లభ్యత, శాంతి భద్రతలు క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ తదితర అంశాలపై ఐవీఆర్ ఎస్ సర్వే ద్వారా సేకరించిన ప్రజా సంతృప్తి స్థాయిపైన ఆయన ముఖ్యమంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లా కలెక్టర్లందరికీ ఏఏ ప్రాంతంలో ఆయా కార్యక్రమం పూర్తి స్థాయిలో జరగలేదు, ఎక్కడ ఇంకా మెరుగు పడాల్సి ఉందనే వివరాలు అందజేస్తున్నామని, జిల్లా కలెక్టర్లు ఆయా కార్యక్రమాల అమలులో ఎక్కడ వెనుకబడి ఉన్నామో మదింపు వేసుకుని వాటిని మెరుగుపరచడానికి కృషి చేయాలని కోరారు.


## నాలుగు నెలల్లో మాస్టర్ ప్లాన్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిది : ప్రజల నుంచి అభిప్రాయం తీసుకుని మాస్టర్ ప్లాన్ నాలుగు నెలల్లో ఫైనల్ చేస్తామని మంత్రి నారాయణ ప్రకటించారు. మాస్టర్ ప్లాన్ అంటే రాబోయే 30 ఏళ్లను దృష్టిలో పెట్టుకుని చేయాలని చెప్పారు. కొన్ని చోట్ల రోడ్ల పరిధిని పెంచడంపై అధికారులతో చర్చించినట్లు చెప్పారు. మెట్రో రైల్ కూడా మాస్టర్ ప్లాన్‌లో భాగమేనని తెలిపారు. 8 క్రాస్ రోడ్ల దగ్గర ఫ్లై ఓవర్లు ఉన్నాయని చెప్పారు. ఇక్కడ డబుల్ డెక్కర్ రోడ్లు ప్లాన్ చేసేలా ప్రజా ప్రతినిధులు తమ అభిప్రాయాలను చెప్పారని అన్నారు. టీడీఆర్ బాండ్ల విషయం అందరికీ తెలుసునని.. టీడీఆర్ బాండ్లపై అన్ని మున్సిపాలిటీల్లో స్పెషల్ డ్రైవ్ జరుగుతోందని తెలిపారు. త్వరలోనే ఈ సమస్యలు పరిష్కారం అవుతాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ఏపీ రాజధాని అమరావతి లో మంత్రి నారాయణ మంగళవారం పర్యటించారు. నిర్మాణంలో ఉన్న కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శుల బంగ్లాలను, సీఆర్డీఏ ప్రాజెక్ట్ కార్యాలయాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఏ రాష్ట్రానికి అయినా రాజధాని అవసరమని, ప్రస్తుతం రాజధాని లేని రాష్ట్రం ఏపీ మాత్రమేనని అన్నారు. ఇప్పికే రూ. 43 వేల కోట్లకు టెండర్లు పిలిచామని చెప్పారు. అలాగే గ్తంలో నిర్మాణాలు చేప్టిన అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఆల్ ఇండియా సర్వీస్ భవనాలు దాదావు పూర్తయ్యాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కూడా అనేక ఇబ్బందులు వచ్చాయన్నారు. ఐఐటీ మద్రాస్‌ను పిలిచి నిర్మాణాలు ప్రారంభ్మైన బిల్డింగ్ నాణ్యత పరిశీలించి, కాంట్రాక్టర్లతో చర్చించి కొన్ని సమస్యలు పరిష్కరించామన్నారు. 90 శాతం పనులు టెండర్లు పూర్తి అయ్యాయన్నారు. మొదట క్లీనింగ్‌తో పనులు మొదలు అయ్యాయన్నారు. ఇవాళ సెక్రెటరీ, ప్రిన్సిపాల్ కార్యదర్శి బంగళాలు పరిశీలించామన్నారు. 186 బంగాళాలు మంత్రులు, జడ్జీలు, కార్యదర్శులు ప్రధాన కార్యదర్శులకు వస్తున్నాయన్నారు. గెజిటెడ్ అధికారులకు 1440,ఎన్జీవోలకు 1995 నిర్మాణాలు వస్తున్నాయని తెలిపారు. అలాగే హైకోర్ట్ 16.85 లక్షల చదరవు అడుగులు వస్తుందన్నారు.

## ఏప్రిల్ 8 వరకు వంశీ రిమాండ్ పొడగింపు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గన్నవరం టీడీపీ ఆఫీసులో కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేసే సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పోలీసులు అరెస్ట్ చేయడం తెలిసిందే. ప్రస్తుతం విజయవాడ జైల్లో వంశీ రిమాండ్ ఖైదీగా ఉన్నారు. తాజాగా, విజయవాడ ఎస్సీ, ఎస్టీ న్యాయస్థానం వంశీకి ఏప్రిల్ 8 వరకు రిమాండ్ పొడిగించింది. ఇటీవల కోర్టు వంశీకి ఈ నెల 25 వరకు రిమాండ్ విధించగా, అది నేటితో ముగిసింది. దాంతో, వంశీని పోలీసులు న్యాయస్థానంలో హాజరుపరిచారు. మరోవైపు, గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసులోనూ వంశీ నిందితుడిగా ఉన్నాడు. ఈ కేసులో వంశీకి సీఐడీ కోర్టు మార్చి 28 వరకు రిమాండ్ విధించింది.




# చెక్ డ్యామ్‌లు అన్నీ మరమ్మతులు చేసుకోవాలి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఈ వేసవిలోపే రాష్ట్రంలోని అన్ని చెక్ డ్యామ్లను రిపేర్లు పూర్తి చేసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ల సదస్సులో భాగంగా నరేగా పథకంపై అధికారులు ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్పైన ఆయన మాట్లాడుతూ వేసవి పూర్తియ్యేలోపు చెక్ డ్యామ్లన్నీ కూడా రిపేర్లు పూర్తి చేయాలని, నరేగా నిధులు సక్రమంగా వినియోగించుకుని పనులు చేయాలన్నారు. అటవీశాఖ కూడా నరేగా పథకం వినియోగించుకుని పచ్చదనం పెంపుదలకు కృషి చేయాలని కోరారు. నరేగా పథకం బాగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాల్లో కలెక్టర్లు ఈ పథకం అమలుపైన దృష్టి సారించి ప్రజలకు సాధ్యమైనంత ఎక్కువ పని రోజులు కల్పించాలని సూచించారు. పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ మాట్లాడుతూ నరేగా పథకం సమర్థవంతంగా వినియోగించుకోవడానికి ఈ వేసవి కాలం చాలా కీలకమైందన్నారు. గ్రామాల్లో ప్రజలు పనుల కోసం వలసలు వెళ్లకుండా నిరోధించేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో సాధ్యమైనంత ఎక్కువ పని రోజులు ప్రజలకు ఈ పథకంలో కల్పించి వారు ఇతర ప్రాంతాలకు వసల పోకుండా నిరోధించాలన్నారు. నరేగాకు నిధుల కొరత లేదని, ఆయా గ్రామాల్లో తగినన్ని పనులు గుర్తించేలా స్థానిక యంత్రాంగాన్ని సమాయత్తం చేయాలన్నారు. గత ఏడదితో పోల్చితే ఈ ఏడాది నరేగాలో పనులు పురోగతి సాధించిందని వివరించారు. అన్ని పంచాయతీల్లో పనులు ఆరంభించారని, ఎక్కడైనా ఇంకా పనులు ప్రారంభిని పంచాయతీలుంటే గుర్తించి అక్కడ కూడా నరేగా పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో నరేగా ద్వారా 4 వేల కిలోమీటర్ల రహదార్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 1.55 లక్షల పంట కుంటలు తవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. అలాగే 20లక్షల హౌస్ హోల్డ్ కంపోస్ట్ పిట్స్ ఏర్పాటు చేయబోతున్నట్లు వివరించారు. పల్లె పుష్కరణి కార్యక్రమం కింద 1000 చెరువులను అభివృద్ధి చేయబోతున్నట్లు చెప్పారు.

# ఐటీ, అడ్వాన్స్డ్ కోర్సుల్లో నైపుణ్యాభివృద్ధికి సిస్కోతో ఒప్పందం

- మంత్రి నారా లోకేష్ సమక్షంలో సిస్కో- ఏపీఎస్ఎస్ డీసీ ఎంఓయు
- ఒప్పందం ద్వారా 50వేల మంది యువతకు డిజిటల్, ఐటీ నైపుణ్యాభివృద్ధి శిక్షణ



అమరావతి(25-3-2025): రాష్ట్రంలోని వివిధ విద్యాసంస్థల్లో ఉన్నత విద్య (డిగ్రీ, ఇంజనీరింగ్), వృత్తివిద్య అభ్యసిస్తున్న విద్యార్థుల్లో ఐటి, అడ్వాన్స్డ్ టెక్నాలజీ నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రఖ్యాత ఐటి సంస్థ సిస్కో, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నడుమ ఒప్పందం కుదిరింది. రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షాన ఉండవల్లి నివాసంలో ఇరుపక్షాల ప్రతినిధులు ఎంఓయుపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం సిస్కో విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్యాలను విస్తరించడానికి నెట్వర్కింగ్, సైబర్ సెక్యూరిటీ, వంటి రంగాలలో అత్యాధునిక కంటెంట్ను అందిస్తుంది. అధికారుల్లోనూ డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించనుంది. ఆంధ్రప్రదేశ్ అంతటా విద్యార్థులకు వర్చువల్ ఇంటర్న్షిప్ ప్రోగ్రామ్లను అందిస్తుంది. ఏ కోర్సుల్లో శిక్షణ అందించాలో ఉన్నత విద్యాశాఖ నుంచి ప్రాధాన్యతల ఆధారంగా కోర్సుల జాబితాను ఖరారు చేస్తారు. ఉన్నత విద్యాసంస్థల్లో విద్యనభ్యసించే విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధి, వృత్తి విద్యను ప్రోత్సహించడమే ఈ ఒప్పందం ముఖ్యోద్దేశం. ఈ ఒప్పందం ద్వారా 50వేల మంది యువతకు డిజిటల్, ఐటీ నైపుణ్యాభివృద్ధికి సిస్కో శిక్షణ అందించనుంది. నైపుణ్యం కలిగిన మానవ వనరుల కోసం పెరుగుతున్న డిమాండ్కు అనుగుణంగా నైపుణ్యాల అంతరాన్ని తగ్గించడం, ఉపాధిని పెంపొందించడమే ఈ సహకారం లక్ష్యం.

ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్య సామర్థ్యాన్ని పెంపొందించేలా సిస్కో వర్చువల్ విధానంలో పోర్టల్ ద్వారా స్వీయ-అభ్యసన, బోధకుల నేతృత్వంలో ఇండస్ట్రీ ఎక్స్పోజర్ ప్రాక్టికల్ ఎక్స్ పీరియన్స్ కోర్సుల్లో శిక్షణ ఇస్తుంది. విద్యార్థులకు ఆయా సంస్థల డిమాండ్ ఆధారిత కోర్సుల్లో శిక్షణా కార్యక్రమాలను డిజైన్ చేస్తారు. మారుతున్న సాంకేతికలకు అనుగుణంగా ముందస్తు అవసరాలకు సరిపడా సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ నైపుణ్యాలను అభివృద్ధి చేయాలన్న ఏపీ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఈ శిక్షణ కార్యక్రమాలు ఉంటాయి. స్వీయ-అభ్యసన (సెల్ఫ్ లెర్నింగ్) కోర్సుల్లో అవగాహన పెంచడం, విద్యార్థులను ప్రోత్సహించడం ముఖ్యోద్దేశం. వివిధ ప్రభుత్వ విభాగాల్లో అవసరాలకు అనుగుణంగా లెర్నర్ పార్టిసిపేషన్, కాంపిటిషన్స్, ఫ్యాకల్టీ ట్రైనింగ్, వర్క్ షాప్స్ నిర్వహణ వంటివి ఏపీఎస్ఎస్ డీసీ చేపడుతుంది. ఆయా కోర్సుల్లో విజయవంతంగా శిక్షణ పూర్తిచేసిన విద్యార్థులు, ఉద్యోగులకు సిస్కో సర్టిఫికెట్లను జారీచేస్తుంది. ఏపీఎస్ఎస్ డీసీ ద్వారా విద్యార్థులకు వర్చువల్ ఇంటర్న్ షిప్ ప్రోగ్రామ్ లను అందిస్తారు. ఐటి కెరీర్ లో యువతులకు మద్దతు నిచ్చే , అధునాతన టెక్నాలజీలో యువత, విద్యార్థులకు మద్దతునిచ్చే వంటి ప్రోగ్రామ్ లను సిస్కో సిఎస్ఆర్ నిధుల ద్వారా అందిస్తుంది. ఈ కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ విభాగం కార్యదర్శి కోన శశిధర్, ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఎండీ, సీఈవో జి.గణేష్ కుమార్, ఏపీఎస్ఎస్ డీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, సిస్కో సీనియర్ వైస్ ప్రెసిడెంట్, గ్లోబల్ ఇన్నోవేషన్ ఆఫీసర్ డాక్టర్ దేద్రిచ్, గవర్నమెంట్ అఫైర్స్ డైరెక్టర్ హరీష్ కృష్ణన్, సేల్స్ బిజినెస్ డెవలప్ మెంట్ డైరెక్టర్ కె.వినోద్ తదితరులు పాల్గొన్నారు.



# ఏప్రిల్ నెలలో ప్రతి ఇంటికి మనమిత్ర

- వాట్సాప్ గవర్నెన్స్ వాడకంపై ప్రతి పౌరుడికి అవగాహన కార్యక్రమం
- ప్రతి పౌరుడి ఫోనులో 9552300009 నెంబరు సేవ్ చేయించండి
- దీనిపైన కలెక్టర్లు అందరూ చొరవ చూపాలి
- ప్రస్తుతం 210 సేవలు అందుబాటులో
- మరో పక్షం రోజుల్లో 350 సేవలు అందిస్తాం
- వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా డిజిటల్ సర్టిఫికెట్లు జారీ చేయబోతున్నాం
- ఐటీ, ఆర్టీజీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని వెల్లడి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్ ఉపయోగం, వాడకంపైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడం కోసం ఏప్రిల్ నెలలో ప్రతి ఇంటికీ మనమిత్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని రాష్ట్ర ఐటీ మరియు రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని తెలిపారు. ప్రభుత్వ సిబ్బంది, అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి ఆ ఇంట్లో ఉన్న ప్రతి ఒక్కరికి మనమిత్ర – వాట్సాప్ గవర్నెన్స్ గురించి అవగాహన కల్పిస్తారని, అలాగే ఆ ఇంట్లో ఉన్నవారందరి స్మార్ట్ ఫోన్లలో వాట్సాప్ గవర్నెన్స్ నంబరు 9552300009 సేవ్ చేసి, దాని ద్వారా ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందిస్తున్న సేవలు ఎలా పొందాలి అనే దానిపైన అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. సచివాలయంలో జరిగిన కలెక్టర్ల సదస్సులో ఆయన మాట్లాడుతూ వాట్సాప్ గవర్నెన్స్ అమలు గురించి వివరించారు. పౌరులెవ్వరూ కూడా ప్రభుత్వ సేవల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా కేవలం తమ స్మార్ట్ ఫోనులో ఉన్న వాట్సాప్ ద్వారానే సులభంగా పొందే అవకాశం కల్పించాలనే సదాశయంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం మనమిత్ర పేరిట వాట్సాప్ గవర్నెన్స్ను అమల్లోకి తెచ్చిందన్నారు. దీని ద్వారా ప్రస్తుతం ప్రభుత్వం 210 సేవలు కల్పిస్తున్నామని, మరో వారంలో రోజుల్లో ఈ సంఖ్య 250కి పెంచుతున్నామనమని, పక్షం రోజుల్లో 350 సేవలు అందించనున్నామన్నారు. రాబోయే రోజుల్లో దాదావు 1000 రకాల సేవలను పౌరులకు అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. పౌరులకు కావాల్సిన ధృవపత్రాలు కూడా వాట్సాప్ ద్వారా అందించనున్నామన్నారు. ఆధార్ అనుసంధానం, డిజీలాకర్ల ద్వారా తమ ధృవపత్రాలను ఏ కార్యాలయానికి వెళ్లకుండా కేవలం తమ ఫోనులో ఉన్న వాట్సాప్ గవర్నెన్స్ మనమిత్ర ద్వారా ఇట్టే క్షణాల్లో పొందే సదుపాయం దీనిద్వారా కల్పిస్తున్నామన్నారు. డిజిటల్ సర్టిఫికెట్ చట్టబద్ధమేనని అన్నారు. అధికారులు కూడా పౌరులు డిజిటల్ సర్టిఫికెట్లను చూపిస్తే మళ్లీ ఫిజికల్ సర్టిఫికెట్లు సమర్పించాలనే ఒత్తిడి చేసే పరిస్థితి ఉండదన్నారు. పౌరుడు సమర్పించిన డిజిటల్ సర్టిఫికెట్ అసలైనదా కాదా అనేది క్యూఆర్ కోడ్ ద్వారా తనిఖీ చేస్తే ఇట్టే తెలిసిపోతుందన్నారు.వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా డిజిటల్ సర్టిఫికెట్ పౌరులు పొందుపరిస్తే మళ్లీ అధికారులు ఫిజికల్ సర్టిఫికెట్ సమర్పించమని ఒత్తిడి చేయరాదని కోరారు.


9552300009కి ప్రచారం కల్పించండి

మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ నంబరు 9552300009కు జిల్లాల్లో, క్షేత్రస్థాయిలో విస్తృత స్థాయిలో ప్రచారం కల్పించాలని భాస్కర్ కాటంనేని జిల్లా కలెక్టర్లను కోరారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు కూడా దీనిపైన అవగాహన కల్పించాలన్నారు. ఎలా వాడాలి, ఎలా ఉపయోగించుకోవాలి అనే దానిపైన అవగాహన కల్పించాలన్నారు. జిల్లాల్లో దీనిపైన ఒక నిరంతర శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహించాలని కోరారు. ఇదే సందర్భంలో ప్రభుత్వ శాఖలు కూడా తాము వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందించే సేవల్లో ఖచ్చితత్వం పాటించాలన్నారు. వర్క్ ఫ్రం హోం సర్వే కార్యక్రమం కూడా దాదావుగా పూర్తి అయిందన్నారు. ఈ సర్వేలో ఏపి విద్యార్హతలు ఉన్నాయనేది వర్గీకరించి దాని ప్రకారం వారికున్న నైపుణ్యాల స్థాయి ఆధారంగా వారికి శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాల్లో నిర్మిస్తున్న ఆర్టీజీ భవనాల పరిరక్షణకు కూడా కలెక్టర్లు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.

కలెక్టర్ల సమావేశంలో గ్రీవియెన్స్ రిడ్రస్సల్ విధానంపై సమీక్ష....

సియం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఏడాది జూన్ 15 నుండి ఈనెల 19 వరకు రాష్ట్రంలో మొత్తం 8లక్షల 26వేల ఫిర్యాదులు రాగా వాటిలో ఇప్పటి వరకు 7లక్షల 22వేల ఫిర్యాదులు పరిష్కరించారని అన్నారు. పరిష్కరించిన ఫిర్యాదుల్లో 6 లక్షల 99వేలు విత్ ఇన్ ఎస్ఎల్ఏ,22వేల 770 బియాండ్ ఎస్ఎల్ఏ లో పరిష్కరించారని తెలిపారు. ఫిర్యాదులను కేవలం రొటీన్ విధానంలో పరిష్కరించడం కాకుండా ఆ సమస్యను శాశ్వత పరిష్కారం అయ్యే విధంగా క్వాలిటీ డిస్పోజల్ ఉండాలన్నారు.కావున జిల్లా కలెక్టర్లు దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.అదే విధంగా ఎక్కువ ఫిర్యాదులు వచ్చే శాఖలు మరింత దృష్టి పెట్టాలన్నారు.గ్రీవియెన్స్ రిడ్రస్సల్ పై ఎక్సటర్నల్ ఆడిట్ చేయాలని అన్నారు.వచ్చే కలెక్టర్ల సమావేశం నాటికి గ్రీవియెన్స్ ఫిర్యాదులు కనిష్ట స్థాయికి తగ్గాలని సియం స్పష్టం చేశారు.

అంతకుముందు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తూ రాష్ట్రంలో మొత్తం 8లక్షల 26వేల ఫిర్యాదులు రాగా వాటిలో 7లక్షల 22వేల పరిష్కరించామని వివరించారు.వాటిలో 5లక్షల 72 ఫిర్యాదుల ఆడిట్ ప్రక్రియను కూడా పూర్తి చేయడం జరిగిందని అన్నారు.ఇప్పటి వరకు ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల్లో 2లక్షల 59వేల 642 రీ సర్వేకు సంబంధించినవి,2లక్షల 34వేల 944 రెవెన్యూ సదస్సులు ద్వారాను,లక్షా 91వేల 494 ఫిర్యాదులు పిజిఆర్ఎస్ ద్వారా వచ్చాయని సిఎస్ విజయానంద్ పేర్కొన్నారు.



# ఉగాదికి నామినేటెడ్ పోస్టులు

- మూడో జాబితా విడుదల చేయనున్న టీడీపీ
- 60 వేలకుపైగానే ధరఖాస్తులు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఉగాది రోజున మూడో విడత నామినేటెడ్ పదవుల జాబితా విడుదల చేయనున్నట్లు తెలుగుదేశం పార్టీ అధిష్టానం ప్రకటించింది. 50 నుంచి 60 ఏఎంసీలు జాబితా తుది కసరత్తు చేస్తోంది. త్వరలో 60 కీలక కార్పొరేషన్లు, 21 ఆలయ కమిటీల నియామకాలు చేపట్టనుంది. మహానాడు కల్ల అన్ని పదవులు భర్తీ చేయనుంది. ఈ క్రమంలో టీడీపీ నుంచి పెద్ద సంఖ్యల ఆశావాహులు తమ తమ ప్రయత్నాలు చేస్తున్నారు. అధిష్టానానికి 60 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. కాగా జనసేన,బీజేపీలు మరిన్ని పోస్టులు అడుగుతున్నారు.

ఉగాది నాడు మూడో కోటా జాబితా విడుదల

నామినేటెడ్ పదవుల భర్తీ కోసం టీడీపీ అధిష్టానం కసరత్తు చేస్తోంది. ఈ నెల 30న ఉగాది పర్వదినాన మూడో విడత జాబితా విడుదల చేయాలని కృతనిశ్చయంతో ఉంది. అయితే ఈ సారికి వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ)ల భర్తీకే పరిమితం కావాలని భావిస్తుండడంతో కీలకమైన కార్పొరేషన్లను ఆశిస్తున్న ఆశావహులకు నిరాశేనని చెప్పవచ్చు. అయితే మహానాడుకల్లా అన్ని నామినేటెడ్ పదవులూ భర్తీ చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించిన దరిమిలా రెండు నెలల్లోనే వారి ఆశలు నెరవేరే అవకాశాలు ఉన్నాయని టీడీపీ వర్గాలు అంటున్నాయి. కూటమి అధికారంలోకి వచ్చాక.. గత ఏడాది సెప్టెంబరులో నామినేటెడ్ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టింది. 20 కార్పొరేషన్ల ఛైర్మన్లతోపాటు మొత్తం 99 మందితో తొలి జాబితాను అప్పట్లో విడుదల చేశారు. రెండో విడత భర్తీ ప్రక్రియ నవంబరులో జరిగింది. 59 మందితో రెండో జాబితా విడుదలైంది. తొలి, రెండో విడతల్లో సుమారు 150 మంది నేతలకు న్యాయం చేశారు. మూడో విడత నామినేటెడ్ పోస్టుల భర్తీపై నాలుగు నెలలుగా కసరత్తు జరుగుతున్నా సామాజిక సమీకరణలు.. కూటమి పార్టీల డిమాండ్ల నేపథ్యంలో ఓ కొలిక్కి రావడం లేదు. ఎట్టకేలకు ఏఎంసీ ఛైర్మన్లతో మూడో విడత జాబితాకు తుదిరూపు ఇస్తున్నారు. రాష్ట్రంలో 218 మార్కెట్ కమిటీలు ఉండగా ఈ విడతలో 50 నుంచి 60 స్థానాలే భర్తీ చేయనున్నారు. మిగిలినవాటిని మే నెలలో భర్తీ చేయాలనుకుంటున్నారు.

60 వేల పైచిలుకు దరఖాస్తులు

నామినేటెడ్ పోస్టుల భర్తీకి ఒక్క టీడీపీ నుంచే 60వేల పైచిలుకు దరఖాస్తులు అందాయి. పార్టీలో ఏ స్థాయిలో ఉన్నవారైనా కుటుంబ సాధికార సారథి (కేఎస్ఎస్) బాధ్యత చేపట్టాల్సిందేనని చంద్రబాబు స్పష్టం చేశారు. దీంతో ఆశావహులు చాలామంది ఇప్పటికే ఆ బాధ్యతలు చేపట్టారు. నామినేటెడ్ పోస్టులు ఆశిస్తున్న వారిలో మాజీ ఎమ్మెల్యేలు ప్రభాకర్ చౌదరి, గన్ని వీరాంజనేయులు, పరసా రత్నం, దారపనేని నరేంద్ర, కనపర్తి శ్రీనివాసరావు, నాదెండ్ల బ్రహ్మం, గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్ తదితరులు ఉన్నారు. ప్రభాకర్ చౌదరి, గన్ని వీరాంజనేయులు సీట్ల సర్దుబాటులో టికెట్లు కోల్పోయారు. దారపనేని నరేంద్ర వైసీపీ హయాంలో అక్రమ కేసుల బాధితుడు. వీరితోపాటు ఇటీవల ఎమ్మెల్సీ ఆశించి నిరాశపడినవారు కూడా కీలకమైన నామినేటెడ్ పోస్టులు అడుగుతున్నారు.

## ఏపీ విత్తన సరఫరాలో..

# అన్నదాతకు వెన్నుపోట్లు!!

- అండగా నిలవాల్సిన అధికారులే స్మశానానికి ద్వారాలు
- సీమలో వెలుగులోకి రమణ.. విశ్వ మాయలు
- ప్రతి గింజలోనూ పై వరకు వాటాలంటూ ఆ అధికారుల చమత్కారాలు
- కూటమి ముఖ్య నేతలు దృష్టి పెడితే వారందరికీ కటకటాలే
- ఓ మంత్రి ఓ ఐఏఎస్ ప్రమేయంపై అనుమానాలు ?
- ప్రతి ఏడాది పంట సీజన్ లో రూ.కోట్లలో మెక్కుడు పై విమర్శలు




ఏపీ క్రైమ్, మార్చి 25 మేజర్ న్యూస్ :భూమిపై తల్లికి మించిన దైవం లేదంటారు. అలాగే మన దేశంలో ఆకలి తీర్చే అన్నదాతను దైవంతో సమానంగా భావిస్తారు. దేశానికి దశా దిశా చూపే ఎందరో ప్రముఖుల సైతం రైతే దేశానికి వెన్నుముక అంటూ నేటికీ కితాబిస్తున్నారు. అంతటి రైతన్నను ఆదుకోవాల్సిన కూటమి ప్రభుత్వంలోని కొందరు నేతా"ధికారులు ఏపీ విత్తన సరఫరా లో నాసిరకం ప్రవేశ పెడుతూ, సబ్సిడీని స్వాహా చేస్తూ అన్నదాతకు వెన్నుపోట్లు పొడుస్తున్నారని, అండగా నిలవాల్సిన ఆ కొందరు అధికారులే రైతులు చెమటోడ్చి పండించిన పంట చేతికి అందక ఆత్మహత్యలు చేసుకునేలా స్మశానానికి ద్వారాలు తెరుస్తున్నారని అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా మేజర్ న్యూస్ నేటి దినపత్రికకు సమాచారం అందుతోంది. కరువు సీమలో రమణ విశ్వమాయలు! ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సీడ్ కార్పొరేషన్ ద్వారా (బ్రీడర్ సీడ్) సర్టిఫైడ్ సీడ్ ను రిజిస్టర్ కాబడిన కంపెనీల ద్వారా సప్లై చేస్తుంది. అది కూడా రైతులకు సంబంధించిన పాస్ బుక్కు, ఆధార్ కార్డు ద్వారా సబ్సిడీ నే కాదు ఏ విత్తనమైనా సప్లై చేయాలి. ఆ విత్తనాలు రైతులకు నేరుగా సర్టిఫైడ్ సీడ్ మిల్లర్స్ కంపెనీ వాళ్ల నుండి సప్లై అయినాయా లేదా అని ఏపీ సీడ్ ఫీల్డ్ ఆఫీసర్స్ వెరిఫికేషన్ చేసి ధ్రువీకరించాల్సి ఉంది. అయితే అందులోనే అసలు కిరికిరి దాగి ఉందని వెరిఫికేషన్ చేయకున్నా చేసినట్లుగా కొందరు ఫీల్డ్ ఆఫీసర్లతో సంతకాలు పెట్టిస్తూ సీమలోని ఆ అధికారులై నా రమణా విశ్వ.మాయలు చేస్తున్నారని తెలిసింది. వీరి మాయల్లో మరీ ముఖ్యంగా రైతులకు ఇవ్వాల్సిన సబ్సిడీ కి చెందిన నాణ్యమైన విత్తనాలు ఇవ్వకుండా నాసిరకం కలువుతూ దోపిడీ చేస్తున్నారని, కొందరు ఎస్ఎస్ సిఒ, ఎస్ సి ఓ లను బెదిరించి ఫీల్డ్ విజిట్ చేయకుండా చేసినట్లుగా వాడితో సంతకాలు చేయించుకుంటున్నారని, జిల్లాలోని కొందరు నిజాయితీ అధికారులను సైతం ట్రాన్ఫర్ చేస్తామని బెదిరింపులకు సీమలోని ఓ అధికారి నియోజకవర్గంలోని ఆ అధికారితో చేతులు కలిపి దిగుతున్నారని, విత్తన సైజుల్లో మార్పులు చేసి రైతుకందించాల్సిన ప్రతి 35 కేజీల మూటలోనూ దోపిడి పర్వం సాగిస్తున్నారని సమాచారం. ఇలా ప్రతిదీ రవాణా మొదలు ప్రభుత్వం రైతన్నల కోసం కేటాయించే రూ,వందల కోట్లలో ప్రతి సీజన్ కి ఆ మొత్తంలో సగానికి పైగా రూ,కోట్లలోనే మెక్కేస్తున్నారని వినికిడి. ఆ మొత్తం సమాచారాన్ని మేక్కుతున్న ఆ అధికారులతో పాటి మరో కథనంలో మేజర్ న్యూస్ అందరికీ అర్థమయ్యేలా బహిర్గతంగా వెలుగులోకి తెచ్చే ప్రయత్నం చేస్తుందనీ తెలియజేస్తున్నాము. ఒక్క సీమ జిల్లాలోని 11 కంపెనీలు ఆ... ఇద్దరు అధికారుల కను సన్నల్లో రిజిస్టర్ అయి ఉన్నాయనీ. వీరందరికీ 100 నుండి 1000 ఎకరాలకు ఏపీ సీడ్స్ ద్వారా విత్తనాలు కేటాయించి సప్లై చేస్తారనీ తెలిసింది. మిల్లర్స్ ప్రతి సీజన్లో బ్రీడర్ సీడ్ ఫార్మర్స్ పండించిన తర్వాతే ఫౌండేషన్ సీడ్స్ ని మిల్లర్స్ ద్వారా తీసుకొని ప్రభుత్వానికి ఇవ్వాలనీ, ప్రభుత్వం బ్రీడర్ సీడ్ కి కిలో రూ, 98 రూపాయలు చొప్పున మిల్లర్స్ కి కేటాయించిందనీ, అయితే పైవన్నీ ఏవి పాటించకుండా తిలాపాపం తలా పిటికెడు అన్నట్లుగా సీమలోని కొందరు అధికారులు ఆపై కొందరి అండదండలు చూసుకుని మొత్తానికే ఎసరు పెడుతూ ప్రభుత్వ లక్ష్యాన్ని నీరు కారుస్తున్నారని తెలిసింది. ఒక్క సీమ ప్రాంతంలోనే సుమారు రెండు లక్షల క్వింటాళ్ల విత్తన రికట్మెంట్ ఉందనీ సమాచారం . అందులో భాగమే అనంతపురం జిల్లాలో లక్ష క్వింటాళ్ల ప్రొడక్షన్ సామర్థ్యం ఉంది. మరీ ముఖ్యంగా ఈ జిల్లాలో గ్రౌండ్ నైట్, బెంగాల్ గ్రామ్ సామర్థ్యం చాలా ఉంది. అయితే ఈ సర్టిఫైడ్ సీడ్ లో అధిక శాతం ధర్మవరం,అనంతపురం పరిసర ప్రాంతాల్లో మిల్లర్స్ ఎక్కువగా మోసాలు చేస్తున్నారని, మోసాలు చేస్తున్న కొందరు అధికారులు చూస్తువున్నారని తెలుస్తోంది. ఈ కింది ఏజెన్సీలపై మొదటి నుండి ఆరోపణలే సీమలోని లక్ష్మి సీడ్స్ ధర్మవరం, 'విజేత అగ్రి టెక్ ధర్మవరం, హిమ బిందు డెకొరేడికేటర్స్ అనంతవురం, ' కార్తికేయ ఆగ్రో సీడ్స్ కదిరి, ' నాందేశ్వర ఆగ్రో అనంతవురం, జస్వంత్ సీడ్స్ నార్పల, శ్రీ సాయి సీడ్స్ ధర్మవరం, ' వినాయక సీడ్ బేళుగుప్ప, ' పవన్ ఆగ్రో ఏజెన్సీ గుత్తి సాయి సీడ్స్ ఎంటర్ప్రైసెస్ అనంతవురం ఉన్నాయని తెలుస్తోంది. వాటి లోగుట్టు సమాచారాన్ని పాఠకులకు మళ్లీ వివరించే ప్రయత్నం చేస్తాము.




## ఆస్తి పన్ను చెల్లింపుపై 50 శాతం వడ్డీ రాయితీ

# పాత బకాయిలు 2341.78 కోట్లు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో ఆస్తిపన్ను బకాయిలు భారీగా పేరుకుపోయిన నేపథ్యంలో ప్రభుత్వం ఇవాళ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి నేపథ్యంలో బకాయిల వసూళ్ల కోసం ఆస్తి పన్ను చెల్లింపుదారులకు ఓ ఆఫర్ ప్రకటించింది. ఇప్పటికే ఆస్తిపన్ను బకాయిలు ఉన్న వారికి గతంలో ఇచ్చినంత కాకపోయినా అందులో 50 శాతం రాయితీ ప్రకటిస్తూ ఇవాళ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆ మేరకు పన్ను చెల్లింపుదారులకు ఊరట దక్కబోతోంది. ఏపీలో ఆస్తిపన్ను బకాయిలపై గత రెండేళ్లుగా ప్రతీ ఏటా మార్చి నెల ఆరంభంలోనే వడ్డీ మాఫీ ప్రకటిస్తున్నారు. దీంతో జనం కూడా ఈ వడ్డీ రాయితీ కోసం ఈసారి కూడా ఎదురుచూస్తున్నారు. కానీ ప్రభుత్వం ఈసారి పూర్తి వడ్డీ మాఫీ కాకుండా అందులో 50 శాతం మాఫీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు 50 శాతం వడ్డీ రాయితీ చేస్తున్నట్లు ఇవాళ ఉత్తర్వులు విడుదల చేసింది.

దీంతో ఇప్పటికే ఆస్తి పన్ను బకాయిలు ఉన్న వారు ఈ 50 శాతం వడ్డీ రాయితీతో పన్ను చెల్లించేందుకు వీలు కలుగుతోంది.

రాష్ట్రంలో ఇప్పటివరకూ పాత బకాయిలతో సహా రూ.2341.78 కోట్లు ఆస్తిపన్ను వసూళ్లు జరగాల్సి ఉంది. కానీ ఇప్పటివరకూ కేవలం రూ.1525.91 కోట్లు మాత్రమే వసూలయ్యాయి. దీంతో ప్రభుత్వం చేసేది లేక ఇక వడ్డీ మాఫీ చేస్తేనే బెటర్ అన్న ఆలోచనకు వచ్చింది. గతంలోలా పూర్తి వడ్డీ మాఫీ కాకుండా 50 శాతం మాత్రమే వడ్డీ మాఫీ చేయడంతో ఆ మేరకు బకాయిలు వసూలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. మార్చి 31లోపు లేదా ఆ రోజు వరకూ పూర్తి బకాయి కట్టే వారికి ఈ 50 శాతం వడ్డీ మాఫీ ఆఫర్ వర్తిస్తుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. అలాగే ఇప్పటికే ఆస్తిపన్ను వడ్డీతో సహా చెల్లించిన వారికి వచ్చే ఏడాది పన్నులో ఈ రాయితీని డిస్కౌంట్ చేస్తామని కూడా ప్రభుత్వం తెలిపింది.

## పట్టణ ప్రాంతాల్లో

# మంచినీటి సమస్య లేకుండా చర్యలు

- నీటి సరఫరాలపై గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేశాం
- అన్ని బోర్లు పనిచేసేలా చర్యలు తీసుకున్నాం
- మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో నీటిసరఫరాపై కలెక్టర్లు దృష్టి పెట్టాలి
- పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలోని అన్ని మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో ఎక్కడా కూడా మంచినీటి సమస్య తలెత్తకుండా అన్నిరకాల ఏర్పాట్లు చేశామని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్లు మున్సిపాల్టీలు, నగరాల్లో మంచినీటి సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ల సదస్సులో భాగంగా ఆయన పట్టణ ప్రాంతాల్లో వేసవిలో మంచినీటి సరఫరాకు సంబంధించి తీసుకుంటున్నచర్యల గురించి వివరించారు. రాష్ట్రంలోని మొత్తం 123 యూఎల్బీల్లో కేవలం మూడు చోట్ల మాత్రమే మూడు రోజులకు ఒకసారి మంచినీరు సరఫరా చేస్తున్నామని అక్కడ కూడా పరిస్థితి మరింత మెరుగుపరిచేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పట్టణ ప్రాంతాల్లోని అన్ని సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను నీళ్లతో నింపుతున్నామని, ఎక్కడైనా మంచినీటి సమస్యలు తలెత్తితే అవసరమైన చోట్ల అద్దె వాహనాల ద్వారా కూడా నీళ్లు సరఫరా చేస్తామన్నారు. వేసవిలో ఎక్కడా కూడా పట్టణ ప్రాంత ప్రజలకు మంచినీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. యుఎల్బీ స్థాయిలో వాటర్ సప్లై గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే పురమిత్ర యాప్ను అందుబాటులోకి తెచ్చామని ప్రజలు తమకు ఎక్కడైనా మంచినీటి సమస్యలు తలెత్తితే అక్కడ ఆ సమస్య తక్షణం పరిష్కించేలా ఏర్పాట్లు చేశామని, క్షేత్రస్థాయిలో ఆ విధంగా యంత్రాంగం పనిచేసేలా జిల్లా కలెక్టర్లు సహకరించాలన్నారు. 2028కల్లా పట్టణ ప్రాంతాల్లోఇంటింటికీ కుళాయి ద్వారా మంచినీరు అందించాలన్నది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పమని, ఈ లక్ష్య సాధనకు జిల్లా కలెక్టర్లు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. రూ.17,573 కోట్ల వ్యయంతో వివిధ పథకాల రూపంలో దీనికోసం పనులు జరుగుతున్నాయని, ఈ పనులు వేగవంతం చేసేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలన్నారు.

పంచాయతీల్లో నీటి సమస్య రాకుండా ఏర్పాట్లు : శశిభూషణ్

పంచాయతీల్లో కూడా మంచినీటి సమస్యలు తలెత్తకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశామని పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ తెలిపారు.

కరవు ప్రభావిత ప్రాంతాల్లో కూడా ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. పంచాయతీల్లో బోరు పంపులు అన్నీ పనిచేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 26 జిల్లాల్లోని పంచాయతీల్లో 1,47,188 హ్యాండ్ పంపులున్నాయని వీటిలో కేవలం 693 మాత్రమే పనిచేయడం లేదని వాటిని కూడా యుద్ధ ప్రాతిపదికన రిపేర్లు చేస్తున్నామని తెలిపారు.

# మార్గదర్శి - బంగారు కుటుంబం

- ఉగాది రోజున సీఎం చేతుల మీదుగా ప్రారంభం
- పేదరిక రహిత ఏపీ సాధనే లక్ష్యంగా పీ4 కార్యక్రమం
- సంపన్నవర్గాలు నిరుపేద కుటుంబాలకు చేయూతనిచ్చేలా రూపకల్పన
- ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఉగాది పండగ రోజున మార్గదర్శి-బంగారు కుటుంబం అనే వినూత్న కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంభించబోతున్నట్లు రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ తెలిపారు.

సచివాలయంలో జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో భాగంగా ఆయన స్వర్ణాంధ్ర విజన్ 2047 విజన్ డాక్యుమెంటులో భాగంగా పీ4 కార్యక్రమంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జీరో పావర్టీ సాధనే లక్ష్యంగో పీ4 కార్యక్రమం రూపొందించామన్నారు. సమాజంలో ఉన్నతంగా ఉన్న 10 శాతం సంపన్న వర్గాలు సమాజంలో అట్టడుగున ఉన్న 20 శాతం మంది పేద కుటుంబాలను ఆదుకుని వారి అభ్యున్నతికొరకు స్వచ్ఛందంగా ముందుకొచ్చేవారి కొరకు రూపొందించిన కార్యక్రమమే మార్గదర్శి-బంగారు కుటుంబం అన్నారు.

పేద కుటుంబాలను ఆదుకునే వారు మార్గదర్శిగా, ఆదుకోబడిన పేద కుటుంబాన్ని బంగారు కుటుంబంగా పరిగణించడమవుతుందన్నారు. ఇప్పటికే 1.28 కుటుంబాలను సర్వే చేసి అందులో పేదరికంలో ఉన్న 30 లక్షల కుటుంబాలను గుర్తించామని, వీటిలో ఆదుకోదగ్గ కుటుంబాలను 28 లక్షల కుటుంబాలను గ్రామసభల ద్వారా గుర్తించామన్నారు. మార్గదర్శి-బంగారు కుటుంబం అనేది ప్రభుత్వ పథకం కాదని, ఇది కేవలం ప్రభుత్వ కార్యక్రమమని, ప్రజలకు ఈ విషయంలో అవగాహన కల్పించాలన్నారు.

ఉగాది రోజున ఈ బృహత్తర వినూత్న కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తున్నామని, ఈ కార్యక్రమం విజయవంతమయ్యేలా జిల్లా కలెక్టర్లు సహకారం అందించాలని కోరారు.

**పీ4 స్వర్ణాంధ్ర సొసైటీ :** బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవడానికి ముందుకొచ్చేవారి కొరకు పీ4 స్వర్ణాంధ్ర సొసైటీ ఏర్పాటు చేసిన ఒక పోర్టల్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అందులో ఎవరైనా సరే లాగిన్ అయి వారు ఒక కుటుంబాన్ని ఎలా ఆదుకోవాలనుకుంటున్నారో ఎలా దత్తత తీసుకోదలచుకున్నారో అందులో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ సొసైటీలను రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, నియోజకవర్గం, సచివాలయ స్థాయిలో కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు.

## ఏప్రిల్ 1 నుండి సదరం స్లాట్‌లు పున:ప్రారంభం

డా. ఎ. సిరి, ఐఏఎస్, డైరక్టర్, సెకండరీ హెల్త్ శాఖ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో సదరం స్లాట్ లు ఏప్రిల్ 1 నుండి తిరిగి ప్రారంభం అవుతాయని రాష్ట్ర సెకండరీ హెల్త్ శాఖ డైరక్టర్ డా. ఎ సిరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగుల పెన్షనర్ల వెరిఫికేషన్ కారణంగా జనవరిలో విడుదల కావలసిన సదరం స్లాట్ లు నిలిపివేయబడ్డాయన్నారు. దివ్యాంగ సంఘాల విజ్ఞప్తుల మేరకు, వెరిఫికేషన్ తో పాటు స్లాట్ లను తిరిగి ప్రారంభించి, అర్హులైన వారికి సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు. ఈ స్లాట్ లు ఎంపిక చేసిన ఏరియా, జిల్లా, టీచింగ్ ఆసుపత్రులు/జీజీహెచ్ లలో ప్రతి మంగళవారం అందుబాటులో ఉంటాయన్నారు. ఏప్రిల్ 1 నుండి ఈ సేవలు అందుబాటులోకి వస్తాయని వివరించారు.

## బలపడుతున్న రూపాయి!

భారత ఆర్థిక వ్యవస్థ బలపడే సూచనలు కనిపిస్తూ ఉన్నాయి. దీనికి ప్రత్యక్ష సంకేతమే రూపాయి బలపడుతూ ఉండటం. డాలర్ గణాంకాలలో 87 వరకు వెళ్ళిన రూపాయి మెల్లగా తగ్గుతూ, తన విలువను పెంచుకుంటూ ఉంది. దీనికి అనేక అంతర్జాతీయ, దేశీయ కారణాలు ఉన్నాయి. అమెరికా స్టాక్మార్కెట్లో పడిపోవడం, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల తగ్గింపు, అమెరికాలో ద్రవ్యోల్బణం, డాలర్ ఇండెక్స్లో తగ్గుదల వంటి అంతర్జాతీయ అంశాలు, అలాగే భారతీయ తయారీ రంగ సూచికల మెరుగుదల, విదేశీ సంస్థాగత పెట్టుబడుల పెరుగుదల, భారత స్టాక్మార్కెట్లో వృద్ధి వంటి దేశీయ అంశాలు ఈ పరిణామానికి దారితీశాయి.

అమెరికా స్టాక్మార్కెట్లో క్షీణత వచ్చినప్పుడు, పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను ఇతర అభివృద్ధి చెందుతున్న మార్కెట్లకు మళ్లిస్తారు. భారతీయ మార్కెట్లో ఈ పెట్టుబడులు పెరగడం ద్వారా, రూపాయిపై డిమాండ్ పెరుగుతుంది, ఇది రూపాయి బలపడటానికి ఒక కారణమైంది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించినప్పుడు, అమెరికా డాలర్పై వడ్డీ ఆదాయం తగ్గుతుంది. దీంతో, పెట్టుబడిదారులు అధిక వడ్డీ ఆదాయం పొందే ఇతర దేశాల వైపు మొగ్గు చూపుతారు. భారతదేశంలో వడ్డీ రేట్లు సాపేక్షంగా ఎక్కువగా ఉండడం వల్ల, విదేశీ పెట్టుబడులు భారత మార్కెట్లోకి ప్రవేశిస్తాయి, ఇది రూపాయి బలపడటానికి సహాయపడుతుంది. అమెరికాలో ద్రవ్యోల్బణం పెరగడం వల్ల, డాలర్ విలువ తగ్గుతుంది. డాలర్ విలువ తగ్గినప్పుడు, ఇతర కరెన్సీలతో పోలిస్తే రూపాయి బలపడుతుంది. డాలర్ ఇండెక్స్ అనేది డాలర్ను ఇతర ప్రధాన కరెన్సీలతో పోల్చే సూచిక. ఈ ఇండెక్స్ తగ్గినప్పుడు, డాలర్ బలహీనపడుతుంది, ఇది ఇతర కరెన్సీలను బలపరుస్తుంది. అందువల్ల, డాలర్ ఇండెక్స్లో తగ్గుదల రూపాయి బలపడటానికి దోహదం చేస్తుంది.

ఇక దేశీయ కారణాలను గమనిస్తే, భారతదేశంలో తయారీ రంగం మెరుగుపడినప్పుడు, దేశీయ ఉత్పత్తి, ఎగుమతులు పెరుగుతాయి. ఇది ఆర్థిక వృద్ధిని ప్రోత్సహిస్తుంది, విదేశీ పెట్టుబడులను ఆకర్షిస్తుంది, తద్వారా రూపాయి బలపడటానికి సహాయపడుతుంది. విదేశీ సంస్థాగత పెట్టుబడులు భారత స్టాక్మార్కెట్లో పెరగడం ద్వారా, రూపాయి డిమాండ్ పెరుగుతుంది. ఈ పెట్టుబడులు భారత ఆర్థిక వ్యవస్థపై విశ్వాసాన్ని సూచిస్తాయి, ఇది రూపాయి విలువను పెంచుతుంది. భారత స్టాక్మార్కెట్లో సూచికలు పెరగడం, కంపెనీల పనితీరు మెరుగుపడటం, పెట్టుబడిదారుల విశ్వాసం పెరగడం వంటి అంశాలు రూపాయి బలపడటానికి దోహదం చేస్తాయి. రూపాయి బలపడటం వల్ల భారతదేశానికి కలిగే ప్రయోజనాలు చూస్తే, దిగుమతుల వ్యయం తగ్గుతుంది. ద్రవ్యోల్బణ నియంత్రణలోకి వస్తుంది. రూపాయి బలపడినప్పుడు, విదేశీ కరెన్సీలతో పోలిస్తే రూపాయి విలువ ఎక్కువగా ఉంటుంది. దీని వల్ల, విదేశాల నుండి దిగుమతి చేసే వస్తువుల వ్యయం తగ్గుతుంది. భారతదేశం తన చమురు అవసరాల కోసం ప్రధానంగా విదేశాలపై ఆధారపడుతుంది. రూపాయి బలపడినప్పుడు, చమురు దిగుమతి వ్యయం తగ్గుతుంది, ఇది పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించడంలో సహాయపడుతుంది. దీనివల్ల రవాణా ఖర్చులు తగ్గి, ఇతర వస్తువుల ధరలపై కూడా సానుకూల ప్రభావం చూపుతుంది. ల్యాప్టాప్లు, స్మార్ట్ఫోన్లు, టెలివిజన్లు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులు ఎక్కువగా విదేశాల నుండి దిగుమతి చేయబడతాయి. రూపాయి బలపడినప్పుడు, ఈ వస్తువుల ధరలు తగ్గుతాయి, ఇది మధ్య తరగతి ప్రజలకు అధిక నాణ్యత గల ఉత్పత్తులను తక్కువ ధరలో పొందే అవకాశాన్ని ఇస్తుంది. ఇది దేశీయ ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. దిగుమతుల వ్యయం తగ్గడం ద్వారా, దేశీయ మార్కెట్లో వస్తువుల ధరలు స్థిరంగా ఉంటాయి. ఇది ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది, తద్వారా ప్రజల కొనుగోలు శక్తి మెరుగుపడుతుంది. భారత కంపెనీలు మరియు ప్రభుత్వం విదేశీ కరెన్సీలో రుణాలు తీసుకున్నప్పుడు, రూపాయి బలపడినప్పుడు ఈ రుణాలపై చెల్లింపులు తగ్గుతాయి. ఇది ఆర్థిక స్థిరత్వాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. రూపాయి బలపడటం, భారత ఆర్థిక వ్యవస్థపై అంతర్జాతీయ పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంచుతుంది. ఇది మరిన్ని విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంలో సహాయపడుతుంది, తద్వారా ఆర్థిక వృద్ధి వేగవంతం అవుతుంది. విదేశాలలో చదవాలని ఆశించే విద్యార్థులకు, రూపాయి బలపడటం ద్వారా ట్యూషన్ ఫీజులు మరియు జీవన వ్యయాలు తగ్గుతాయి. ఇది మధ్య తరగతి కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గిస్తుంది. రూపాయి బలపడినప్పుడు, భారతీయ వస్తువులు విదేశీ మార్కెట్లలో సాపేక్షంగా ఖరీదుగా మారుతాయి. ఇది ఎగుమతులను తగ్గించవచ్చు, తద్వారా ఎగుమతిదారులకు ఆదాయం తగ్గుతుంది. రూపాయి బలపడినప్పుడు, భారతదేశం విదేశీ పర్యాటకులకు ఖరీదుగా అనిపించవచ్చు. ఇది పర్యాటక రంగంపై ప్రతికూల ప్రభావం చూపించవచ్చు.

ముఖ్యంగా రూపాయి బలపడటం వల్ల జరిగే ప్రధాన లాభం ఏమిటంటే మధ్యతరగతి జీవుల కొనుగోలు శక్తి మెరుగవుతుంది. దిగుమతుల వ్యయం తగ్గడం ద్వారా, దేశీయ మార్కెట్లో వస్తువుల ధరలు స్థిరంగా ఉంటాయి లేదా తగ్గుతాయి. దీనివల్ల ద్రవ్యోల్బణం నియంత్రణలో ఉంటుంది, ఇది మధ్య తరగతి ప్రజల కొనుగోలు శక్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. రూపాయి బలపడినప్పుడు, విదేశీ కరెన్సీలో తీసుకున్న రుణాలపై చెల్లింపులు తగ్గుతాయి. దీనివల్ల బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థలు తక్కువ వడ్డీ రేట్లను అందించగలుగుతాయి, ఇది మధ్య తరగతి ప్రజలకు గృహ, వాహన రుణాలు పొందడంలో సులభతను కల్పిస్తుంది. రూపాయి బలపడటం, భారత ఆర్థిక వ్యవస్థపై అంతర్జాతీయ పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంచుతుంది. దీనివల్ల మరిన్ని విదేశీ పెట్టుబడులు ప్రవేశించి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. ఇది మధ్య తరగతి ప్రజల ఆదాయాన్ని పెంచి, వారి కొనుగోలు శక్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. రూపాయి బలపడటం ద్వారా మధ్య తరగతి ప్రజలకు అనేక ప్రయోజనాలు కలుగుతాయి. దిగుమతుల వ్యయం తగ్గడం, ద్రవ్యోల్బణం నియంత్రణ, రుణాలపై వడ్డీలు తగ్గడం, పెట్టుబడిదారుల విశ్వాసం పెరగడం వంటి అంశాలు వారి కొనుగోలు శక్తిని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. అయితే, దీని వల్ల ఎగుమతిదారులకు కలిగే ప్రతికూల ప్రభావాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. ఏదేమైనా భారత్ సూపర్ పవర్ గా ఎదగడానికి కూడా ఇది ఒక సానుకూల వాతావరణాన్ని సృష్టించవచ్చు.

# కెనడా ఎన్నికల్లో ఇండియా ఎటు?



■ ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో రాజీనామా తో తప్పని ఎన్నికలు ■ కెనడా ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపిన ట్రంప్ వాణిజ్య సుంకాలు ■ కొత్త నాయకత్వం కోసం లిబరల్ పార్టీ లోపల పెరిగిన డిమాండ్లు ■ రెండు పార్టీల నడమ భీకర పోరు జరిగే అవకాశం ■ ఆర్థిక రంగంలో ప్రఖ్యాతి పొందిన మార్క్ కార్నీ కు చాన్స్?

**తేజస్వి**
**హైదరాబాద్**

కెనడా రాజకీయాల్లో 2025 సంవత్సరం ఒక కీలక మలుపు తీసుకుంది. ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో తన పదవికి రాజీనామా చేయడంతో, దేశంలో కొత్త నాయకత్వం కోసం ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికలు, ట్రూడో లేకుండా జరుగుతున్న తొలి ఎన్నికలు కావడంతో, కెనడా రాజకీయ రంగంలో ప్రత్యేక ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. జస్టిన్ ట్రూడో, 2015 నుండి కెనడా ప్రధానమంత్రిగా సేవలందించారు. 2025 జనవరిలో, ఆయన అనూహ్యంగా తన పదవికి రాజీనామా ప్రకటించారు. ఈ నిర్ణయం వెనుక పలు కారణాలు ఉన్నాయి. ట్రూడో నాయకత్వంలోని లిబరల్ పార్టీ, 2021 ఎన్నికలలో మెజారిటీ సాధించలేకపోయింది. దీనితో, ప్రభుత్వ విధానాలను అమలు చేయడంలో సవాళ్లు ఎదురయ్యాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన వాణిజ్య సుంకాలు, కెనడా ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపాయి. ట్రూడో పాలనపై విమర్శలు పెరిగాయి. లిబరల్ పార్టీ లోపల, కొత్త నాయకత్వం కోసం డిమాండ్లు పెరిగాయి. ట్రూడో తన కుటుంబంతో సుదీర్ఘంగా చర్చించిన తరువాత, రాజీనామా నిర్ణయం తీసుకున్నారు. ఈ ఎన్నికల్లో ప్రధానంగా రెండు పార్టీలు పోటీ పడుతున్నాయి. లిబరల్ పార్టీ విషయానికి వస్తే, మార్క్ కార్నీ, బ్యాంక్ ఆఫ్ కెనడా, బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ గవర్నర్గా పనిచేసిన అనుభవంతో, ఆర్థిక రంగంలో ప్రఖ్యాతి పొందారు. ఆర్థిక స్థిరత్వం, అభివృద్ధికి ఆయన నాయకత్వం సహాయపడగలదు. గత ఎన్నికలలో మెజారిటీ సాధించలేకపోవడం, ప్రభుత్వ విధానాలను అమలు చేయడంలో సవాళ్లను ఉంచుతుంది. మెరికా విధానాలపై కఠినంగా స్పందించాల్సిన అవసరం ఉంది, ఇది కెనడా-అమెరికా సంబంధాలను ప్రభావితం చేయవచ్చు. కెనడా పౌరులంతా ట్రంప్ ని ఎదిరించగల ధైర్యం కార్నెకి ఉందని భావిస్తున్న నేపథ్యం ఉండటం వల్ల కార్నె పార్టీ గెలిచే అవకాశాలు ఎక్కువే ఉన్నాయి. రెండవ పార్టీ కన్జర్వేటివ్ పార్టీ. పియెర్ పోయిలీవ్రే నాయకత్వంలో, ఈ పార్టీ కెనడా ప్రయోజనాలను ప్రాధాన్యతనిస్తుంది. పన్నులను తగ్గించడం, గృహ నిర్మాణాన్ని ప్రోత్సహించడం వంటి విధానాలు ప్రజాదరణ పొందాయి. కాకపోతే ప్రస్తుత నాయకత్వానికి ప్రభుత్వ పాలనలో అనుభవం తక్కువగా ఉంది, ఇది ఎన్నికలలో ప్రతికూలంగా పనిచేయవచ్చు. పార్టీలో అంతర్గత విభేదాలు, ఎన్నికలలో బలహీనతగా నిలుస్తాయి.

ఈ ఎన్నికలు, కెనడా రాజకీయ భవిష్యత్తును నిర్ణయించడంలో కీలకంగా ఉంటాయి. ప్రత్యేకించి, వాణిజ్య, వలస, విదేశాంగ విధానాల్లో మార్పులు సంభవించవచ్చు. భారతదేశంతో సంబంధాలు, ముఖ్యంగా వాణిజ్య మరియు విద్యార్థుల మార్పిడి కార్యక్రమాలు, ఈ ఎన్నికల ఫలితంపై ఆధారపడతాయి.

మార్క్ కార్నీ ప్రధానమంత్రి పదవిని చేపట్టే ముందు, భారత్తో వాణిజ్య సంబంధాలను పునర్నిర్మించేందుకు తన ప్రాధాన్యతను వ్యక్తం చేశారు. "భారత్తో సంబంధాలను పునర్నిర్మించే అవకాశాలు ఉన్నాయి," అని ఆయన పేర్కొన్నారు. ఇది గతంలో కెనడా-భారత్ సంబంధాల్లో ఏర్పడి న ఉద్రిక్తతలను తగ్గించి, ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మెరుగుపర్చే దిశగా ఉంది. కెనడాలో భారతీయ సమాజం ముఖ్యంగా సిక్కు సముదాయం, రాజకీయంగా ప్రాముఖ్యత కలిగి ఉంది. అయితే, భారత ప్రభుత్వం కెనడాలోని ఏ రాజకీయ పార్టీకి ప్రత్యక్ష మద్దతు ఇవ్వదు. కానీ, భారత ప్రభుత్వం కెనడా ప్రభుత్వంతో స్నేహపూర్వక సంబంధాలను కొనసాగించేందుకు ఆసక్తి మాత్రం కలిగి ఉంది , ముఖ్యంగా వాణిజ్య మరియు ఆర్థిక రంగాల్లో. మార్క్ కార్నీ నాయకత్వంలో, కెనడా-భారత్ మధ్య వాణిజ్య సంబంధాలు మెరుగుపడే అవకాశాలు ఉన్నాయి. ఇది భారత ఆర్థిక వ్యవస్థకు లాభదాయకం, ముఖ్యంగా ఐటి, ఫార్మాస్యూటికల్స్, వ్యవసాయం వంటి రంగాల్లో. అదనంగా, విద్యార్థుల మార్పిడి కార్యక్రమాలు, సాంస్కృతిక పరిమళాలు కూడా పెరుగుతాయి. కెనడా ఎన్నికల్లో మార్క్ కార్నీ విజయం, కెనడా-భారత్ సంబంధాలను పునర్నిర్మించే దిశగా సానుకూల సంకేతం. ఇది ద్వైపాక్షిక వాణిజ్యాన్ని, సాంస్కృతిక సంబంధాలను , అక్కడ ఉన్న భారతీయ విద్యార్థుల అవకాశాలను మెరుగుపర్చే అవకాశాలను కలిగి ఉంది.

ఇక బరిలో ఉన్న మిగిలిన పార్టీలను గమనిస్తే న్యూ డెమొక్రాటిక్ పార్టీ, క్విబెక్ నేషనలిస్ట్ పార్టీ ఉన్నాయి. ఎన్ డి పి ఆరోగ్య సంరక్షణ, విద్య, పర్యావరణ పరిరక్షణ వంటి సామాజిక న్యాయం మరియు సమానత్వంపై దృష్టి పెడుతుంది. ఈ విధానాలు యువత మరియు ప్రగతిశీల ఆలోచనలతో ఉన్న ఓటర్లను ఆకర్షిస్తాయి. జగ్మీత్ సింగ్ నాయకత్వంలో, పార్టీకి కొత్త ఉత్సాహం వచ్చింది. ఆయన చురుకైన ప్రచారం,సామాజిక న్యాయంపై ఉన్న నిబద్ధత, పార్టీకి అనుకూలంగా మారింది. కాకపోతే ఎన్ డి పి సాధారణంగా మైనారిటీ పార్టీగా ఉండడం వల్ల, ప్రభుత్వ ఏర్పాటులో స్వతంత్రంగా పాలన సాగించడం కష్టం. పార్టీ ప్రతిపాదించే పథకాలకు అవసరమైన నిధులను ఎలా సమకూర్చుతారనే ప్రశ్నలు ఉన్నాయి, ఇది కొందరు ఓటర్లను వెనుకడుగు వేయించవచ్చు.

క్విబెక్ ప్రావిన్స్లో క్యూఎన్ పి కు బలమైన మద్దతు ఉంది. క్విబెక్ సంస్కృతి, భాష మరియు స్వాయత్తతను ప్రోత్సహించే విధానాలు, స్థానిక ప్రజలను ఆకర్షిస్తాయి. క్విబెక్ స్వతంత్రతను ప్రోత్సహించే విధానాలు, ప్రాంతీయ గర్వాన్ని పెంచుతాయి. క్యూ ఎన్ పి ప్రధానంగా క్విబెక్ ప్రావిన్స్కు పరిమితం అవుతుంది, జాతీయ స్థాయిలో ప్రభావం చూపడం కష్టం. క్విబెక్ స్వతంత్రతపై ప్రజల్లో విభిన్న అభిప్రాయాలు ఉండడం వల్ల, పార్టీకి స్థిరమైన మద్దతు పొందడం సవాల్గా మారుతుంది. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో, ఎన్ డి పి కింగ్మేకర్గా నిలిచే అవకాశముంది. మెజారిటీ సాధించని ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడం ద్వారా, తమ విధానాలను అమలు చేయించేందుకు ప్రయత్నించవచ్చు. క్యూ ఎన్ పి క్విబెక్లో తమ స్థానాలను నిలుపుకోవడం ద్వారా, ప్రాంతీయ రాజకీయాల్లో ప్రభావం చూపించగలరు. జాతీయ స్థాయిలో, వారి ప్రభావం పరిమితంగానే ఉంటుంది. ఈ రెండు పార్టీలు ఉన్నా సరే, మొత్తం మీద భారత్ లిబరల్ పార్టీ వైపే మగ్గు చూపే అవకాశం ఉంది. ఒకవైపు ట్రంప్ ప్రపంచానికి రోజుకొక షాక్ ఇస్తున్నాడు. తాజాగా ట్రంప్ వెనిజులా నుండి ఆయిల్, గ్యాస్ దిగుమతి చేసుకునే దేశాల మీద ఇరవై ఐదు శాతం పన్నులు వేయబోతున్నట్టు ప్రకటించాడు. 2023 డిసెంబర్ లో,2024 జనవరిలో వెనిజులా నుండి అక్కడ నుండి చమురు దిగుమతి చేసుకున్న దేశాల్లో భారత్ ప్రథమ స్థానంలో ఉంది. ఈ సందర్భంలో ట్రంప్ కి చెక్ పెట్టె ధైర్యం కార్నిలో మాత్రమె కనిపిస్తుంది. మిగిలిన పార్టీలు కెనడా ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకుని, దానికి తగ్గట్టు గట్టి వ్యూహాలు చేయడంలో ఊహించిన స్థాయిలో నిలిచే అవకాశాలు కనబడటం లేదు. ఇవన్నీ కార్నికి కలిసొచ్చేవే. అలాగే భారత్ కూడా ఆర్థిక,రాజకీయ సంబంధాల రీత్యా లిబరల్ పార్టీ వైపే దృష్టి సారించే అవకాశం ఉంది.

# ఉచితాలు వద్దు స్వయం సమృద్ధే ముద్దు

■ సమాజంపై లబ్ధిదారులు మరియు ఉచితాల ప్రభావం దీర్ఘకాలికం ■ "ఆరు గ్యారంటీల" పేరుతో ఓటర్ల నమ్మకం అందుకున్నకాంగ్రెస్ ■ అటు సూపర్ సిక్స్ పథకాలతో అధికారంలోకి కూటమి ■ పథకాల అమలుకు భారీగా నిధులు అవసరం ■ లబ్ధిదారులు శాశ్వతంగా పరాన్నజీవులుగా మారే ప్రమాదం



**యేచన్ చంద్ర శేఖర్**
**8885050822**

ఉచితాలు మరియు సంక్షేమ పథకాల మధ్య వ్యత్యాసాన్ని నిర్దిష్టంగా నిర్వచించడం అంత సులభం కాదు. కానీ, లబ్ధిదారులు మరియు సమాజంపై వాటి యొక్క దీర్ఘకాలిక ప్రభావం ఆధారంగా వాటిని వర్గీకరించవచ్చు. సంక్షేమ పథకాలు ప్రజలు మరియు సమాజంపై సానుకూల ప్రభావాన్ని కలిగిస్తే మరో వైపు ఉచితాలు లబ్ధిదారులలో సహజంగా శ్రమించే తత్వాన్ని తగ్గించి వారిని సోమరిపోతులుగాను మరియు పరాన్నజీవులుగాను మార్చే ప్రమాదం ఉంది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ 2022 నాటి తన నివేదికలో "ఉచితాలు" అంటే "ఉచితంగా అందించబడే ప్రజా సంక్షేమ చర్యలు" అని నిర్వచించింది. ఉచితాలు తరచుగా స్వల్పకాలిక ఉపశమనంపై దృష్టి సారిస్తాయి. ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు ఓటర్లకు ఎరగా వేసే ఉచితాలు స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించే బదులు ప్రజలను తప్పుదోవ పట్టించి దేశ మరియు రాష్ట్రాభివృద్ధికి శరాఘాతాలుగా మారతాయి. సంక్షేమ పథకాలు అనేవి ప్రజల యొక్క జీవన ప్రమాణాలు మెరుగుపరచి, వనరుల లభ్యతను విరివిగా అందుబాటులోకి తీసుకు వచ్చి వాటిని విచక్షణాత్మకంగా వినియోగించుకోవడం ద్వారా ప్రజలను ఉద్ధరించడానికి ఉద్దేశించిన సమగ్ర కార్యక్రమాలు.

**ఉచితాలు మరియు సంక్షేమ పథకాల మధ్య వ్యత్యాసం:**
'ఉచితాలు' వినియోగదారులకు ఎటువంటి రుసుము లేకుండా ఉచితంగా ఇవ్వబడే వస్తువులు మరియు సేవలు. కాగా 'సంక్షేమ పథ కాలు' నిర్దిష్ట ప్రమాణాల ఆధారంగా ఎంపిక చేయబడిన పౌరులకు ప్రయోజనం చేకూర్చి, వారి జీవన ప్రమాణాలను పెంచి, వనరులను పొందే అవకాశాన్ని మెరుగుపరచేందుకు ఉద్దేశించిన ప్రణాళికలు. ఉచితాలు సాధారణంగా స్వల్పకాలంలో సమాజంలో ఆర్థిక స్థాయి ఆధారంగా ఒక వర్గానికి చెందిన ప్రజలకు ప్రయోజనం చేకూర్చే లక్ష్యంతో రూపొందించబడతాయి. అవి తరచుగా ఓటర్లను ఆకర్షిం చడానికి లేదా ప్రజాకర్షక వాగ్దానాలతో వారికి లంచం ఇవ్వడానికి ఒక మార్గంగా పరిగణించబడతాయి. ఇందుకు ఉదాహరణగా ఉచిత ల్యాప్టాప్లు, టీవీలు, సైకిళ్లు, స్కూటీలు, తులం బంగారం, ఉచిత విద్యుత్, ఉచిత మంచి నీరు, ఉచిత రవాణా సదుపాయం, మొదలైన వాటిని పేర్కొనవచ్చు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రెండు పర్యాయాలు అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ ఎలాగైనా అధికార పీఠం దక్కించుకునేందుకు "ఆరు గ్యారంటీల" పేరుతో పథక రచన చేసి ఓటర్ల నమ్మకం చూరగొని అధికారం లోకి వచ్చింది. ఇటీవల ఇండియా టుడే వారి కాంక్లేవ్ 2025లో భాగంగా జర్నలిస్ట్ రాజదీప్ సర్దేశాయ్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని "హైదరాబాద్ ను మీరు ఒక గొప్ప భవిష్యత్ నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. ఇందుకు భారీగా పెట్టుబడులు మరియు నిధులు అవసరమవుతాయి. 2024లో ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, రైతులు మరియు రైతు కూలీలను ఆదుకుంటామని, ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామన్నారు." ఇప్పటికే రాష్ట్రం ఒక పక్క రు.3.75 లక్షల కోట్ల ఋణభారంతో సతమతమవుతుండగా సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను ఎలా చేపడతారు అని అడిగారు. రాజదీప్ ప్రశ్నకు సమాధానంగా, తెలంగాణ ఋణభారం రు.3.75 లక్షల కోట్లు కాదని రు.7 లక్షల కోట్లు అని, ప్రతి నెల రాష్ట్ర ఆదాయం రు.18500 కోట్లు కాగా అందులో రు.6500 కోట్లు జీతభత్యాలు, పింఛన్లకు మరియు రు.6500 కోట్లు ఋణాలపై కిస్తు మరియు వడ్డీ కింద చెల్లిస్తుండడంతో, సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలకు రు.5500 కోట్లు మాత్రమే అందుబాటులో ఉంటున్నాయని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అయితే మరి ఆరు గ్యారంటీలు ఏ విధంగా అమలుపరుస్తారని అడగ్గా, ముఖ్యమంత్రి పదవి చేపట్టేవరకు తాను కూడా రాష్ట్ర ఋణభారం కేవలం రు.3.75 లక్షల కోట్లు మాత్రమే అనుకున్నానని, ఆరు గ్యారంటీల అమలుకు మార్కెట్ నుండి ఋణాలు సేకరిస్తామని అన్నారు. మరి ఆయన పేర్కొన్నట్లు ఇప్పటికే ఉన్న ఋణ భారంతో పాటు ఇప్పుడు చేయబోయే కొత్త ఋణాల భారం రాష్ట్ర ప్రజలపై కాక ఎవరిపై పడుతుంది. దురదృష్టవశాత్తూ ఉచితాలకు అలవాటుపడిన (అలవాటుచేయబడిన) సామాన్య ప్రజలకు ఈ విషయాలు ఏవీ కూడా అర్థం కావు.

**లాభాలు:** ఉచితాలు ప్రజల పట్ల ప్రభుత్వం యొక్క ప్రతిస్పందన మరియు జవాబుదారీతనాన్ని ప్రదర్శిస్తాయి కనుక అవి వారిలో విశ్వాసం మరియు సంతృప్తిని పెంచి ప్రజాస్వామ్య పటిష్టతకు దోహదమవుతాయి. సెంటర్ ఫర్ పాలసీ రీసెర్చ్ అధ్యయనం ప్రకారం ల్యాప్టాప్లు, సైకిళ్లు మరియు నగదు బదిలీలు వంటి ఉచితాలు ఉత్తరప్రదేశ్ మరియు తమిళనాడులలో ఓటర్ల సంఖ్య, రాజకీయ అవగాహన మరియు ప్రభుత్వ పనితీరు పట్ల సంతృప్తిపై సానుకూల ప్రభావాన్ని చూపాయి. ఉచితాలు ప్రత్యేకించి తక్కువ అభివృద్ధి చెందిన ప్రాంతాలలో శ్రామిక శక్తి యొక్క ఉత్పాదక సామర్థ్యాన్ని పెంచడం ద్వారా ఆర్థిక వృద్ధిని ప్రేరేపించగలవు. ఉదాహరణకు, ల్యాప్టాప్లు, సైకిళ్లు, కుట్టు మిషన్ల ద్వారా పేద మరియు గ్రామీణుల నైపుణ్యాలు మరియు ఆదాయ అవకాశాలను పెంచుతాయి. బీహార్ మరియు పశ్చిమ బెంగాల్లోని పాఠశాల విద్యార్థులకు సైకిళ్ల పంపకంతో వారి నమోదు పెరిగిందని, డ్రాపౌట్ రేట్లు తగ్గాయని, అభ్యాస ఫలితాలు మెరుగయ్యాయని నీతీ ఆయోగ్ నివేదిక పేర్కొంది. విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్త కాలు, వయోజనులకు ఆరోగ్య బీమా వంటి ఉచితాలు పేదలు మరియు దుర్బల వర్గాల అక్షరాస్యత, ఆరోగ్యం మరియు జీవన నాణ్యతను మెరుగుపరుస్తాయి. ప్రజా పంపిణీ వ్యవస్థ కింద అందించే ఆహార సబ్సిడీల ద్వారా 2011-12లో భారతదేశంలో పేదరిక నిష్పత్తి 7 శాతం తగ్గిందని ప్రపంచ బ్యాంకు అధ్యయనం వెల్లడించింది. రాష్ట్రీయ స్వాస్థ్య బీమా యోజన (ఆర్ఎస్బివై) వంటి ఉచితాలు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు ఎంతో ఊరటనిచ్చిందని నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ సర్వే వెల్లడించింది. సంపద మరియు వనరులను మరింత సమానంగా పునఃపంపిణీ చేయడం ద్వారా ఆదా య అసమానతలు మరియు పేదరికాన్ని తగ్గించవచ్చు. రుణమాఫీలు రైతుల రుణభారాన్ని తగ్గించడంతో పాటు వారి రుణ అర్హతను మెరుగుపరిచాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నివేదిక విశ్లేషించింది.

**నష్టాలు:** ఉచితాలపై ఆధారపడడం వలన లబ్దిదారులలో కష్టించేతత్త్వం లోపించి వారు శాశ్వతంగా పరాన్నజీవులుగా మారే ప్రమాదముంది. స్వయంసమృద్ధి కోసం కృషి చేయడం అటుంచి వారు భవిష్యత్తులో మరిన్ని ఉచితాలను ఆశించవచ్చు. ఉచితాలకు అలవాటు పడిన వారు సంపాదన పట్ల నిర్లిప్తత ప్రదర్శించడంతో పన్నుల రూపేణా సంక్రమించే ఆదాయం క్షీణించడంతో పాటు అధిక ఆదాయం సంపాదించే వారు సైతం ఇతరుల కోసం తాము కష్టించి పనిచేసి ప్రభుత్వాలకు ఎందుకు పన్నులు చెల్లించాలి అని నిరుత్సాహపడనూ వచ్చు. ఉదాహరణకు, రూ.1 కి కిలో బియ్యం లేదా ఉచిత విద్యుత్ పథకాలు లబ్ధిదారులలో బాధ్యతారాహిత్యాన్ని పెంచి వారిలో జవాబుదారీతనాన్ని తగ్గించి వారు పూర్తిగా బాహ్య సహాయంపై ఆధారపడేలా చేస్తాయి. తమిళనాడులో 41 శాతం ఓటర్లు ఉచితాలను ఓటింగ్లో ప్రధానాంశంగా పరిగణించగా 59 శాతం మంది రాష్ట్ర ప్రభుత్వ పనితీరుతో సంతృప్తి చెందారని అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ నిర్వహించిన సర్వేలో తేలింది. ఉచితాలు ప్రజావ్యయం, సబ్సిడీలు, లోటులు, అప్పులు మరియు ద్రవ్యోల్బణాన్ని పెంచడం ద్వారా రాష్ట్రం లేదా దేశం యొక్క ఆర్థిక ఆరోగ్యం మరియు స్థూల ఆర్థిక స్థిరత్వంపై ప్రతికూల పరిణామాలను కలిగిస్తుంది. ఉదాహరణకు, రుణ మాఫీలు, నిరుద్యోగ భత్యాలు, పెన్షన్ వంటి ఉచితాలు ప్రభుత్వ బడ్జెట్ వనరులు మరియు ఆర్థిక క్రమశిక్షణను దెబ్బతీసి ఇతర రంగాలలో పెట్టుబడులను మరియు ప్రభుత్వాల యొక్క తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తాయి. ఉచిత పథకాల అమలు కోసం ప్రాధాన్య రంగాలైన మౌలిక సదుపాయాలు, వ్యవసాయం, పరిశ్రమలు, రోడ్లు, వంతెనలు, నీటిపారుదల వ్యవస్థలు, విద్యుత్ ప్లాంట్లు లాంటి ఉత్పాదక రంగాల నుండి నిధులను మళ్లించడం ద్వారా వనరుల కేటాయింపులలో సమతుల్యత లోపిస్తుంది. ఉచితంగా పంపిణీ చేసే వస్తువులు లేదా సేవలపై నూతన ఆవిష్కరణలు లేదా మెరుగుదల కోసం అందించే ప్రోత్సాహకాలను తగ్గించడంతో వాటి నాణ్యత లోపించడం లేదా కాలం చెల్లిన సాంకేతికత ఉండే అవకాశం ఉంది. సెంటర్ ఫర్ డెవలప్మెంట్ ఆఫ్ అడ్వాన్స్ కంప్యూటింగ్ నివేదిక ప్రకారం, వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే ల్యాప్టాప్ల వంటి ఉచిత వస్తువులు వాడుకలో లేని సాంకేతికత మరియు సాఫ్ట్వేర్ ఉండడంతో ఇది వాటి కార్యాచరణ మరియు పనితీరును పరిమితంచేస్తుందని అభిప్రాయపడింది. ఉచితంగా వస్తున్నాయని నీరు, విద్యుత్, ఇంధనం వంటి సహజ వనరులను ఇచ్ఛానుసారం ఉపయోగించడం మరియు వృధా చేయడంతో అది పర్యావరణానికి ప్రతికూలంగా మారవచ్చు..

**లోపించిన హేతుబద్ధత:** 'మహాలక్ష్మి' పథకం కింద కులంతో సంబంధం లేకుండా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబ పెద్ద అయిన మహిళకు నెలకు రు.2,500 ఆర్థిక సహాయం, రు.500కి గ్యాస్ సిలిండర్ మరియు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ప్రయాణ సదుపాయం లభిస్తుంది. ఈ పథకం ద్వారా అర్హులైన మహిళలు లబ్ది పొందితే ఆశించిన ప్రయోజనం చేకూరినట్లే. కానీ వాస్తవానికి కొందరు మధ్య మరియు ఉన్నతాదాయ వర్గాలకు చెందిన ప్రభుత్వోద్యోగులు, యుజిసి జీతాలు పొందే వారు కూడా ఉచిత బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోవడం విస్మయం కలిగిస్తుంది. గత ప్రభుత్వ హయాంలో దాదాపు దివాళా తీసి, ఎంతో కష్టంగా రోడ్డెక్కిన ఆర్టీసి ఇలాంటి నిర్హేతుకమైన నిర్ణయాలతో ఎంతకాలం నిలదొక్కుకుంటుంది? 'గృహ జ్యోతి' పథకం కింద ఆర్థిక స్థాయితో సంబధం లేకుండా ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ బదులు పకడ్బందీగా కేవలం అల్పాదాయ వర్గాల వారికి పరిమితం చేయడం, పలుకుబడులకు అతీతంగా పారదర్శకంగా 'ఇందిరమ్మ ఇండ్ల' లబ్ధిదారుల ఎంపిక, సాగుచేసే కౌలు రైతులకు ఎకరానికి రూ. 15,000 ఆర్థిక సహాయం, వ్యవసాయ కార్మికులకు ప్రతి సంవత్సరం రూ. 12,000, 'రైతు భరోసా' కింద క్వింటాలుకు వరికి రూ. 500 బోనస్ తో ఋణమాఫీని అర్హులైన చిన్న, సన్నకారు రైతులకు మాత్రమే వర్తింపచేయాలి. చేయూత పథకం కింద చేనేత, బీడీ కార్మికులు, వృద్ధులు మరియు వితంతువులకు అందించే రూ.4000 ఆర్థిక సహాయంతో పాటు 'ఆరోగ్యశ్రీ'లో భాగంగా అందించే వైద్య సహాయంలో కూడా ఎలాంటి అవకతవకలు జరగకుండా అర్హులకు మాత్రమే లబ్ది చేకూరేలా చూడాలి. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, ఆర్థికంగా వెనుకబడిన తరగతులు మరియు మైనారిటీ వర్గాలకు చెందిన పెళ్లికాని బాలికల కుటుంబాలకు అందించే కల్యాణ లక్ష్మి/షాదీ ముబారక్ పథకంలో కూడా పారదర్శకత లోపిస్తోందని, పలుకుబడి, పైరవీలు చేసేవారికి, నాయకుల అండదండలు గలవారు మాత్రమే లబ్ధిపొందుతున్నారన్న అపవాదులు తరచూ వినిపిస్తుంటాయి.

**వృత్తి పనివారి కొరత:** ఉచితాల పుణ్యమాని ఉభయ తెలుగు రాష్ట్రాలలో వృత్తి పనివారి కొరత తీవ్రంగా ఏర్పడుతోంది. ఉచితాలకు అలవాటు పడి తెలుగు రాష్ట్రాల వృత్తి పనివారు క్రమేణా తమ వృత్తులకు దూరమవుతుండడంతో వ్యవసాయ కూలీలతో సహా భవన నిర్మాణ కార్మికులు, ప్లంబర్స్, వడ్రంగులు, ఎలెక్ట్రిషియన్స్, టైల్స్, గ్రానైట్, ఇంటీరియర్ డిజైనింగ్, హెూటల్స్, ఆసుపత్రులు, ఇలా ప్రతి రంగంలో ఎక్కడ చూసినా మనకు ఇతర రాష్ట్రాల పని వారు దర్శనమిస్తున్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే రెండు తెలుగు రాష్ట్రాలు ఇతర రాష్ట్రాల పని వారిపై పూర్తిగా ఆధారపడాల్సి రావడమే కాకుండా వారి డిమాండ్లకు తలొగ్గి అధిక మొత్తంలో డబ్బులు చెల్లించి వారి సేవలు పొందాల్సివస్తుంది.

**మరి ఏమిటి పరిష్కారం? :** పన్ను చెల్లింపుదారుల సొమ్మును ఉచిత పథకాలకు మళ్ళించే ముందు ఆర్థిక కోణాన్ని పరిగణనలోకి తీసుకుని వారిలో వ్యతిరేకత ప్రబలకుండా సంక్షేమం మరియు ఉచితాల మధ్య ఒక స్పష్టమైన విభజన రేఖను గీయాలి. నిర్దిష్ట లక్ష్య సాధన కోసం అందించే సబ్సిడీలు సమర్థనీయమే. రాజకీయ పార్టీలు ఉచితాల కోసం తాము అనుసరించబోయే స్పష్టమైన ఆర్థిక ప్రణాళికలను వాటిని ప్రకటించే ముందే ఓటర్లకు మరియు ఎన్నికల సంఘానికి వెల్లడించాలి. రాజకీయ పార్టీలు ప్రకటించే ఉచితాలను నియంత్రించడానికి, పర్యవేక్షించడానికి మరియు అవసరమైతే పార్టీల రిజిస్ట్రేషన్ను రద్దు చేయడానికి, జరిమానాలు విధించడానికి, మోడల్ ప్రవర్తనా నియమావళిని, ఉచితాలపై కోర్టు ఆదేశాలను ఉల్లంఘించినప్పుడు ధిక్కార చర్య తీసుకోవడానికి సంఘానికి మరిన్ని విశేష అధికారాలు కల్పించాలి. ఉచిత సంస్కృతి వలన ప్రతి రాజకీయ పార్టీ ప్రత్యక్షంగానో లేదా పరోక్షంగానో లబ్ది పొందే అవకాశం ఉండడంతో పార్లమెంటులో దీనిపై చర్చకు అవకాశం లేదు. కనుక న్యాయ వ్యవస్థ జోక్యం అవసరం. ఉచితాల కారణంగా ఆర్థిక వ్యవస్థ మరియు ప్రజాస్వామ్యంపై వాటి ప్రభావాన్ని పరిశీలించి వాటిని నియంత్రించేందుకు నీతి ఆయోగ్, ఆర్థిక కమిషన్, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు ఇతర వాటాదారులు సభ్యులుగా నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు సూచించింది.


దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు తమ స్వీయ ప్రయోజనాలను పక్కన పెట్టి బాధ్యతతో దేశ సమగ్రాభివృద్ధి కోసం తమ సర్వ శక్తులను ఒడ్డాలి. ఇది పేదరికం, అసమానతలను తొలగించి సామాజిక పురోగతికి బాటలు వేసి దీర్ఘకాలంలో సమాజంలోని అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూరుస్తుంది. "ఒక మనిషికి ఒక చేపను ఇవ్వడం ద్వారా అతనికి కేవలం ఒక రోజు ఆహారం మాత్రమే అందివ్వగలము. కానీ ఒక మనిషికి చేపలు పట్టడం నేర్పడం ద్వారా అతనికి జీవితాంతం ఆహారం ఇవ్వగలము" అన్నది ఇందుకు ఒక చక్కని ఉదాహరణ.

## ఫ్లాట్ గా ముగిసిన సూచీలు

### సెన్సెక్స్ 68, నిఫ్టీ 10 పాయింట్లు చొప్పున లాభం

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నేడు ఫ్లాట్ గా ముగిశాయి. కొన్ని దేశాలకు టారిఫ్ ల నుంచి ఊరట కల్పిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంకేతాలు ఇవ్వడంతో దేశీయ సూచీలు ఉదయం భారీ లాభాల్లో ప్రారంభమయ్యాయి. ఇంట్రాడేలో ఆరంభ లాభాలు ఆవిరై నష్టాల్లోకి వెళ్లిన సూచీలు.. చివరికి స్వల్ప లాభాలతో సరిపెట్టుకున్నాయి. ఏడో రోజూ సూచీలు గ్రీన్లో ముగియడం గమనార్హం. ఐటీ షేర్లు రాణించాయి. మిడ్, స్మాల్ క్యాప్ సూచీలు 1 శాతానికి పైగా నష్టాలు ఎదుర్కొన్నాయి.

సెన్సెక్స్ ఉదయం 78,296.28 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 77,984.38) లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 78,741.69 వద్ద గరిష్ఠాన్ని తాకింది. అమ్మకాల ఒత్తిడితో గరిష్ఠాల నుంచి దాదాపు వెయ్యిపాయింట్ల మేర పతనమైన సూచీ.. 77,745.63 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 32.81 పాయింట్ల లాభపడి 78,017.19 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ 10.30 పాయింట్ల లాభంతో 23,668.65 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 16 పైసలు క్షీణించి రూ.85.77గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో అల్ట్రాటెక్ సిమెంట్, ఇన్ఫోసిస్, బజాజ్ ఫిన్సర్వ్, యాక్సిస్ బ్యాంక్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్ షేర్లు లాభపడ్డాయి. జొమాటో, ఇండస్ ఇండ్ బ్యాంక్, అదానీ పోర్ట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, రిలయన్స్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 73.46 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3027 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.



### స్నేహితులతో ఆనందంగా ఉంటున్న

## 45% పట్టణ కుటుంబాలు

### ఎల్జి ఎలక్ట్రానిక్స్ ఇండియా లిమిటెడ్ అధ్యయనం



ప్రపంచ ఆనంద దినోత్సవం సందర్భంగా, నైల్సేన్ క్యూ తో కలసి ఎల్జి ఎలక్ట్రానిక్స్ ఇండియా లిమిటెడ్ ఈ రోజు ఒక కొత్త నివేదికను వెల్లడించింది. పట్టణ భారతీయులను ఏది ఆనందంగా మరియు ఆశావాహకంగా ఉంచుతోంది అని ' లైఫ్ ఈజ్ గుడ్ సర్వే' శీర్షిక గల నివేదిక తెలియచేసింది. భారతదేశంలో ఎనిమిది ప్రధానమైన పట్టణాలలో 1313 మంది పై ఈ అధ్యయనం జరిగింది. ఇది వ్యక్తిగత సంబంధాలు, విజయాలు మరియు ఆనందాల మధ్య శక్తివంతమైన సహ సంబంధం ఉందని వెల్లడించింది.

స్నేహితులు మరియు కుటుంబంతో గడిపిన నాణ్యమైన కాలంతో 'లైఫ్ ఈజ్ గుడ్' క్షణాలను 54% పట్టణ భారతీయులు సంబంధాన్ని కలిగి ఉండగా, 45% మంది ప్రత్యేకంగా 'లైఫ్ ఈజ్ గుడ్' విషయంతో కుటుంబ బంధంతో అనుసంధానం చేసారు.కేరీర్ మరియు వ్యక్తిగత అభివృద్ధి: వృత్తిపరమైన విజయానికి ఈ అధ్యయనం శక్తివంతమైన ప్రాధాన్యతనిచ్చింది. కెరీర్ లో విజయం సాధించడం మరియు గుర్తింపుతో ఒక మంచి జీవితంతో 49% మంది సంబంధం కలిగి ఉన్నారు. ఉద్యోగాలు చేసే ప్రొఫెషనల్స్ లో, పని-జీవితం సమతుల్యతను సాధించడంలో 64% మంది ఆనందాన్ని కనుగొన్నారు.ఆరోగ్యం మరియు సంక్షేమం: మంచి ఆరోగ్యం మరియు సంక్షేమాలు ఆనందాన్ని కలిగించడంలో కీలకమైన అంశాలని 54% మంది జవాబు ఇచ్చారు, పట్టణ భారతీయులలో ఆరోగ్యం పై పెరుగుతున్న ప్రాధాన్యతను ఇది సూచిస్తోంది." లైఫ్ ఈజ్ గుడ్' పరిశోధనా అధ్యయనాన్ని సమర్పించడానికి %+% ఎలక్ట్రానిక్స్ గర్విస్తోంది. ఈ కార్యక్రమం మా వినియోగదారులను అర్థం చేసుకోవడానికి మా యొక్క నిబద్ధతను సూచిస్తోంది. లైఫ్ ఈజ్ గుడ్ అధ్యయనం కనుగొన్న విషయాలు అవేవి ఆరోగ్యవంతమైన జీవితానికి తోడ్పాటును అందించే అంశాల్లోకి విలువైన అభిప్రాయాలను కేటాయిస్తుంది. మా వినియోగదారుల కోసం అర్థవంతమైన అనుభవాలను అందచేయడాన్ని కొనసాగించడానికి ఈ అభిప్రాయాలు మాకు ఒక ప్రణాళికగా పని చేస్తాయి" అని హాంగ్ జు జియాన్, మేనేజింగ్ డైరెక్టర్ %- ౫+% ఎలక్ట్రానిక్స్ ఇండియా లిమిటెడ్ అన్నారు.ఢిల్లీ, ముంబయి, చెన్నై, కోల్ కత్తా, కొచ్చి, కోయంబత్తూరు, ఛండీఘర్, సూరత్, పాట్నాలలో "లైఫ్ ఈజ్ గుడ్ స్టడీ" నిర్వహించబడింది, పని చేసే ప్రొఫెషనల్స్, విద్యార్థులు, జెన్యూహికులు మరియు గృహిణులు సహా వివిధ జన సమూహాలలో ఈ అధ్యయనం జరిగింది.

## అవాంటెల్ ఎం టెక్ ప్రోగ్రామ్




హైదరాబాద్ : ఉపగ్రహ కమ్యూనికేషన్లు, రక్షణ సాంకేతికతలలో ప్రముఖ సంస్థ , అవాంటెల్ లిమిటెడ్, 'మేక్ ఇన్ ఇండియా' మరియు 'స్కిల్ ఇండియా' కార్యక్రమాల పట్ల తమ నిబద్ధతలో భాగంగా, సిగ్నల్ ప్రాసెసింగ్ , కమ్యూనికేషన్ సిస్టమ్స్ రెండిట్ ఎంటెక్ ప్రోగ్రామ్ను ప్రవేశపెట్టడానికి ఆంధ్ర విశ్వవిద్యాలయం, గీతం విశ్వవిద్యాలయం మరియు వెలగపూడి రామకృష్ణ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఊహికఆమోదించబడిన కోర్సు జూన్ 2025లో ప్రారంభమవుతుంది. ప్రతి సంవత్సరం విద్యార్థులు గేట్ ద్వారా నమోదు చేయబడతారు. రెండేళ్ల ఎంటెక్ ప్రోగ్రామ్లో నాలుగు సెమిస్టర్లు ఉంటాయిటీ మొదటి రెండు సెమిస్టర్లలో, విద్యార్థులు తమ విశ్వవిద్యాలయాలలో కోర్ సైద్ధాంతిక నేపథ్యాలపై దృష్టి సారించి తరగతి గది అభ్యాసాన్ని కలిగి ఉంటారు. 3వ మరియు 4వ సెమిస్టర్లలో, విద్యార్థులు అవాంటెల్ తో పూర్తి సంవత్సరం ఇంటర్న్షిప్ అవకాశాన్ని పొందుతారు.విద్యార్థులకు ఆర్థికంగా మద్దతు ఇవ్వడంలో భాగంగా ఈ ప్రోగ్రామ్ ఆర్థిక ప్రోత్సాహకం మరియు కెరీర్ పురోగతి ప్రణాళిక కూడా ఉంది, ఇంటర్న్లకు నెలవారీ రూ. 25,000 స్టైపెండ్ను అందిస్తారు . కోర్సు విజయవంతంగా పూర్తయిన తర్వాత, గ్రాడ్యుయేట్లు అవాంటెల్ లో రూ. 9,00,000 వార్షిక సీటీసీ తో ఉద్యోగం పొందుతారు. ఈ కార్యక్రమం పట్ల అవాంటెల్ లిమిటెడ్ %౬% ఐమెడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ సిద్ధార్థ అబ్బూరి మాట్లాడుతూ, "అవాంటెల్ వద్ద , టెక్నాలజీ భవిష్యత్తు మనం నేడు తీర్చిదిద్దుతున్న ప్రతిభపై ఆధారపడి ఉంటుందని నమ్ముతున్నాము. పరిశ్రమ అనుభవం, నిపుణుల మార్గదర్శకత్వం ద్వారా, కమ్యూనికేషన్ మరియు సిగ్నల్ ప్రాసెసింగ్లో అర్థవంతమైన పురోగతిని సాధించడానికి మేము విద్యార్థులను తీర్చిదిద్దుతున్నాము . విద్య మరియు పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించడం తమ లక్ష్యం" అని అన్నారు.

## టోటల్ ఎన్విరాన్మెంట్లో హెచ్.డి.ఎఫ్.సి. క్యాపిటల్ పెట్టుబడి

హెచ్.డి.ఎఫ్.సి. గ్రూప్ వారి రియల్ ఎస్టేట్ ప్రైవేట్ ఈక్విటీ విభాగం అయిన హెచ్.డి.ఎఫ్.సి. క్యాపిటల్, బెంగళూరులో అధిక-నాణ్యత గృహాల అభివృద్ధి కోసం ₹1,300 కోట్ల వేదికను ఏర్పాటు చేయడానికి దక్షిణ భారతదేశంలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్లలో ఒకటైన టోటల్ ఎన్విరాన్మెంట్తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ లావాదేవీపై వ్యాఖ్యానిస్తూ, హెచ్.డి.ఎఫ్.సి. క్యాపిటల్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు సి.ఇ.ఓ., విపుల్ రూంగ్టా మాట్లాడుతూ, "హెచ్.డి.ఎఫ్.సి. క్యాపిటల్ విశ్వసనీయ రియల్ ఎస్టేట్ డెవలపర్లతో మా భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి కట్టుబడి ఉంది. టోటల్ ఎన్విరాన్మెంట్లో మా సహకారం భారతదేశంలో మధ్య-ఆదాయ మరియు ఉన్నత-మధ్య-ఆదాయ గృహాలకు స్థిరమైన, అధిక-నాణ్యత గల గృహాల కోసం గణనీయమైన డిమాండ్ను పరిష్కరించడంలో సహాయపడుతుంది" అని అన్నారు.



టోటల్ ఎన్విరాన్మెంట్ వ్యవస్థాపకుడు కమల్ సాగర్ ఈ సహకారంపై తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ, "హెచ్.డి.ఎఫ్.సి. క్యాపిటల్తో మా దీర్ఘకాలిక భాగస్వామ్యాన్ని నిర్మించుకోవడానికి మరియు మరింతగా బలోపేతం చేయడానికి మేము సంతోషిస్తున్నాము. ఈ పెట్టుబడి పెద్ద, శక్తివంతమైన నివాస సంఘాలకు నిధులు సమకూర్చడానికి మరియు అభివృద్ధి చేయడానికి దీర్ఘకాలిక మరియు సౌకర్యవంతమైన మూలధనాన్ని అందిస్తుంది మరియు వాటిని వేగంగా అందించడంలో సహాయపడటానికి మా కొనసాగుతున్న కొన్ని ప్రాజెక్టులలో పెట్టుబడిని కూడా కలిగి ఉంటుంది. సంరక్షణ మరియు చేతిపనుల ద్వారా మా ఉత్పత్తులు మరియు సేవలను నిరంతరం మెరుగుపరచాలనే మా లక్ష్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి ఈ సహకారం సహాయపడుతుంది" అని అన్నారు.

## మెన్ ఆఫ్ ప్లాటినమ్ జ్యూవెలరీ ఆవిష్కరణ

హైదరాబాద్, : ఐపీఎల్ సీజన్ ఉత్సాహంతో, తలా మరోసారి ఎల్లో జెర్సీ వేసుకుని ముందుకొచ్చాడు. ధోనీ అభిమానులకు ఇది కేవలం క్రికెట్ కాదు.. విశ్వాసపు పునాదుల మీద నిర్మించిన తిరుగులేని బంధం. ఇది ఎప్పటికీ నిలిచిపోతుంది. ఈ సీజన్లో ధోనీ అభిమానుల కోసం ప్రత్యేకంగా మెన్ ఆఫ్ ప్లాటినమ్ %౩% ఎంఎస్ ధోనీ సిగ్నేచర్ ఎడిషన్ ఆవిష్కరించారు. కేవలం ఆభరణాల కంటే, అభిమానులు తమ విధేయతను ధరించడానికి, ధోనీ వారసత్వాన్ని జరుపుకోవడానికి వారు ఎక్కడికి వెళ్లినా అతని సాటిలేని స్ఫూర్తిని తీసుకువెళ్ళడానికి ఇది ఒక మార్గం. 95% ప్లాటినంతో రూపొందించిన ప్రతి ఆభరణాన్ని శుద్ధమైన, బోల్డ్ లైన్లు, మినిమలిస్ట్ సౌందర్యంతో నిర్మించారు. అన్నింటిలో ధోని సంతకం చెక్కారు. ఇది బోల్డ్ బ్రాస్ లెట్ అయినా, సొగసైన గొలుసు అయినా, స్టేట్ మెంట్ రింగ్ అయినా, ప్రతి డిజైన్ దాని కాలాతీత ఆకర్షణతో అధునాతనతను పునర్నిర్వచిస్తుంది. ఈ ఐపీఎల్ సీజన్ లో, మీరు ఎక్కడికి వెళ్లినా ధోని లెజెండరీ స్ఫూర్తిని తీసుకువెళ్ళే ప్లాటినం ఆభరణాలతో మీ గేమ్ దే లుక్ లో ముందు వరుసలో ఉంటారు. ఈ కలెక్షన్ గురించి ఎంఎస్ ధోనీ మాట్లాడుతూ, "నా క్రికెట్ ప్రయాణంలో ప్రతి సవాలు, విజయం, పాఠం నన్నిలా రూపొందించాయి. జీవితంలో, మైదానంలో నాకు మార్గనిర్దేశం చేసే విలువలను ఇవి పెంపొందించాయి. ప్లాటినం చాలా అరుదైన, ప్రతి సవాలును అధిగమించడానికి అవసరమైన మనస్తత్వంతో రూపొందించింది. నా దృష్టిలో ప్లాటినం ఆభరణాలు ధరించడం ఒకరి నిదర్శనం. అదే మెన్ ఆఫ్ ప్లాటినమ్ తో భాగస్వామ్యానికి ప్రత్యేకత. ఈ కలెక్షన్ లోని ప్రతి భాగం క్షణిక పోకడలకు అతీతంగా ఉంటుంది. ఇది కాలాతీతం. పట్టుదల, స్వీయ వ్యక్తీకరణ, ముందుకు సాగాలనే తపన" అన్నాడు.



## వ్యాపారులకు సాధికారత కల్పించడమే లక్ష్యం


### సేమ్ డే డెలివరీ సేవలను ఆవిష్కరించిన షిప్ రాకెట్

హైదరాబాద్: భారత్లో దిగ్గజ ఈ-కామర్స్ ఎనేబుల్మెంట్ ప్లాట్ఫామ్ షిప్రాకెట్, హైదరాబాద్లో సేమ్ డే డెలివరీ (ఎస్డీడీ) సేవలను ఆవిష్కరించింది. భారత్లోని ప్రతి విక్రేతకు ఎంటర్ప్రైజ్ స్థాయి, వేగవంతమైన డెలివరీ సేవలను అందుబాటులోకి తెచ్చింది. సాంప్రదాయంగా వేగవంతమైన డెలివరీ అనేది కేవలం దిగ్గజ ఈ-కామర్స్ బ్రాండ్లకు మాత్రమే అందుబాటులో ఉండేది. కానీ హై-స్పీడ్ డెలివరీని అందరికీ అందుబాటులో తేవడం ద్వారా షిప్రాకెట్ ఈ పరిస్థితిని మారుస్తోంది. ఎంఎస్ఎంఈలు కూడా వేగవంతంగా డెలివరీలు ఆఫర్ చేసేలా, మరింత పోటీపడే విధంగా ఉండటంలో తోడ్పడుతోంది. ఢిల్లీ ఎన్సీఆర్, ముంబై, బెంగళూరు, కోల్కతాలో ఈ సర్వీస్ ఇప్పటికే అందుబాటులో ఉంది. ఈ-కామర్స్ వినియోగదారులు వేగానికి ప్రాధాన్యమిస్తున్న నేపథ్యంలో వేగంగా డెలివరీలు అందించగలిగే వ్యాపారాలే మరింత అధిక స్థాయిలో కస్టమర్ల, కస్టమర్లను అట్టే పెట్టుకోగలిగే సామర్థ్యాలు పొందగలుగుతున్నారు. మార్కెట్ డేటా ఫోర్కాస్ట్ నివేదిక ప్రకారం భారత్లో సేమ్ డే డెలివరీ మార్కెట్ 23.6 శాతం వార్షిక వృద్ధితో (సీఏజీఆర్) 2028 నాటికి 10 బిలియన్ డాలర్ల స్థాయిని అధిగమిస్తుందనే అంచనాలు ఉన్నాయి. విక్రేతలకు విస్తృత స్థాయిలో క్విక్ కామర్స్ సామర్థ్యాలను అందించేలా అధునాతన టెక్-ఆధారిత ప్లాట్ఫాం మరియు వ్యూహాత్మక కొరియర్ భాగస్వామ్యాలతో షిప్రాకెట్ ఈ పరివర్తనకు సారథ్యం వహిస్తోంది. సగటున రూ. 1,850 ఆర్డరు విలువతో ఈ-కామర్స్ హబ్గా హైదరాబాద్ మార్కెట్కు గణనీయ సామర్థ్యాలు ఉన్నాయి. బ్యూటీ %౬% గ్రూమింగ్, దుస్తులు యాక్సెసరీలు, పుస్తకాలు నగరంలో అత్యధికంగా అమ్ముడయ్యే టాప్ 3 కేటగిరీలుగా ఉన్నాయి. షిప్రాకెట్ ప్రవేశపెట్టిన సేమ్ డే డెలివరీ అనేది ఇప్పటికే గేమ్ చేంజర్గా మారింది. తమ వ్యాపార వృద్ధి కోసం మామాఎర్త్ బ్రాండ్ దీన్ని వినియోగించుకుంటున్నాయి. కస్టమర్లకు సంతృప్తి కలిగించడంలో, రిపీట్ కొనుగోళ్లకు అలాగే వ్యాపార విస్తరణకు దోహదపడటంలో హైదరాబాద్లోని విక్రేతలకు ఎస్డీడీ అనేది ఒక శక్తిమంతమైన సాధనం కాగలదు. "భారతదేశవ్యాప్తంగా వ్యాపారవర్గాల వృద్ధికి సంబంధించి విశ్వసనీయమైన భాగస్వామిగా నిల్చేందుకు షిప్రాకెట్ కట్టుబడి ఉంది. సేమ్ డే డెలివరీ సేవలను అందించడం ద్వారా కస్టమర్లకు సంతృప్తికరమైన సేవలు అందించేందుకు, రిపీట్ బిజినెస్ పొందేందుకు ఉపయోగపడే సాధనాలను ఎంఎస్ఎంఈలకు అందిస్తున్నాం. తద్వారా పరిశ్రమలోనే అత్యుత్తమమైన వారితో పోటీపడేందుకు ఎంఎస్ఎంఈలకు తోడ్పాటు అందిస్తున్నాం. వేగం అనేది ప్రస్తుతం ఒక విలాసవంతమైన సర్వీసు కాదు- ఇదొక తప్పనిసరైన అవసరంగా మారింది. చిన్న, పెద్ద స్థాయితో సంబంధం లేకుండా ప్రతి విక్రేతకు అత్యుత్తమ సొల్యూషన్స్ అందుబాటులో ఉండేలా చూసేందుకు కృషి చేస్తున్నాం" అని షిప్రాకెట్ ఎండీ సీఈవో సాహిల్ గోయెల్ తెలిపారు. "వినూత్న డిజిటల్ పరివర్తనలో మా వంతు పాత్ర పోషిస్తున్నా భారతదేశంలోని ప్రతి విక్రేతకు ఈ-కామర్స్ టెక్నాలజీని అందుబాటులోకి తేవాలనే మా లక్ష్య సాకారం దిశగా ఇదొక కీలక ముందడుగు కాగలదు" అని ఆయన పేర్కొన్నారు.




## జాన్సన్ అండ్ జాన్సన్ నుంచి కొత్త ఇంట్రాక్యులర్ లెన్స్

ప్రెస్బియోపియా ఉన్న వ్యక్తుల కోసం, కంటి ఆరోగ్య భద్రతలో గ్లోబల్ లీడర్ జాన్సన్ అండ్ జాన్సన్ వి, తన టెక్నిస్ ప్యూర్ సీ స్వచ్ఛమైన రిఫ్రాక్టివ్ ఇంట్రాక్యులర్ లెన్స్ ఇప్పుడు భారతదేశంలో అందుబాటులో ఉందని ప్రకటించింది. టెక్నిస్ ప్యూర్ సీ ఐఓఎల్ స్వచ్ఛమైన రిఫ్రా క్టివ్ డిజైన్ను కలిగి ఉంది, దీనిని అంతరాయం లేకుండా, అధిక-నాణ్యత తో కలిగిన చూపుని, అధిక అత్యుత్తమ-కేటగిరీ కాంట్రాస్ట్ మరియు తక్కువ కాంతి పనితీరుతో, మోనోఫోకల్ %౬ా%తో పోల్చవచ్చు. 1-5"కటరాక్ట్ సర్జరీ అనేది ప్రతి సంవత్సరం 28 మిలియన్ల ప్రక్రియలతో ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే అత్యంత సాధారణ సర్జరీ. అయితే కేవలం 10-15% మంది రోగులు మాత్రమే అస్టిగ్మాటిజం లేదా మరియు ప్రెస్బియోపియాలిని సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేకంగా రూపొందించిన అధునాతన ఆప్టికల్ లను పొందుతున్నారు," అని జాన్సన్ అండ్ జాన్సన్ సర్జికల్ విజన్ ఇండియా సౌత్ ఏషియా, కంట్రీ మేనేజర్, బర్జిన్ షహానా అన్నారు, "టెక్నిస్ ప్యూర్ సీ ఐఓఎల్ ప్రారంభించడం మాకు గర్వకారణం, ఇది సర్జన్లకు మరియు భారతదేశంలో వేగంగా పెరుగుతున్న రోగులకు %౬ా% స్పష్టమైన చూపు మరియు తగ్గిన దృశ్య లక్షణాలను మిళితం చేసే ప్రీమియం ఆప్షన్ను అందిస్తోంది.' 'ఎడ్జినిండు' యాంటాన్ ను ఎంచుకునేటప్పుడు, సర్జన్లు మరియు రోగులు అనేక అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. ఉదాహరణకు, కళ్లద్దాలు లేకుండా అన్ని దూరాలకు స్పష్టమైన దృష్టిని అందించే లెన్స్, గ్లేర్స్ మరియు హాలోస్ను తొలగించలేకపోవచ్చు. టెక్నిస్ ప్యూర్ సీ లెన్స్ యొక్క స్వచ్ఛమైన రిఫ్రాక్టివ్ డిజైన్ ఈ సమస్యలను పరిష్కరిస్తుంది మరియు అందువల్ల రోగులు మరియు సర్జన్లు ఇద్దరికీ అన్ని ఫలితాలను మెరుగుపరుస్తుంది.




## ఖమ్మంలో కఫే బ్రాండ్ స్టోర్

### ప్రారంభించిన మంత్రి తుమ్మల



ప్రీమియం మాడ్యులర్ కిచెన్ సొల్యూషన్స్లో అగ్రగామిగా ఉన్న కఫే ఇండియా, బ్రాండ్ స్టోర్ను ఖమ్మంలో ఆవిష్కరించింది. దీనిని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరంభించారు. "హైదరాబాద్లో మా తలుపులు తెరిచేందుకు మేము సంతోషిస్తున్నాము, ఇది ఇంటి డిజైన్లో సంప్రదాయం మరియు ఆవిష్కరణలు రెండింటికీ విలువనిస్తుంది" అని కఫే ఇండియా కూ నళిన్ కుమార్ అన్నారు. " కఫేలో, మేము రోజువారీ జీవితాన్ని మెరుగుపరిచే, వంటను మరింత ఆనందదాయకంగా మరియు సమర్థవంతంగా చేసే అధిక-నాణ్యత వంటగది పరిష్కారాలను అంది ంచడానికి కట్టుబడి ఉన్నాము. మా స్టోర్ ఆధునికమైన, విశ్వసనీయమైన మరియు అందంగా రూపొందించిన వంటశాలలను ఈ ప్రాంతంలోని మా కస్టమర్లకు చేరువ చేయడంలో మా అంకితభావానికి ప్రతిబింబం. అన్నారు., స్టోర్ యొక్క కాంపాక్ట్ ఇంకా ఆధునిక లేఅవుట్ నగరంలో నివసించే ప్రజల అవసరాలను తీర్చడంలో %ఖాళీ% యొక్క ప్రాధాన్యతను ప్రతిబింబిస్తుంది, ఇది పరిమిత స్థలంలో కూడా స్టైలిష్, ఫంక్షనల్ కిచెన్లను రూపొందించడం గతంలో కంటే సులభం చేస్తుంది. హైదరాబాద్లోని కస్టమర్లు ఇప్పుడు కఫేఅంతర్నిర్మిత ఓవెన్లు, హాబ్లు, చిమ్నీలు మరియు మాడ్యులర్ కిచెన్ ఉపకరణాల శ్రేణిని అన్వేషించవచ్చు, ఇవి సౌందర్యం మరియు అధిక పనితీరు రెండింటికీ ప్రాధాన్యతనిస్తూ రూపొందించబడ్డాయి.

### రోజుకు ఒక గుప్పెడు

## కాలిఫోర్నియా బాదం పప్పులు



అమరావతి : కాలిఫోర్నియాలోని బాదం పప్పు బోర్డు నేడు విజయవాడ హోటల్లో "రోజుకు ఒక గుప్పెడు బాదం పప్పులు: నేటి వేగవంతమైన జీవనశైలిలో ఆరోగ్యానికి తోడ్పడటానికి సహజ విధానం" అనే శీర్షికతో విశిష్ట పరిజ్ఞానం తో కూడిన సెషన్ను నిర్వహించింది. ఈ సెషన్లో న్యూట్రిషన్ %౬% వెల్నెస్ కన్సల్టెంట్ , షీలా కృష్ణ స్వామి బి ప్రముఖ భారతీయ మోడల్ , అందాల పోటీ టైటిల్ విజేత మరియు వ్యవస్థాపకురాలు ప్రజ్ఞ అయ్యగారి సహా గౌరవనీయమైన ప్యానెలిస్టులు పాల్గొన్నారు. వారు బుద్ధిపూర్వక ఆహార ఎంపికలు, సమతుల్య ఆహారాన్ని నిర్వహించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. చర్చ సందర్భంగా, భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన కాలిఫోర్నియా బాదం పప్పులను రోజువారీ ఆహారంలో చేర్చడం, నేటి వేగవంతమైన జీవితంలో మొత్తం ఆరోగ్యానికి ఎలా తోడ్పడుతుందో ప్యానెలిస్టులు వెల్లడించారు. ఈ సెషన్ను ఆర్ జె సౌజన్య సంధానకర్త గా వ్యవహరించారు.

నేటి వేగవంతమైన ప్రపంచంలో, సమతుల్య, ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం చాలా కష్టంగా మారింది, దీనివల్ల మధుమేహం, గుండె జబ్బులు , ఊబకాయం వంటి జీవనశైలి వ్యాధులు పెరుగుతున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (%జిూ%) అంచనా ప్రకారం, ఈ జీవనశైలి వ్యాధులు భారతదేశంలో ఏటా అన్ని మరణాలలో సగానికి పైగా మరణాలకు బలిగొంటున్నాయి , దీర్ఘకాలిక అనారోగ్యాలు 2030 నాటికి దేశానికి %౬%6 ట్రిలియన్ల నష్టం కలిగిస్తాయని అంచనా. ఈ ఆరోగ్య సంక్షోభానికి పేలవమైన ఆహార ఎంపికలు ప్రధాన కారణం.

ఈ చర్చ సందర్భంగా, అనుభవజ్ఞురాలైన పోషకాహార నిపుణురాలు సమతుల్య ఆహారాన్ని నిర్వహించడం మరియు సరైన ఆరోగ్యం కోసం బాదం వంటి సహజ ఆహారాలను చేర్చడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. డ్రై ఫ్రూట్స్లో రారాజు అయిన కాలిఫోర్నియా బాదంలు ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, మెగ్నీషియం, కాల్షియం, డైటరీ ఫైబర్ మరియు జింక్ వంటి 15 ముఖ్యమైన పోషకాలతో సమృద్ధిగా ఉన్నాయని, రక్తంలో చక్కెర నియంత్రణ, బరువు నిర్వహణ, రోగనిరోధక శక్తిని పెంచడం , చెడు మరియు మొత్తం కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడం వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయని ఆమె వెల్లడించారు.

## ప్రపంచస్థాయిలో హెచ్ఆర్వి గ్లోబల్ లైఫ్

ఫార్మాస్యూటికల్ లైఫ్ సైన్సెస్ పరిశ్రమకు సృజనాత్మక పరిష్కారాలు అందించడంలో సార్వత్రికస్థానంలోవున్న హెచ్ఆర్వి గ్లోబల్ లైఫ్ సైన్సెస్, ప్రపంచస్థాయి బయో/ఫార్మాస్యూటికల్ వాల్యూ చెయిన్ కి ప్రముఖ కార్యక్రమం అయిన డిసిఎటి వీక్ 2025లో పాల్గొంది. న్యూయార్క్ లో జరిగిన ఈ కార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా వున్న పరిశ్రమ సారథుల్ని, ఆవిష్కర్తలని, నిర్ణయకర్తలని ఒక చోటికి చేర్చి, ప్రస్తుత కొత్తగా వస్తున్న రీతుల్ని చర్చించేందుకు, వ్యూహాత్మక భాగస్వామ్యాలు ఏర్పరుచుకునేందుకు, ఫార్మాస్యూటికల్ అభివృద్ధి, తయారీ రంగాల్లో మరింత మెరుగుదలల్ని సాధించేందుకు అవకాశం కల్పించింది. డిసిఎటి వీక్ 2025లో పాల్గొనడం వల్ల, హెచ్ఆర్వి గ్లోబల్ లైఫ్ సైన్సెస్ కి కొత్త వ్యాపార అవకాశాలని అన్వేషించేందుకు, యుఎస్ పరిశ్రమ ప్రభావశాలురుతో కొత్త భాగస్వామ్యాలు ఏర్పరుచుకునేందుకు వీలుకల్పించింది. వర్ధమాన ఫార్మా విభాగంలో సార్వత్రికస్థానంలో వున్నవాటిల్లో ఒకటైన ఈ కంపెనీ, ఫార్మాస్యూటికల్ తయారీ, పంపిణీల్లో సృజనాత్మక వైఖరి ద్వారా పరిశ్రమలో సరికొత్త ప్రమాణాన్ని నెలకొల్పుతోంది. ప్రస్తుత సంవత్సరంలో ఈ కంపెనీ యుఎస్, యూరోపియన్ మార్కెట్లలో 25 ఉత్పత్తుల్ని ప్రవేశపెట్టనుంది. భారతీయ ఫార్మాస్యూటికల్ పరిశ్రమ, ప్రస్తుతం 55 బిలియన్ అమెరికన్ డాలర్ల విలువచేస్తుంది, రాబోయే ఆరు సంవత్సరాల్లో ఇది 2.2 నుంచి 2.4 రెట్లు పెరిగి, 2030 నాటికి 120 బిలియన్ల నుంచి 130 బిలియన్ అమెరికన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. హరి కిరణ్ చెరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్, హెచ్ఆర్వి గ్లోబల్ లైఫ్ సైన్సెస్, మాట్లాడుతూ "పరిశ్రమ సారథులతో అనుసంధానమయ్యేందుకు, విలువైన అంతర్దృష్టిని ఇచ్చిపుచ్చుకునేందుకు, మా ప్రపంచ భాగస్వామ్యాలని పటిష్ఠం చేసుకునేందుకు హెచ్ఆర్వి గ్లోబల్ లైఫ్ సైన్సెస్ కు డిసిఎటి వీక్ 2025 ఒక అపూర్వమైన వేదిక కల్పించింది. కొత్త భాగస్వామ్య అవకాశాల్ని మేం గుర్తించేందుకు, విస్తరణలని ముందుకు తీసుకెళ్లేందుకు, ప్రపంచ మార్కెట్ విస్తరించేందుకు, అంతర్జాతీయ ఫార్మాస్యూటికల్ లాండ్స్కేప్ లో ప్రధాన శక్తిగా భారతదేశం తన స్థానాన్ని పదిలపరుచుకోడానికి ఇది దోహదం చేస్తాయి" అన్నారు.



# పీఎం-కిసాన్.. అనర్హుల నుంచి రూ.416 కోట్లు రికవరీ

## కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకంలో అనర్హుల ఏరివేతకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇప్పటి వరకు అనర్హుల నుంచి రూ.416 కోట్లు రికవరీ చేసినట్లు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడించారు. లోక్‌సభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.పీఎం కిసాన్ పథకం ద్వారా అర్హులైన రైతులకు ఏడాదికి రూ.6వేలను మూడు విడతల్లో కేంద్ర ప్రభుత్వం అందిస్తోంది. 2019లో ప్రారంభమైన ఈ పథకం ద్వారా ఇప్పటివరకు 19 విడతల్లో రూ.3.68లక్షల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. అయితే, ఈ పథకం ప్రారంభంలో స్వీయ ధ్రువీకరణ ఆధారంగా లబ్ధిదారుల పేర్ల నమోదుకు అనుమతించారు. ఇప్పటికే 100శాతం ఆధార్ సీడింగ్ పూర్తైందని.. ఆధార్, ఆదాయపన్ను శాఖ, ఆర్థిక మంత్రిత్వశాఖల వద్ద ఉన్న సమాచారంతో అనర్హులను ఏరివేసే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు.

ఈ క్రమంలో ఐటీ చెల్లింపుదారులు, ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, చట్టబద్ధ పదవుల్లో ఉన్నవారు దీనికింద లబ్ధిపొందితే వారి నుంచి రికవరీ చేయాలని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్రం సూచించింది. ఇదిలాఉంటే, ఈ పథకం ద్వారా లబ్ధిపొందే రైతుల కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, పీఎం-కిసాన్ ఆన్‌లైన్ పోర్టల్లో స్వయంగా రిజిస్టర్ చేసుకోవచ్చని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి చౌహాన్ వెల్లడించారు.



# క్షయపై పోరు తీవ్రతరం

- టీబీ ముక్త్ భారత్ అభియాన్ క్షయ రహిత భారత్ కు 100 రోజుల ప్రచారం
- క్షయ రహిత మే భారత్ కు బలమైన పునాది
- ప్రచారం ముగింపు సందర్భంగా ఎక్స్లో షేర్ చేసిన ప్రధానమంత్రి మోడీ
- 12.97 కోట్ల మంది ప్రజలను పరీక్షించినట్లు ప్రకటించిన ఆరోగ్య మంత్రి నడ్డా



"న్యూఢిల్లీ:టిబి కి వ్యతిరేకంగా భారతదేశం యొక్క పోరాటం అద్భుతమైన పురోగతిని సాధిస్తోందని ప్రధాని మోడీ అన్నారు. డిసెంబర్ 7న ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రారంభించిన 100 రోజుల ప్రచారం మార్చి 24న ముగిసిన సందర్భంగా టిబి -రహిత భారతదేశం కోసం బలమైన పునాదిని నెలకొల్పడమే అక్షంగా 100-రోజుల ఇంటెన్సిఫైడ్ టి బి ముక్త్ భారత్ అభియాన్పై కేంద్ర ఆరోగ్య మంత్రి నడ్డా అందించిన కీలక అంతర్దృష్టులను పంచుకున్న ప్రధాని టిబి కేసుల గుర్తింపును వేగవంతం చేయడం, మరణాలను తగ్గించడం మరియు కొత్త కేసులను నివారించే లక్ష్యంతో 33 రాష్ట్రాలు/యూటీలలో 455 అధిక ప్రాధాన్యత కలిగిన జిల్లాలను ఈ ప్రచారం లక్ష్యంగా చేసుకుందని వివరించారు.ఈ "ప్రచారం దేశంలోని ప్రతి మూలకు చేరుకుంది, హాని కలిగించే జనాభాకు చెందిన 12.97 కోట్ల మంది ప్రజలను పరీక్షించింది" అని నడ్డా కథనంలో తెలిపారు. తీవ్రతరం చేసిన ప్రచారం "7.19 లక్షల టిబి రోగుల నోటిఫికేషన్ను ప్రారంభించిందని, వారిలో 2.85 లక్షల కేసులు లక్షణరహితంగా ఉన్నాయని" ఆయన తెలిపారు. 100-రోజుల టిబి -ముక్త్ భారత్ అభియాన్కు మద్దతుగా 13.46 లక్షలకు పైగా నిక్షయ్ శిబిరాలు జరిగాయి. 30,000 మందికి పైగా ఎన్నికైన ప్రతినిధులు, కార్పొరేట్ భాగస్వాములు మరియు సాధారణ పౌరులు కూడా ప్రచారంలో చేరారని నడ్డా చెప్పారు.అంతేకాకుండా, "జైళ్లు, గనులు, టీ తోటలు, నిర్మాణ స్థలాలు మరియు పని ప్రదేశాలు వంటి సమ్మేళనాల సెట్టింగ్‌లలో 4.17 లక్షల మందికి పైగా బలహీన జనాభాను పరీక్షించడం మరియు పరీక్షించడం జరిగింది" అని కేంద్ర మంత్రి చెప్పారు.జన్ భాగీదారిని ఉటంకిస్తూ, "ప్రచార కాలంలో విశ్వాస ఆధారిత నాయకులు మరియు సమాజ ప్రభావశీలులు పాల్గొన్న పండుగల సమయంలో 21,000 కంటే ఎక్కువ టిబి అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి" అని అన్నారు.

"కేవలం 100 రోజుల్లో, 1,05,181 కొత్త ని-క్షయ్ మిత్రలు నమోదు చేసుకున్నారు," ఇక్కడ వ్యక్తులు మరియు సంస్థలు %టీబీ- ప్రభావిత కుటుంబాలకు పోషకాహార సహాయాన్ని అందించాయి.ప్రచారాన్ని "ప్రారంభం మాత్రమే" అని పిలుస్తూ, పౌరులందరికీ సమానమైన "అధునాతన డయాగ్నస్టిక్స్, నాణ్యమైన చికిత్స మరియు తిరుగులేని కమ్యూనిటీ మద్దతు" పొందేలా దేశం "ఈ ప్రయత్నాలను దేశవ్యాప్తంగా విస్తరిం చేస్తుంది" అని నడ్డా అన్నారు. "క్షయపై భారత్ పోరాటం విశేష పురోగతిని నమోదు చేస్తోంది. 100 రోజుల పాటు ముమ్మరంగా సాగి ఇటీవలే ముగిసిన క్షయరహిత భారత్ ఉద్యమం ముఖ్యాంశాల్ని కేంద్ర మంత్రి జగత్ ప్రకాశ్ నడ్డా ఒక వ్యాసం రూపంలో వివరించారు. క్షయరహిత భారత్ సాధన దిశగా ఈ ఉద్యమం ఒక బలమైన పునాదిని వేసింది.. చదివి తీరాల్సిన వ్యాసమిది." అన్నారు. ప్రధాని మోడీ

# యూకే వీసా ఛార్జీలు మరింత ప్రియం

### స్టూడెంట్, విజిటర్ సహా అన్ని కేటగిరీల వీసా ఫీజుల పెంపు

### వెల్లడించిన యూకే ప్రభుత్వం



బ్రిటన్ : పర్యటకులతోపాటు ఉన్నత చదువుల కోసం బ్రిటన్కు వెళ్లే విద్యార్థులపై మరింత ఆర్థిక భారం పడనుంది. స్టూడెంట్, విజిటర్ సహా అన్ని కేటగిరీల వీసా ఫీజులను పెంచుతున్నట్లు యూకే ప్రభుత్వం వెల్లడించింది. ఈ కొత్త ఛార్జీలు 2025 ఏప్రిల్ 9 నుంచి అమల్లోకి రానున్నట్లు ప్రకటించింది.

**విద్యార్థి వీసాలపై భారం..** భారతీయులు బ్రిటన్లో అడుగుపెట్టాలంటే వీసా తప్పనిసరి. ప్రస్తుతంతం వీసా (ఆరు నెలల గడువు) ఫీజు 115 పౌండ్లు ఉ ం దగా.. పది శాతం పెరిగి 127 పౌండ్లకు చేరుకుంది. అదే రెండేళ్ల కాలపరిమితి వీసా రుసుము కూడా పెరిగింది.విద్యార్థి వీసాలపైనా ఈ పెరుగుదల ప్రభావం కనిపించనుంది. ప్రధాన దరఖాస్తుదారు సహా వారి డిపెండెంట్లు ప్రస్తుతం 490 పౌండ్లు చెల్లించాల్సి ఉండగా.. త్వరలో అది 524 పౌండ్లకు చేరనుంది. చైల్డ్ స్టూడెంట్లకూ ఇదే పెంపు వర్తిస్తుంది. ఆరు నెలల నుంచి 11 నెలల స్వల్ప కాలపరిమితి ఇంగ్లిష్ కోర్సు చదివే విద్యార్థుల ఫీజు కూడా 14 పౌండ్లు పెరగనుంది

# ఆధారాలున్నా చర్యలుండవా?

### ఎమ్మెల్యేలు ఫిరాయింపులపై సర్వత్రా ఆందోళన

### అత్యున్నత న్యాయస్థానం నిర్ణయం ఏంటని ఉత్కంఠ



న్యూఢిల్లీ : పార్టీ ఫిరాయింపుల నేపథ్యంలో త్వరలో రాష్ట్రంలో ఉప ఎన్నికలు రానున్నాయంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇప్పటికే పలుమార్లు ప్రకటించారు. మరి అలాంటి వేళ.. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలపై స్పీకర్దే తుది నిర్ణయం.. మరి పార్టీ మారినట్లు ఆధారాలున్నా దేశంలోని అత్యున్నత న్యాయస్థానం సైతం ఎందుకు చర్యలు తీసుకోలేక పోతుందనే ప్రశ్నలు తలెత్తుతోన్నాయి.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటరు పట్టం కట్టారు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ కొలువు తీరింది. అనంతరం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆపరేషన్ ఆకర్ష్ చేపట్టింది. దీంతో పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.. పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డారు. దీంతో ఈ అంశంపై బీఆర్ఎస్ పార్టీ కోర్టు తలుపు తట్టింది. మరోవైపు గత పదేళ్ల కేసీఆర్ పాలనలో వివిధ పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలు.. బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. ఈ నేపథ్యంలో మీరు చేసింది తప్పు కానప్పుడు.. మేము చేసింది తప్పు ఎలా అవుతుందంటూ కాంగ్రెస్ పార్టీ నేతలు.. బీఆర్ఎస్ పార్టీ అగ్రనాయకత్వాన్ని సూటిగా ప్రశ్నిస్తున్నారు.

అదీకాక.. పార్టీ ఫిరాయింపుల నేపథ్యంలో త్వరలో రాష్ట్రంలో ఉప ఎన్నికలు రానున్నాయంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇప్పటికే పలుమార్లు ప్రకటించారు. మరి అలాంటి వేళ.. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలపై స్పీకర్దే తుది నిర్ణయం.. మరి పార్టీ మారినట్లు ఆధారాలున్నా దేశంలోని అత్యున్నత న్యాయస్థానం సైతం ఎందుకు చర్యలు తీసుకోలేక పోతుందనే ప్రశ్నలు తలెత్తుతోన్నాయి.

**పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్దే తుది నిర్ణయం.. ఎందుకంటే..**పార్టీ ఫిరాయింపు (డిఫెక్షన్)కేసుల్లో ఎమ్మెల్యేలపై అనర్హత విధించే విషయంలో స్పీకర్కు తుది నిర్ణయాధికారం ఉండటం భారత రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ (ఆంటీ-డిఫెక్షన్ లా) ప్రకారం నిర్దేశించబడింది. ఈ చట్టం 1985లో 52వ సవరణ ద్వారా రాజ్యాంగంలో చేర్చబడింది. దీని ప్రధాన ఉద్దేశ్యం.. రాజకీయ స్థిరత్వాన్ని కాపాడటంతోపాటు ఎమ్మెల్యేలు లేదా ఎంపీలు వ్యక్తిగత లాభాల కోసం పార్టీలు మారడాన్ని నిరోధించడం. ఈ సందర్భంలో స్పీకర్కు ఎందుకు అధికారం ఇవ్వబడింది. సుప్రీంకోర్టు ఎందుకు నేరుగా చర్యలు తీసుకోలేకపోతుందనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

**స్పీకర్కు అధికారం ఎందుకు? :** 10వ షెడ్యూల్ ప్రకారం, ఒక ఎమ్మెల్యే లేదా ఎంపీ తన పార్టీని స్వచ్ఛందంగా వదిలేస్తే లేదా పార్టీ ఆదేశాలకు వ్యతిరేకంగా ఓటువేస్తే,వారిపై అనర్హత విధించే అధికారం స్పీకర్ లేదా ఛైర్మన్కు ఉంటుంది. ఈ అధికారం స్పీకర్కు ఇవ్వడానికి కారణం, శాసనసభలో అతను అధ్యక్ష స్థానంలో ఉండటంతోపాటు రాజ్యాంగపరంగా శాసనసభ వ్యవహారాలను నిర్వహించే బాధ్యత ఆయనపై ఉంటుంది. 1992లో కిహోటో హోల్లోహాన్ కేసులో సుప్రీంకోర్టు ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ఈ చట్టాన్ని సమర్థించింది. స్పీకర్కు ఓ ట్రిబ్యునల్గా పరిగణించి, అతని తుది నిర్ణయాన్ని చెప్పింది.శాసనసభ స్వతంత్రతను కాపాడటంతోపాటు న్యాయవ్యవస్థ జోక్యాన్ని పరిమితం చేసేందుకు ఈ విధంగా రూపొందించారు.

**సుప్రీంకోర్టు ఎందుకు చర్యలు తీసుకోలేకపోతుంది? :** సుప్రీంకోర్టు లేదా హైకోర్టులు నేరుగా అనర్హత విధించ లేవు. ఎందుకంటే.. కిహోటో హోల్లోహాన్ తీర్పు అనుసరించి.. స్పీకర్ నిర్ణయం తీసుకునే వరకు న్యాయ సమీక్ష (%ఱబసఱషఱaశ్రీ తీవఙఱవష%) సాధ్యం కాదు. స్పీకర్ నిర్ణయం తీసుకున్న అనంతరం..అది చట్టవిరుద్ధంగా (%ఖఱశ్రీa టఱఱవ%), అసమంజసంగా (%జూవతీఙవతీరఱవ%), లేదా సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా ఉంటే కోర్టులు జోక్యం చేసుకుంటాయి. ఆధారాలు ఉన్నప్పటికీ, స్పీకర్ చర్య తీసుకోకపోతే, కోర్టు అతన్ని నిర్దిష్ట సమయంలో నిర్ణయం తీసుకోవాని ఆదేశించవచ్చును. ఇంకా సోదాహరణగా వివరించాలంటే.. (ఉదా: కీషం మేఘచంద్ర సింగ్ కేసు, 2020లో 3 నెలల్లో నిర్ణయం తీసుకోమని సుప్రీం ఆదేశించింది). కానీ అనర్హత విధించే అధికారం కోర్టుకు లేదు, అది స్పీకర్ హక్కు మాత్రమే.

**ఆధారాలున్నా స్పీకర్ ఆలస్యం ఎందుకు? :** కొన్ని సందర్భాల్లో, స్పీకర్ తన రాజకీయ పార్టీకి విధేయంగా ఉండటం వల్ల లేదా రాజకీయ ఒత్తిళ్ల వల్ల నిర్ణయాన్ని ఆలస్యం చేస్తారు. పదవ షెడ్యూల్లో స్పీకర్ నిర్ణయానికి సమయ పరిమితి నిర్దేశించబడలేదు, దీన్ని దుర్వినియోగం చేసే అవకాశం ఉంది.

**సుప్రీంకోర్టు పరిమితులు :** సుప్రీంకోర్టు రాజ్యాంగ సంస్థల స్వతంత్రతను గౌరవిస్తుంది. శాసనసభలో స్పీకర్కు ఇచ్చిన అధికారాన్ని నేరుగా తీసుకోవడం అంటే రాజ్యాంగ విధానాన్ని ఉల్లంఘించడమవుతుంది. అందుకే.. స్పీకర్ నిర్ణయం తీసుకోకపోతే, కోర్టు దాన్ని వేగవంతం చేయడానికి ఆదేశాలు ఇవ్వడం తప్ప, స్వయంగా అనర్హత విధించలేదన్నది సుస్పష్టం. ఈ విషయంలో మార్పు కోసం రాజ్యాంగ సవరణ ద్వారా అనర్హత నిర్ణయాలను స్వతంత్ర ట్రిబ్యునల్కు అప్పగించాలని సుప్రీంకోర్టు గతంలో సూచించింది, కానీ ఇప్పటివరకు అది అమలులోకి రాలేదు. ఈ నేపథ్యంలో ఆధారాలు ఉన్నప్పటికీ, స్పీకర్ తుది నిర్ణయం అనేది పదవ షెడ్యూల్లోని చట్టపరమైన నిబంధన. సుప్రీంకోర్టు దాన్ని సవాలు చేయలేదు కానీ వేగవంతం చేయడానికి మాత్రమే జోక్యం చేస్తుంది.



# తిహాడ్ జైలు తరలింపు షురూ


- గత కొంత కాలంగా మరో ప్రదేశానికి మార్చాలనే ప్రతిపాదన
- తమ ప్రభుత్వం పరిశీలిస్తోందని ముఖ్యమంత్రి రేఖా గుప్తా ప్రకటన

న్యూఢిల్లీ: ఆసియాలోనే అతిపెద్దదైన తిహాడ్ జైలును మరో చోటుకు మార్చేందుకు ఢిల్లీ ప్రభుత్వం సిద్ధమైంది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేఖా గుప్తా ఓ ప్రకటన చేశారు. ఢిల్లీ సరిహద్దుల్లో దీనిని ఏర్పాటు చేసేలా ఓ సర్వే, కన్సల్టెన్సీ సర్వీసుల ఏర్పాటుకు రూ.10 కోట్లు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. జైలు విస్తీర్ణం, అందులో ఉండే ఖైదీల కారణంగా దాని చుట్టుపక్కల నివసించేవారి భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఢిల్లీ సీఎం చెప్పారు. ఈ కారాగారాన్ని 1958లో నిర్మించారు. మొత్తం 9 జైళ్లతో 400 ఎకరాల్లో ఇది విస్తరించి ఉంది. 1966లో దీని నిర్వహణను పంజాబ్ ప్రభుత్వం నుంచి ఢిల్లీకి బదిలీ చేశారు. దేశ రాజధానిలో ప్రధాన జైలుగా ఇది ఉంది. ఢిల్లీలో ప్రస్తుతం 19వేల మంది ఖైదీలు ఉండగా.. తిహాడ్, మండోలి, రోహిణీ.. ఈ మూడు జైళ్ల 10వేల మంది ఖైదీల సామర్థ్యంతో ఉన్నాయి. ఇటీవలే ఖైదీల ఆగడాలకు అడ్డుకట్ట వేసేలా అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఖైదీలు జైలు లోపల ఫోన్ల వినియోగాన్ని నిరోధించేందుకు ఆరు చోట్ల 15 జామర్లను పెడుతున్నట్లు అధికారులు వెల్లడించారు.

# జమిలి ఎన్నికల జేపీసీ గడువు పొడిగింపు

### రాజ్యాంగ సవరణ బిల్లు పై అధ్యయనానికి మరికొంత సమయం

### జేపీసీ కాల పరిమితి పెంపునకు లోక్సభ ఆమోదం



ఢిల్లీ: జమిలి ఎన్నికల కోసం లోక్‌సభలో ( ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లుపై అధ్యయనానికి కేంద్ర ప్రభుత్వం సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)ని ఏర్పాటుచేసిన విషయం తెలిసిందే. ఈ కమిటీ కాల పరిమితిని పెంచేందుకు లోక్సభ అంగీకరించింది. భాజపా ఎంపీ పీపీ చౌదరి ప్రతిపాదించిన తీర్మానానికి సభ ఆమోదం తెలిపింది. వర్షాకాల సమావేశాల చివరివారంలో తొలి రోజు వరకు గడువు పొడిగించింది. దేశవ్యాప్తంగా లోక్సభ, అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించేందుకు తీసుకువచ్చిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు ను కేంద్రం లోక్సభలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ బిల్లు భారత రాజ్యాంగ మూల స్వరూపానికి విరుద్ధంగా కలిగించేలా ఉన్నందున సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. దీంతో 39 మంది ఎంపీలతో జేపీసీ కమిటీ ఈ బిల్లును అధ్యయనం చేసేందుకు ఏర్పాటైంది.

దీనిలో లోక్సభ నుంచి 27, రాజ్యసభ నుంచి 12 మంది సభ్యులు ఉన్నారు. అయితే.. ఈ కమిటీ కాలపరిమితి వచ్చేనెల 4న ముగియనుంది. ఈ బిల్లుపై చేయాల్సిన పని ఇంకా మిగిలివుందని అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ అంశంపై పలువురు న్యాయనిపుణులతో సంప్రదింపులు జరిగాయి. ఇప్పటికే సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తులు జస్టిస్ యు.యు.లలిత్, జస్టిస్ రంజన్ గొగోయ్, ప్రభుత్వ న్యాయకోవిదుడు హరీశ్ సాల్వే, ఢిల్లీ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎ.పి.షా కమిటీ ముందు హాజరై తమ అభిప్రాయాలు తెలియజేశారు. జేపీసీ గడువు పొడిగించే తీర్మానానికి లోక్సభ తాజాగా ఆమోదం తెలిపింది.

# డిజిటల్ మోసాలపై కేంద్రం దృష్టి

- డిజిటల్ అరెస్టులపై చర్యలకు ఉపక్రమణ
- ఇప్పటివరకు 7.81 లక్షల సిమ్ కార్డులు, 83 వేల వాట్సప్ ఖాతాలను నిలిపివేత
- ఫిర్యాదుల కోసం ప్రత్యేక సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ఆరంభం
- లోక్సభలో కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి




ఢిల్లీ: డిజిటల్ అరెస్ట్ పేరిట సైబర్ కేటుగాళ్లు నేరాలకు పాల్పడుతున్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించి డబ్బు కాజేస్తున్న వారి ఆట కట్టించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ లోక్సభలో వెల్లడించారు. డిజిటల్ మోసాలపై చర్యలు తీసుకున్నామని.. ఇప్పటివరకు 7.81 లక్షల సిమ్కార్డులను డీయాక్టివేట్ చేసినట్లు వెల్లడించారు. లోక్‌సభలో ఓ ప్రశ్నకు బండి సంజయ్ సమాధానమిస్తూ.. "నకిలీ పత్రాల ద్వారా సిమ్ కార్డులు పొంది డిజిటల్ మోసాలకు పాల్పడే వారి ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు మోదీ సర్కారు కృషి చేస్తోంది. ఈ ఏడాది ఫిబ్రవరి వరకు 7.81 లక్షల సిమ్కార్డులు 83 వేల వాట్సప్ ఖాతాలను నిలిపివేశాం. మొత్తం 2,08,469 ఐఎమ్ఈఐలను భారత ప్రభుత్వం నిలిపివేసింది" అని సభకు తెలిపారు.

"ఇంటర్నేషనల్ మొబైల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ అనేది ప్రతి ఫోన్కు కేటాయించే ఒక ప్రత్యేక సంఖ్య. ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ డిజిటల్ అరెస్టు కోసం వినియోగించే 3,962 కి పైగా స్కైప్ ఐడీలు, 83,668 వాట్సప్ ఖాతాలను ముందుగానే గుర్తించి బ్లాక్ చేసింది. ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ నేతృత్వంలో సిటిజన్ ఫైనాన్షియల్ సైబర్ ఫ్రాడ్ రిపోర్టింగ్ అండ్ మేనేజ్మెంట్ సిస్టమ్ 2021లో ఏర్పాటైంది. ఇప్పటివరకు 13.36 లక్షలకు పైగా ఫిర్యాదులు అందాయి. దీని ద్వారా దాదాపు రూ. 4,386 కోట్లు కాపాడాం" అని బండి సంజయ్ తెలిపారు. బంగారం కొనుగోలుకు హవాలా ద్వారా చెల్లింపులు.. రన్యారావు కేసులో కొత్త విషయం మహిళలు, చిన్నారులే లక్ష్యంగా జరిగే నేరాలపై దృష్టి సారించామన్నారు. అన్ని రకాల డిజిటల్ నేరాలకు సంబంధించి ప్రజలు ఫిర్యాదు చేసేందుకు (https://cybercrime.gov.in) సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ప్రారంభించామని పేర్కొన్నారు. ఈ పోర్టల్ ద్వారా వచ్చిన ఫిర్యాదును పరిగణనలోకి తీసుకుని పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారని.. వీటిపై సంబంధిత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని అధికారులు చర్యలు చేపడతారని వివరించారు.

# ఫాస్ట్ ట్యాగ్ లేకుంటే వాహనాలపై రెట్టింపు టోల్

### బాంబే హైకోర్టు కీలక తీర్పు




ముంబై: ఫాస్ట్ ట్యాగ్ తప్పనిసరి వ్యవహారంపై మహారాష్ట్రకు చెందిన వ్యక్తి బాంబే హైకోర్టులో ఒక పిల్ దాఖలు చేశారు. ఫాస్ట్ ట్యాగ్ లేని వాహనాలకు రెట్టింపు టోల్ వసూలు చేయడం అక్రమమని పేర్కొంటూ ఆ పిటిషన్ దాఖలైంది. అయితే, హైకోర్టు ఈ పిల్ ను తోసిపుచ్చుతూ ప్రభుత్వంతో పాటు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా నిర్ణయానికి మద్దతుగా తీర్పు వెలువరించింది. అయితే ఈ విషయంలో పిటిషనర్ వాదన ప్రకారం, ఫాస్ట్ ట్యాగ్ లేకుండా ప్రయాణించే వాహనాలపై రెట్టింపు టోల్ విధించడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. అంతేకాదు, టోల్ ప్లాజాలలో పూర్తిగా ఫాస్ట్ ట్యాగ్ లేని వాహనాల కోసం ప్రత్యేక లేన్లను కేటాయించకపోవడం కూడా నిబంధనలకు విరుద్ధమని తెలిపారు.

అయితే, హైకోర్టు 2008 నేషనల్ హైవే ఫీ నిబంధనల ప్రకారం ఫాస్ట్ ట్యాగ్ విధానం చట్టబద్ధమైనదేనని తేల్చింది. ఇకపై ఫాస్ట్ ట్యాగ్ లేకుండా ప్రయాణించే వాహనదారులు ప్రత్యేక లేన్లో క్యాష్ ద్వారా టోల్ చెల్లించవచ్చు. అయితే, వారిపై రెట్టింపు టోల్ ఛార్జీలు వర్తింపజేయడం తప్పనిసరి. ఇది శిక్ష విధించడం కాదు, చట్టబద్ధమైన టోల్ వసూళ్ల విధానం అని హైకోర్టు స్పష్టం చేసింది. అంతేకాకుండా ఫాస్ట్ ట్యాగ్ వ్యవస్థ ఒక్కరోజులో అమలులోకి రాలేదని, దశల వారీగా దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టబడిందని పేర్కొంది. 2014లో ప్రారంభమైన ఫాస్ట్ ట్యాగ్ వ్యవస్థను ప్రభుత్వం 2017 నాటికి కొన్ని మార్పులు చేసి వాహనాలకు తప్పనిసరి చేసింది. ప్రస్తుతం కొత్తగా తయారయ్యే అన్ని కార్లకు ఫాస్ట్ ట్యాగ్ తప్పనిసరి చేసింది ప్రభుత్వం.

### న్యాయమూర్తి ఇంట్లో నోట్ల కట్టలు..

# పార్లమెంట్ సీరియస్, అఖిలపక్షం ఏర్పాటు





న్యూఢిల్లీ : స్వతంత్ర భారత దేశ చరిత్రలోనే ఇది ఓ చీకటి అధ్యాయం. ఇప్పటి వరకు అంచం తీసుకున్న ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకుల గురించి విన్నాం, చదివాం, చూశాం. న్యాయ వ్యవస్థలో కూడా ఇలాంటి వేదింపులకు అక్కడక్కడా ఉంటాయని తెలుసు. అప్పుడప్పుడూ కొందరి బండారాలు బయటపడ్డాయి కూడా. కానీ, ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి వంటి ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తులు కూడా ఇలాంటి ఆరోపణలు ఎదుర్కోవాల్సి రావడం ఇప్పుడే ప్రత్యక్షంగా చూస్తున్నాం. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో నోట్ల కట్టలు బయటపడిన వ్యవహారం దేశవ్యాప్తంగా సంచలనంగా మారడంతో పార్లమెంట్ కూడా తీవ్రంగా స్పందించింది. అఖిలపక్ష సమావేశానికి ఉపరాష్ట్రపతి జస్టిస్ జగదీప్ ధన్ఖడ్ పిలుపునివ్వడం విశేషం. ఇది చాలా క్లిష్టమైన తీవ్రమైన అంశం అని అంటున్నారు ఉపరాష్ట్రపతి ధన్ఖడ్. దీనిపై రాజ్యసభ పక్ష నేత, ప్రతిపక్ష నేతతో చర్చించనున్నారు. వారి సూచనల మేరకే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయనున్నారు. అయితే ఇప్పటికే ఈ వ్యవహారంపై త్రిసభ్య కమిటీని సుప్రీంకోర్టు కొలీజియం ఏర్పాటు చేయడం విశేషం.

**2021నుంచి ఢిల్లీ హైకోర్టులో..**

ప్రస్తుతం ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ యశ్వంత్ వర్మ 2014 అక్టోబరు 13న అలహాబాద్ హైకోర్టులో అదనపు జస్టిస్ నియమితులయ్యారు. 2016 ఫిబ్రవరి 1 నుంచి అదే కోర్టులో శాశ్వత న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 2021 అక్టోబరు 11 నుంచి ఢిల్లీ హైకోర్టుకు వచ్చారు. జీఎస్టీ, సేల్స్ ట్యాక్స్, కంపెనీ అప్పీళ్లను చూసే డివిజన్ బెంచ్ కు ప్రస్తుతం జస్టిస్ యశ్వంత్ వర్మ జడ్జిగా ఉన్నారు.

**విచారణ కమిటీ..**

మార్చి 14వ తేదీన ఢిల్లీలోని లుట్యెన్స్ ప్రాంతంలో ఉన్న జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ సందర్భంగా అక్కడ కాలిపోయిన స్థితిలో కరెన్సీ నోట్ల కట్టలు బయటపడ్డాయని వార్తలొచ్చాయి. అయితే ఆ వార్తల్ని తొలుత అగ్నిమాపక శాఖ నిర్ధారించలేదు. ఆ తర్వాత అగ్నిప్రమాద సమయంలో పోలీసులు తీసిన వీడియోలను పోలీస్ కమిషనర్ ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్రకుమార్ ఉపాధ్యాయకు సమర్పించారు. ఆయన దానిని తన నివేదికలో పొందుపరిచారు. ఆ నివేదికను సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నాకు అందించారు. అయితే సుప్రీంకోర్టు చర్యతో ఈ వ్యవహారం మొత్తం దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. సుప్రీంకోర్టు ఆ వీడియోలను, ఫొటోలను తన వెబ్ సైట్ లో పెట్టింది. ఆ తర్వాత ముగ్గురు న్యాయమూర్తులతో విచారణ కమిటీని సీజేఐ ఏర్పాటుచేశారు.

**విధులకు దూరం..**

ఆరోపు యశ్వంత్ వర్మను అలహాబాద్ హైకోర్టుకి ట్రాన్స్ ఫర్ చేయగా, అక్కడి న్యాయవాదుల సంఘం ఆ బదిలీని తీవ్రంగా ఖండించింది. అలహాబాద్ హైకోర్టు చెత్తబుట్ట కాదని, అలాంటి చెత్తని తమ వద్దకు పంపించవద్దని ఘాటుగా బదులిచ్చింది. దీంతో ఆయన్ను పూర్తిగా విధులనుంచి పక్కనపెట్టారు.

**సుప్రీంలో పిల్..**

ఒక న్యాయమూర్తి ఇంట్లో నోట్ల కట్టల వ్యవహారంపై ఎఫ్ఐఆర్ నమోదు చేసేలా ఢిల్లీ పోలీసులను ఆదేశించాలని కోరుతూ సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు న్యాయవాది మాథ్యూ జె నెదుంపర. మరో ముగ్గురు కూడా ఈ పిల్ లో భాగస్వాములయ్యారు. క్రిమినల్ కేసుల నుంచి జడ్జీలకు రక్షణ కల్పిస్తూ 1991లో ఇచ్చిన తీర్పును కూడా పునఃసమీక్షించాలని వారు కోరారు.మరోవైపు యశ్వంత్ వర్మ మాత్రం తనకేపాపం తెలియదంటున్నారు. తాను కానీ, తన కుటుంబ సభ్యులు కానీ ఆ గదిలో ఎలాంటి నోట్ల కట్టలు పెట్టలేదని చెబుతున్నారు వర్మ. తమ ఆర్థిక వ్యవహారాలన్నీ యూపీఐ ద్వారా కానీ, డెబిట్, క్రెడిట్ కార్డుల ద్వారా కానీ జరుపుతామని చెప్పారు. త్రిసభ్య కమిటీ విచారణలో ఏం తేలుతుందో వేచి చూడాలి.



# గ్రీన్ కార్డుపై గురి

## సామాజిక మాధ్యమ ఖాతాల వివరాలడుగుతున్న ట్రంప్ సర్కార్
## ప్రయాణాలపై ఆంక్షలు, విపరీత తనిఖీలతో అంతా బెంబేలు
## గ్రీన్ కార్డు శాశ్వ నివాసం కోసం కాదంటున్న యూఎస్ ఇమిగ్రేషన్ అటార్నీ అధికారులు

**ప్రస్తుతం అమెరికాలోని అన్ని ఎయిర్ పోర్టుల్లోనూ గ్రీన్ కార్డు దారులు, హెచ్1బీ వీసా దారులు, ముఖ్యంగా విదేశీయులపై తనిఖీలు పెరిగిపోతున్నాయి. అలాగే వీరు స్వదేశాలకు వెళ్తే తిరిగి వస్తారన్న గ్యారంటీ కూడా లేకుండా పోతోందట. దీంతో స్వదేశాలకు వెళ్లాలనుకునే వారు కూడా తమ ప్రయాణాలను వాయిదా వేసుకోవడం లేదా రద్దు చేసుకోవడం చేస్తున్నారట ట్రంప్ సర్కార్ వలసదారులపై కఠినంగా చట్టాలను అమలు చేస్తోంది. ఇటీవల అక్కడ జరుగుతున్న ఘటనలు అందుకు కారణం. ఎన్నారైలు స్వదేశానికి వచ్చి ఎక్కువ రోజులు ఉంటే ఇబ్బందులు తప్పవని అంటున్నారు. దీనివల్ల వారి విచారణకు గురవుతున్నారు. ముఖ్యంగా సీనియర్ సిటిజన్స్ ఉన్నట్లు మీడియా రిపోర్టులు చెబుతున్నాయి. ఇటీవల గ్రీన్ కార్డు పొందిన జర్మన్ వ్యక్తి, అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ఎయిర్పోర్టులో గ్రీన్ కార్డ్ దారులను బట్టలు విప్పి తనిఖీ చేయడం, తీవ్రమైన విచారణ వంటి సమస్యలు క్రమంగా పెరుగుతున్నాయి. మరిన్ని వివరాలలోకి వెళితే...**



అమెరికాలో డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అక్రమ వలసలపై మాత్రమే కొరడా ఝుళిపిస్తారని అంతా అనుకున్నారు. కానీ ఇప్పుడు అన్నీ సక్రమంగా ఉండి గ్రీన్ కార్డులు, హెచ్ 1 బీ వీసాలు పొందిన వారికీ ట్రంప్ సర్కార్ చుక్కలు చూపిస్తోంది. ఇందులో భాగంగా ఎప్పుడు ఏ కొత్త రూల్ తీసుకొస్తారో, దేన్ని అడ్డుపెట్టి తమను దేశ బహిష్కరణ చేస్తారో తెలియక వారంతా ఆందోళనలో గడుపుతున్నారు. అమెరికాలో గ్రీన్ కార్డు దారులకూ, హెచ్ 1బీ వీసా దారులకూ ఇప్పుడు కొత్త టెన్షన్ పట్టుకుంది. దీనికి ప్రధాన కారణం ప్రభుత్వం తమ ప్రయాణాల్లో చేస్తున్న తనిఖీలు, విధిస్తున్న ఆంక్షలతోనే. వీటి కారణంగా తమ కార్డులు ఎక్కడ రద్దవుతాయో అన్న భయాలు వీరిని వెంటాడుతున్నాయి. దీంతో గ్రీన్ కార్డు దారులు, హెచ్ 1బీ వీసా కలిగిన వారు తమ ప్రయాణాలు మానుకోవాల్సిన పరిస్థితిలు ఎదురవుతున్నాయి.

అమెరికా లో అక్రమ వలసదారుల ఏరివేత లక్ష్యంగా డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది. ఈ దిశగా సోషల్ మీడియా ఖాతాలపై దృష్టిపెట్టిన ట్రంప్ ప్రభుత్వం.. ఆ పరిధిని మరింత విస్తరించాలని ప్రతిపాదించింది. దానికింద అమెరికాలో నివసిస్తోన్న గ్రీన్కార్డ్దారులంతా తమ సోషల్ మీడియా ఖాతాల వివరాలను అప్పగించాల్సి రావొచ్చ ని తెలుస్తోంది. ఇప్పటికే వీసా దరఖాస్తుదారులు యూఎస్ సిటిజెన్షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ కు తమ ఖాతాల వివరాలను వెల్లడించాల్సి ఉంది. కొత్త ప్రతిపాదన అమెరికాలో చట్టబద్ధంగా నివసిస్తోన్న, శాశ్వత నివాసం, ఆశ్రయం కోరుతున్న వారికీ వర్తిస్తుంది. ఈ ప్రక్రియ మెరుగైన గుర్తింపు ధ్రువీకరణను సాధ్యం చేస్తుందని, దేశ భద్రతకు సంబంధించిన ముప్పును నివారించేందుకు దోహదం చేస్తుందని అమెరికా ప్రభుత్వం గత నోటీసుల్లో పేర్కొంది.

## ఎల్లకాలం ఉండిపోయే హక్కు లేదు



గ్రీన్కార్డు పొందినంత మాత్రాన వారికి అమెరికాలో ఎల్లకాలం ఉండిపోయే హక్కు లేదు అంటూ అగ్రరాజ్య ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు లక్షల మంది వలసదారుల్లో, ముఖ్యంగా భారత సంతతి వారిలో గుబులు రేపుతోంది. దీనికి అనుగుణంగానే గత కొన్ని వారాలుగా అమెరికా తమ వలస చట్టాలను కఠినతరం చేయడం వలసదారుల్లో ఆందోళనను పెంచుతోంది. ఇక తాజా ప్రతిపాదన కింద.. అమెరికా విధానాలు విమర్శించేవారు ఆ దేశాన్ని తమ నివాసంగా మార్చుకోకుండా నిరోధించే వీలు కలుగుతుంది. అమెరికాలో చట్టబద్ధంగా నివసిస్తూ, యూఎస్-భారత్ సంబంధాల్లో చురుకైన పాత్ర పోషిస్తోన్న పలువురు భారత సంతతి వ్యక్తులపై ఈ ప్రతిపాదనలు ప్రభావం చూపేలా ఉన్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే రాజకీయ అంశాలపై స్వేచ్ఛగా తమ అభిప్రాయాన్ని వ్యక్తంచేసే పరిస్థితి లేకుండా పోతుందనే విమర్శలూ వినిపిస్తున్నాయి.

### భారతీయులు ప్రయాణాల్లో అప్రమత్తత

ఇటీవల యూఎస్ ఇమిగ్రేషన్ అటార్నీ అధికారులు కీలక అడ్వైజరీ జారీ చేశారు. హెచ్-1బీ, ఎఫ్-1, గ్రీన్కార్డు కలిగిన భారతీయులు ప్రయాణాల్లో అప్రమత్తత పాటించాలని సూచించారు. వీరు అమెరికాలో ప్రవేశించే, నిష్క్రమించే సమయంలో తనిఖీలు మరింత ఎక్కువగా ఉంటాయని, సహనంగా ఉండాలని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా 43 దేశాలకు చెందిన పౌరులు అమెరికాలోకి రాకుండా నిషేధం విధించాలని ట్రంప్ సర్కారు ప్రణాళికలు సిద్ధం చేస్తున్న సంగతి తెలిసిందే. భారత్ ఈ ఆంక్షల జాబితాలో లేనప్పటికీ.. అమెరికా వెలుపల ప్రయాణాలు చేయాలనుకునే భారతీయులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

### సోషల్ మీడియా ఖాతాలను ప్రభుత్వానికి ఇవ్వాల్సిందే

శాశ్వత నివాసం కోసం లేదా శరణార్థిగా దరఖాస్తు చేసుకునే వారు కూడా తమ సోషల్ మీడియా ఖాతాలను ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉంటుంది. ఈ చర్య ద్వారా ప్రభుత్వంపై విమర్శలు చేసేవారిని అమెరికాలో స్థిరపడకుండా అడ్డుకునే అవకాశం ఉంది. అమెరికాలో చట్టబద్ధంగా నివసిస్తున్న చాలా మంది భారతీయులపై ఇది ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా రాజకీయాల్లో చురుకుగా పాల్గొనే భారతీయ అమెరికన్లపై ఎక్కువ ప్రభావం చూపే అవకాశం ఉంది.. ప్రభుత్వ పర్యవేక్షణ ఎక్కువ కావడం వల్ల రాజకీయ విషయాలపై మాట్లాడేందుకు వెనుకాడతారు. .. దీని అర్థం ఏంటంటే.. ప్రభుత్వం మీ సోషల్ మీడియా ఖాతాలను పరిశీలించి, మీరు దేశానికి సురక్షితమైన వ్యక్తి అవునో కాదో నిర్ణయిస్తుంది' అని పేర్కొంది. జనవరి 20న ట్రంప్ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయగానే.. అమెరికా ప్రజల రక్షణకు సంబంధించిన పలు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై సంతకాలు చేశారు. "గత నాలుగేళ్లలో అమెరికాలో అక్రమ వలసదారులు పోటెత్తారు. లక్షల మంది సరైన పత్రాలు లేకుండానే మన సరిహద్దులు దాటి దేశంలోకి వచ్చారు. ఆ తర్వాత ఇక్కడ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ దేశ భద్రత, ప్రజల రక్షణకు ముప్పుగా మారుతున్నారు. అందుకే అక్రమ వలసదారుల కట్టడికి చర్యలు తీసుకుంటున్నాం" అని ట్రంప్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. గ్రీన్ కార్డ్, అధికారికంగా శాశ్వత నివాసి కార్డ్ అని పిలుస్తారు, ఇది విదేశీ పౌరులు యునైటెడ్ స్టేట్స్లో శాశ్వతంగా నివసించడానికి మరియు పని చేయడానికి అనుమతించే పత్రం. %ఖూ% పౌరసత్వం మరియు ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ జారీ చేసిన గ్రీన్ కార్డ్ చట్టబద్ధమైన శాశ్వత నివాస స్థితిని సూచిస్తుంది, ఇది వ్యక్తులకు దేశంలో వివిధ హక్కులు మరియు అధికారాలను అందిస్తుంది.

**గ్రీన్ కార్డ్ ప్రయోజనాలు :** శాశ్వత నివాసం: గ్రీన్ కార్డ్ కలిగి ఉండటం వల్ల కలిగే అతి ముఖ్యమైన ప్రయోజనం ఏమిటంటే యునైటెడ్ స్టేట్స్లో శాశ్వత నివాసం పొందే అవకాశం. ఈ హోదా వ్యక్తులు దేశంలో నిరవధికంగా నివసించడానికి మరియు పని చేయడానికి వీలు కల్పిస్తుంది. పని అధికారం: గ్రీన్ కార్డ్ హోల్డర్లు యునైటెడ్ స్టేట్స్లోని ఏదైనా రంగంలో లేదా వృత్తిలో పని చేయడానికి అపరిమిత హక్కును కలిగి ఉంటారు. తాత్కాలిక వర్క్ వీసాల మాదిరిగా కాకుండా, ఇవి తరచుగా నిర్దిష్ట యజమానులు లేదా పరిశ్రమలకు ముడిపడి ఉంటాయి, గ్రీన్ కార్డ్ హోల్డర్లు వారి ఉద్యోగ ఎంపికలలో ఎక్కువ సౌలభ్యాన్ని పొందుతారు.

**గ్రీన్ కార్డ్ అంటే ఏమిటి? :** గ్రీన్ కార్డ్ యొక్క ప్రయోజనాలు మరియు ఎవరు దరఖాస్తు చేసుకోవచ్చు సామాజిక ప్రయోజనాలకు ప్రాప్యత: గ్రీన్ కార్డ్ హోల్డర్లు మెడికేర్, సోషల్ సెక్యూరిటీ మరియు ఇతర ప్రభుత్వ-ప్రాయోజిత కార్యక్రమాలతో సహా కొన్ని సామాజిక ప్రయోజనాలకు అర్హులు. వారికి ప్రభుత్వ విద్యకు కూడా ప్రాప్యత ఉంది మరియు కుటుంబ సభ్యులకు గ్రీన్ కార్డ్ల కోసం స్పాన్సర్ చేయవచ్చు.

**పౌరసత్వానికి మార్గం:** గ్రీన్ కార్డ్ కలిగి ఉండటం వలన %ఖూ% పౌరసత్వానికి తలుపులు తెరుచుకుంటాయి. కొన్ని నివాస అవసరాలను తీర్చిన తర్వాత, గ్రీన్ కార్డ్ హోల్డర్లు సహజీకరణ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు మరియు యుఎస్ పౌరులుగా మారవచ్చు, పౌరసత్వం కలిగి ఉన్న అన్ని హక్కులు మరియు బాధ్యతలను అనుభవిస్తారు.

**ప్రయాణ సౌలభ్యం:** గ్రీన్ కార్డ్ హోల్డర్లు అదనపు వీసాలు లేదా అధికారాల అవసరం లేకుండా యునైటెడ్ స్టేట్స్ లోపల మరియు వెలుపల స్వేచ్ఛగా ప్రయాణించవచ్చు. అయితే, విదేశాలకు ఎక్కువ కాలం ప్రయాణించడం వల్ల వారి సహజీకరణ అర్హతను ప్రభావితం చేయవచ్చు.

### గ్రీన్ కార్డ్ కోసం ఎవరు దరఖాస్తు చేసుకోవచ్చు?

**కుటుంబ ఆధారిత వలస:** పౌరుడు లేదా చట్టబద్ధమైన శాశ్వత నివాసి అయిన అర్హత కలిగిన కుటుంబ సభ్యుడు ఉంటే వ్యక్తులు కుటుంబ స్పాన్సర్షిప్ ద్వారా గ్రీన్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. అర్హులైన బంధువులలో జీవిత భాగస్వాములు, తల్లిదండ్రులు, పిల్లలు మరియు తోబుట్టువులు ఉన్నారు.

**ఉపాధి ఆధారిత వలస:** ప్రత్యేక నైపుణ్యాలు, అధునాతన డిగ్రీలు లేదా అసాధారణ సామర్థ్యాలు కలిగిన వ్యక్తులకు ఉపాధి స్పాన్సర్షిప్ ద్వారా గ్రీన్ కార్డులు కూడా అందుబాటులో ఉన్నాయి. అర్హత కలిగిన యుఎస్ కార్మికుల కొరత ఉన్న కొన్ని వృత్తులలో గ్రీన్ కార్డుల కోసం యజమానులు విదేశీ కార్మికులను స్పాన్సర్ చేయవచ్చు.

**శరణార్థులు మరియు ఆశ్రయం పొందినవారు:** యునైటెడ్ స్టేట్స్లో ఆశ్రయం పొందిన శరణార్థులు మరియు వ్యక్తులు ఒక సంవత్సరం నిరంతర నివాసం తర్వాత గ్రీన్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. శాశ్వత నివాసం పొందడానికి వారు కొన్ని ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి మరియు నేపథ్య తనిఖీలలో ఉత్తీర్ణులు కావాలి.

**వీసా సేవలు ప్రభావితం అవుతాయా? :** వైవిధ్య వీసా లాటరీ: వైవిధ్య వీసా లాటరీ, గ్రీన్ కార్డ్ లాటరీ అని కూడా పిలుస్తారు, ఇది యునైటెడ్ స్టేట్స్కు తక్కువ వలస రేట్లు ఉన్న దేశాల నుండి దరఖాస్తుదారులను యాదృచ్ఛికంగా ఎంపిక చేసే కార్యక్రమం. లాటరీ విజేతలు గ్రీన్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది.

**బి.వి.రమణ 94407 40015**

## సరిహద్దు చెక్ పాయింట్లలో తనిఖీలు



ఫాక్స్ న్యూస్ కు ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇచ్చిన ఇంటర్వ్యూలో గ్రీన్ కార్డు హోల్డర్లకు కూడా అమెరికాలో శాశ్వత నివాసం గ్యారంటీ లేదన్న ప్రకటన తర్వాత ప్రభుత్వం ఎయిర్ పోర్టుల్లో, సరిహద్దు చెక్ పాయింట్లలో తనిఖీలు ముమ్మరం చేసింది. ఇదే క్రమంలో కొంతమంది గ్రీన్ కార్డ్ హోల్డర్లు స్వదేశాలకు వెళ్లి తిరిగి వచ్చినప్పుడు వారిని నిర్బంధించి ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో అమెరికాలో శాశ్వత నివాసం ఉండే వారు దేశానికి బయట 180 రోజుల కంటే ఎక్కువ సమయం ఉండకూడదని న్యాయ నిపుణులు సలహా ఇస్తున్నారు. మరోవైపు ట్రంప్ సర్కార్ అక్కడి న్యాయ వ్యవస్థను పట్టించుకోకుండా దూకుడుగా ముందుకెళ్తుండటం కూడా వీరికి ఇబ్బందికరంగా మారింది. తమ నిర్బంధాలు, తనిఖీలపై కోర్టుల్ని ఆశ్రయించినా ఫలితం ఉంటుందా లేదో తెలియని పరిస్థితులు చాలా చోట ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో భారత్ వంటి దేశాల నుంచి అమెరికా వెళ్లిన నిపుణులు, సీనియర్ సిటిజన్లకు కష్టకాలం ఎదురవుతోంది.



## విజయ్ దేవరకొండ చేతుల మీదుగా 'హోం టౌన్' ట్రైలర్




ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ హోం టౌన్ స్ట్రీమింగ్‌కి రెడీగా ఉంది. మన ఇంటి చుట్టు అల్లుకున్న జ్ఞాపకాలు, బంధాల నేపథ్యంతో ఈ వెబ్ సిరీస్ రూపొందింది. రాజీవ్ కనకాల, ఝాన్సీ, ప్రజ్వల్ యాద్మ, సాయిరామ్, అనీ, అనిరుధ్, జ్యోతి కీలక పాత్రల్లో నటించిన ఈ వెబ్ సిరీస్ కు శ్రీకాంత్ రెడ్డి పల్లే దర్శకత్వం వహించారు. నవీన్ మేడారం, శేఖర్ మేడారం నిర్మించారు. ఏప్రిల్ 4వ తేదీ నుంచి హోం టౌన్ వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కు రాబోతోంది. ఈ వెబ్ సిరీస్ ట్రైలర్ ను హీరో విజయ్ దేవరకొండ రిలీజ్ చేశారు. హోం టౌన్ ట్రైలర్ తనకు బాగా నచ్చిందని చెప్పిన విజయ్..వెబ్ సిరీస్ టీమ్ కు తన బెస్ట్ విశెస్ అందించారు. హోం టౌన్ వెబ్ సిరీస్ ట్రైలర్ ఎమోషన్, ఎంటర్‌టైన్‌మెంట్‌తో ఆకట్టుకుంది. ఉపాధి కోసం సొంతూర్లను వదిలి వచ్చినా, ఆ జ్ఞాపకా లను మాత్రం మర్చిపోలేం. మళ్లీ ఆ జ్ఞాపకాలను గుర్తు చేసేలా ట్రైలర్ ఉంది. జ్యోతి ఫొటో స్టూడియో జీవనో పాధిగా ఉన్న రాజీవ్ కనకాల.. తన కొడుకు శ్రీకాంత్ (ప్రజ్వల్ యాద్మ)ను విదేశాల్లో చదివించి గొప్ప స్థాయిలో చూడాలనుకుంటాడు. కానీ శ్రీకాంత్ ఫ్రెండ్స్‌తో సరదాగా గడిపే ఓ సగటు మధ్య తరగతి కుర్రాడు, అతనికి చదువుల మీద శ్రద్ధ ఉండదు. ఇక్కడే కుటుంబంలో సంఘర్షణ ఏర్పడుతుంది. తండ్రి కోరుకున్నట్లు శ్రీకాంత్ విదేశాల్లో చదివేందుకు ఒప్పుకున్నాడా లేదా, కొడుకును విదేశాల్లో చదివించేందుకు మధ్య తరగతి తండ్రి ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నాడు అనేది హోం టౌన్ వెబ్ సిరీస్ ట్రైలర్ లో ఆసక్తికరంగా చూపించారు.

## ఇన్నోవేటివ్ థ్రిల్లింగ్ లవ్ స్టోరీగా "28°C" ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది

"పొలిమేర" చిత్రం విజయంతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు డా. అనిల్ విశ్వనాథ్. ఆయన దర్శకత్వం వహించిన మొదటి సినిమా "28ీC" ఏప్రిల్ 4న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఎమోషనల్‌గా సాగే అద్భుతమైన ప్రేమ కథతో తెరకెక్కిన ఈ చిత్రంలో నవీన్ చంద్ర హీరోగా నటించగా..షాలినీ వడ్నికట్టి హీరోయిన్‌గా కనిపించనుంది. "28ీC" చిత్రాన్ని వీరాంజనేయ ప్రొడక్షన్స్ బ్యానర్



పై ప్రొడ్యూసర్ సాయి అభిషేక్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మాత సాయి అభిషేక్ మాట్లాడుతూ – "28°C" సినిమా గురించి మాట్లాడాలంటే ఎమోషనల్ అవుతాము. ఈ సినిమాను 2018లో స్టార్ట్ చేశాము. ఆ తర్వాత ఓటీటీకి ఇవ్వాలనే ప్రపోజల్స్ వచ్చాయి. కోవిడ్ టైమ్ లో సినిమాను రిలీజ్ చేయలేకపోయాం. అయితే మా సినిమాను ఓటీటీ కంటే బిగ్ స్క్రీన్ మీదకు తీసుకురావాలనే పట్టుదలగా ఉన్నాం. నా కో ప్రొడ్యూసర్స్ కూడా సపోర్ట్ చేశారు. మేమంతా వెయిట్ చేసి థియేట్రికల్ రిలీజ్ కు ఏప్రిల్ 4న తీసుకొస్తున్నాం. సినిమాను థియేటర్స్ లో చూసిన ఫీల్ వేరుగా ఉంటుంది. "28ీC" సినిమా మీ అందరికీ నచ్చి మా ఎఫర్ట్స్ కు మంచి రిజల్ట్స్ ఇస్తుందని ఆశిస్తున్నాం అన్నారు. హీరో నవీన్ చంద్ర మాట్లాడుతూ – "28°C" సినిమా మా టీమ్ అందరికీ ఒక ఎమోషనల్ జర్నీ ఇచ్చింది. 2018లో దర్శకుడు అనిల్ విశ్వనాథ్ నాకు ఈ కథ చెప్పాడు. కథ వినగానే ఇంప్రెస్ అయ్యాను. 2019లో సినిమా ఫినిష్ చేసి రిలీజ్ చేయాలని ప్లాన్ చేశాం. అయితే కోవిడ్ వల్ల అప్పటి పరిస్థితులు ఎలా ఉండేవో మీ అందరికీ తెలుసు. ఓటీటీ ఆఫర్స్ వచ్చినా మా ప్రొడ్యూసర్ సాయి అభిషేక్ ఇవ్వలేదు. థియేటర్ లోనే ఈ సినిమాను రిలీజ్ చేయాలని పట్టుదలగా ఉన్నారు. డాక్టర్స్ అయిన ఓ జంట ప్రేమ కథ ఇది. చాలా ఫ్రెష్ లవ్ స్టోరీ, కథలో చాలా థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఉంటాయి. "28°C"లోనే హీరోయిన్ క్యారెక్టర్ ను ఉంచాలి లేకుంటే తనకు ప్రాబ్లమ్ అవుతుంది. ఈ పాయింట్ విన్నప్పుడు ఎగ్జైటింగ్‌గా అనిపించింది. వంశీ నందిపాటి ఈ సినిమాను రిలీజ్ చేస్తుండటం సంతోషంగా ఉంది. మా సాంగ్స్, ట్రైలర్‌కు మంచి రెస్పాన్స్ ఇస్తున్నారు.

## 'షష్టిపూర్తి' కోసం ఇసై జ్ఞాని 'ఏదో ఏ జన్మలోదో' పాట

రూపేష్ కథానాయకుడిగా, నిర్మాతగా మా ఆయి ప్రొడక్షన్స్ సంస్థ నిర్మిస్తున్న సినిమా 'షష్టిపూర్తి'. రాజేంద్ర ప్రసాద్, అర్చన ప్రధాన పాత్రధారులు. ఆకాంక్ష సింగ్ కథానాయిక. పవన్ ప్రభ దర్శకుడు. ఈ చిత్రానికి మేస్ట్రో ఇళయరాజా సంగీత దర్శకుడు. ఆయన సంగీతంలో తొలిసారి ఆస్కార్ పురస్కార గ్రహీత ఎంఎం కీరవాణి పాట రాయడం విశేషం. ఆస్కార్ అవార్డు విజేతగా నిలిచిన తర్వాత కీరవాణి రాసిన తొలి గీతం కూడా ఇదే కావడం విశేషం. ఇద్దరు దిగ్గజ సంగీత దర్శకుల కలయికలో రూపొందిన 'ఏదో ఏ జన్మలోదో' అంటూ సాగే గీతాన్ని ఈ రోజు ప్రఖ్యాత సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ నేడు విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు పవన్ ప్రభ మాట్లాడుతూ "మేం ఇళయరాజా దగ్గరకు పాటల రికార్డింగ్ కోసం చెన్నై వెళ్లాం. రెండు పాటలకు బాణీలు అందించారు. సెకండ్ సాంగ్ రికార్డింగ్ టైంలో మూడో పాట కూడా తీసుకోవచ్చు కదా, మళ్ళీ రావడం ఎందుకని రాజా చెప్పారు. సందర్భం చెప్పిన తర్వాత ఆయనొక బాణీ ఇచ్చారు. రెగ్యులర్ టైపు సాంగ్ కాదది. ఆ పాటలో కథ చెప్పాలి. ఆ అమ్మాయి జీవితంలో జరిగిన విషయాలు చెబుతున్నట్టు ఉండాలి. అలాగే, ప్రేమిస్తున్న వ్యక్తికి ఆ అమ్మాయి తాను ఇలా ఉండబోతున్నానని చెప్పాలి. అప్పటికి రెహమాన్ , చైతన్య ప్రసాద్ పాటలు రాశారు. వాటిలో వాళ్ళ స్టైల్ వినబడుతోంది. కొంచెం కొత్తగా వెళదామని అనుకున్నాను. కీరవాణిలో చమత్కారమైన రైటర్ ఉంటారు. ఆయన రాస్తే అందరికీ అర్థమయ్యేలా, సాహిత్య విలువలతో, క్యాచీగా ఉంటుందని



అనిపించింది. మెల్లగా నా మనసులో మాటను రూపేష్ కి చెప్పాను. ఆ తర్వాత చైతన్య ప్రసాద్ చెవిలో వేశా. ట్రై చేద్దామని ఆసక్తి చూపించారు. అప్పుడు ఆ తర్వాత మరో ఆలోచన లేకుండా కీరవాణిని సంప్రదించాం. ఆయనకు చైతన్య ప్రసాద్ ఫోన్ చేశారు. వేరే సినిమా రీ రికార్డింగ్ చేయడం కోసం ఆయన చెన్నైలో ఉన్నారు. వెంటనే కలిసి 'షష్టిపూర్తి'లో పాట రాయమని అడిగాం. రాజాకి చెప్పారా? అని కీరవాణి అడిగారు. మీరు ఓకే అంటే చెబుదామని చెప్పాను అని అన్నారు.

## 'రాబిన్‌హుడ్' లాంటి హిలేరియస్ ఫన్ ఉన్న సినిమా



హీరో నితిన్ హైలీ యాంటిసిపేటెడ్ హీస్ట్ కామెడీ ఎంటర్ టైనర్ రాబిన్‌హుడ్. శ్రీలీల కథానాయికగా నటించింది. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ హై బడ్జెట్ తో నిర్మించారు. ఈ చిత్రంలో నట కిరీటి రాజేంద్రప్రసాద్ కీలక పాత్ర పోషించారు. ఆస్ట్రేలియా డైనమిక్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ప్రత్యేక అతిథి పాత్రలో నటించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించిన పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. ఈ సినిమా మార్చి 28న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రీలీల విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**రాబిన్‌హుడ్‌లో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?**

ఇందులో నా పాత్ర పేరు నీరా వాసుదేవ్. ఫారిన్ నుంచి ఇండియా వచ్చిన అమ్మాయిగా కనిపిస్తాను. తను తన సొంత ప్రపంచంలో ఉంటుంది. ఈ ప్రపంచమంతా తన చుట్టూనే ఉంటుందని అనుకుంటుంది. ఈ క్యారెక్టర్ చాలా క్యూట్ అండ్ బబ్లీగా ఉంటుంది. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది.

**మొదట ఈ సినిమాకి రష్మికని అనుకున్నారు కదా.. తర్వాత మీరు ఈ ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?**

వరుస రిలీజ్ తర్వాత నా ఎడ్యుకేషన్ కోసం కొంత గ్యాప్ తీసుకోవాలని అనుకున్నాను. అలాంటి సమయంలో వెంకి కాల్ చేశారు. నిజానికి రష్మికకి చాలా నచ్చిన క్యారెక్టర్ ఇది. డేట్స్ కుదరకపోవడం వల్ల చేయలేదు. పుష్ప షూటింగ్లో కలిసినప్పుడు ఆల్ ది బెస్ట్ చెప్పారు. నాకు కూడా చాలా నచ్చి చేశాను.

**నితిన్‌తో రెండోసారి కలిసి వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

నితిన్‌తో వర్క్ చేయడం చాలా కంఫర్టబుల్‌గా ఉంటుంది. చాలా ప్రశాంతంగా ఉంటుంది. ఆయన ఫ్యామిలీ పర్సన్ లాగా ఉంటారు. సినిమాపై టీమంతా చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నాం. మాకు చాలా టైం దొరికింది. చాలా క్వాలిటీతో ఈ సినిమాని ఆడియన్స్ ముసుకు తీసుకొస్తున్నాం. సినిమాని ఆడియన్స్ మంచి హిట్ చేస్తారనే నమ్మకం ఉంది. ఈ సినిమాతో నితిన్ గారు నాది హిట్ పెయిర్ అవుతుందనే నమ్మకం ఉంది.

వెన్నెల కిషోర్, రాజేంద్రప్రసాద్ ట్రాక్ గురించి?


వెన్నెల కిషోర్ రాజేంద్రప్రసాద్ ట్రాక్ షూట్ చేస్తున్నప్పుడే పడి పడి నవ్వాము. ఇందులో వెన్నెల కిషోర్ కామెడీని చాలా ఎంజాయ్ చేశాను. మా ఇద్దరి మధ్య వచ్చే సీన్స్ కూడా హిలేరియస్‌గా ఉంటాయి. మొన్న సినిమా చూసినప్పుడు కూడా విపరీతంగా ఎంజాయ్ చేశాం. రాజేంద్రప్రసాద్ గురించి మనం చెప్పాల్సిన అవసరం లేదు. ఇందులో కామెడీ అదిరి పోతుంది. ఇంత ఫన్ ఉన్న సినిమాని నా కెరీర్లో ఇప్పటివరకు చేయలేదు. నా కెరీర్లో కంప్లీట్ ఫన్ ఎంటర్‌టైనర్ గా నిలిచే సినిమా ఇది.

**మైత్రి మూవీ మేకర్స్ గురించి?**

నేను మైత్రి ఫ్యామిలీలో ఉన్నానని చెప్పుకోవడం చాలా గర్వంగా ఉంటుంది. వారి బ్యానర్‌లో నటించడం చాలా ఆనందంగా ఉంది. చాలా మంచి ప్రొడ్యూసర్స్. చాలా కంఫర్టబుల్‌గా చూసుకుంటారు ఇంట్లో సినిమా చేస్తే ఎలా ఉంటుందో అంత హ్యాపీగా ఉంటుంది.

## "జయహెూ రామానుజ" సాంగ్స్ రిలీజ్

లయన్ డా. సాయి వెంకట్ నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న సినిమా "జయహెూ రామానుజ". ఈ చిత్రాన్ని సుదర్శనం ప్రొడక్షన్స్ లో సాయి ప్రసన్న, ప్రవల్లిక నిర్మిస్తున్నారు. అమెరికా నటి జో శర్మ హీరోయిన్‌గా నటిస్తుండగా..సుమన్, ప్రవల్లిక ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమా త్వరలో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ, సంస్కృత భాషల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. తాజాగా ఈ చిత్ర సాంగ్స్ రిలీజ్ కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ ముత్యాల రాందాస్ మాట్లాడుతూ – లయన్ సాయి వెంకట్ నాకు మంచి మిత్రులు. ఆయన జయహెూ రామానుజ వంటి గొప్ప సినిమాను రూపొందించడం సంతోషంగా ఉంది. పాన్ ఇండియా భాషల్లో తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ, సంస్కృతంలో ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నారంటే ఇది చిన్న సినిమా అనకూడదు. ఈ చిత్రాన్ని గ్రాండ్ రిలీజ్ చేయడంలో మా వంతు సపోర్ట్ చేస్తాం. జయహెూ రామానుజ సాయి వెంకట్ కు మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నా అన్నారు. నిర్మాత, సినీ జర్నలిస్ట్ సురేష్ కొండేటి మాట్లాడుతూ – "జయహెూ రామానుజ" సాంగ్స్ లాంఛ్‌లో పాల్గొనడం సంతోషంగా ఉంది. ఈ సినిమా మంచి విజయం సాధించి సాయి వెంకట్‌కి గొప్ప పేరు తీసుకురావాలని కోరుకుంటున్నా. ఈ రోజు పుట్టినరోజు జరుపుకుంటున్న సాయివెంకట్ గారికి శుభాకాంక్షలు అందిస్తున్నా అన్నారు.



## విజయ్ హీరోగా 'జన నాయగన్'



దళపతి విజయ్ చివరి సినిమా 'జన నాయగన్' జనవరి 9, 2026న విడుదల కాబోతోందని మేకర్లు అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రానికి హెచ్. వినోద్ దర్శకత్వం వహిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ భారీ ఎత్తున ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దళపతి విజయ్ సినీ ప్రయాణానికి నివాళిలా ఈ చిత్రం ఉంటుందని మేకర్లు ఇది వరకు చెప్పేశారు. తాజాగా రిలీజ్ డేట్ ప్రకటించి మరింతగా హైప్ క్రియేట్ చేశారు. దళపతి విజయ్ నటిస్తున్న ఈ జన నాయగన్ చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతి బరిలోకి దించుతున్నారు. సంక్రాంతి సందడి మొదలయ్యే కంటే ముందే బాక్సాఫీస్ వద్ద విజయ్ సందడి షురూ కానుంది. కోలీవుడ్‌లో పొంగల్ అంటే విజయ్ సాధించిన రికార్డులు, వసూళ్ల వర్షం అందరికీ గుర్తుకు వస్తుంటుంది. ఇక చివరగా ఇలా సంక్రాంతి బరిలోకి విజయ్ వచ్చి రికార్డులు సునామీని సృష్టించబోతోన్నారని అందరికీ అర్థమై ఉంటుంది. విజయ్ బర్త్ డే సందర్భంగా రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్లకు మంచి స్పందన వచ్చింది. స్టైలిష్ లుక్‌లో విజయ్ తన ఫ్యాన్స్‌ను ఇట్టే కట్టిపడేశారు.

## ఏప్రిల్ 4న థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న "సీతన్నపేట గేట్"

వేణుగోపాల్, 8పీఎం సాయి కుమార్, పార్థు, రఘుమారెడ్డి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "సీతన్నపేట గేట్". ఈ చిత్రాన్ని వైఎంఆర్ క్రియేషన్స్, ఆర్ఎస్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. వై రాజ్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్ కథతో రూపొందిన "సీతన్నపేట గేట్" సినిమా ఏప్రిల్ 4వ



తేదీన గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈరోజు ఈ సినిమా ప్రెస్ మీట్ ను హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వై రాజ్ కుమార్ మాట్లాడుతూ – మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలే అని కార్ల్ మార్క్స్ చెప్పినట్లు మన సమాజంలో చాలా వరకు మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాలుగానే ఉంటు న్నాయి. కొన్నిసార్లు ఇవి అక్రమ సంబంధాలుగా మారుతున్నాయి. ఇలాంటి కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా సీతన్నపేట గేట్ సినిమాను రూపొందించాను. తెలుగు, కన్నడలో స్టార్ హీరోస్ తో సినిమాలు రూపొందించిన ఆర్ఎస్ ప్రొడక్షన్స్ వంటి పెద్ద సంస్థలో నేను మూవీ చేయడం హ్యాపీగా ఉంది. నాకు ఈ అవకాశం ఇచ్చిన ప్రొడ్యూసర్ ఆర్ శ్రీనివాస్ గారికి థ్యాంక్స్. ప్రేక్షకులు ఊహించని ట్విస్ట్‌తో సీతన్నపేట గేట్ సినిమా కథనం సాగుతుంది. ఆద్యంతం ఆసక్తికరంగా సినిమా మిమ్మల్ని ఆకట్టుకుంటుంది అన్నారు.

## 'బ్యూటీ' భామ నీలఖికి యంగ్ సెన్సేషన్ అవార్డ్



'బ్యూటీ' చిత్రంతో నీలఖి త్వరలోనే ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నారు. ఈ సినిమాను గీతా సుబ్రమణ్యం, హలో వరల్డ్ ఫేమ్ వర్ధన్ తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో అంకిత్ కొయ్య, నీలఖి హీరో హీరోయిన్లుగా నటించారు.నీలఖి తెలుగులోకి పరిచయం కాక ముందే ఒడిశాలో తన సత్తాను చాటుకుంటున్నారు. ఒడిశాలో నెంబర్ వన్ చానెల్ అయిన తరంగ్ టీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన తరంగ్ సినీ ఉత్సవ్ కార్యక్రమంలో యంగ్ సెన్సేషన్ ఆఫ్ ది ఇయర్ డెబ్యూ ఫీమేల్ కేటగిరీలో నీలఖికి అవార్డు వచ్చింది. ఇక తెలుగులోనూ నీలఖి తన మార్క్ వేసుకుంటారని బ్యూటీ టీం ఎంతో నమ్మకంగా ఉంది. ఇప్పటికే రిలీజ్ చేసిన బ్యూటీ పోస్టర్లు, టీజర్‌లో నీలఖి అందరినీ ఆకట్టుకున్నారు. ఎమోషన్స్ పండించడంలోనూ నీలఖి పర్ఫామెన్స్ బాగుందని టీం ఇదివరకే చెప్పేసింది. ఇక బ్యూటీ సినిమాతో నీలఖి తెలుగులోకి గ్రాండ్ ఎంట్రీ ఇచ్చేందుకు సిద్దంగా ఉన్నారు. త్వరలోనే బ్యూటీ చిత్రం థియేటర్లోకి రానుంది. వానరా సెల్యులాయిడ్ బ్యానర్ మీద మారుతి టీం ప్రొడక్ట్‌తో కలిసి జీ స్టూడియోస్ సమర్పిస్తున్న చిత్రం బ్యూటీ. ఈ మూవీకి అడిదాల విజయపాల్ రెడ్డి, ఉమేష్ కేఆర్ బన్సాల్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.

## 'కన్నప్ప' నుంచి 'మల్లు' పాత్రలో రఘు బాబ



డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన 'కన్నప్ప' ఏప్రిల్ 25న థియేటర్లోకి రాబోతోంది. అవా ఎంటర్టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద డా. మోహన్ బాబు ఈ చిత్రాన్ని నిర్మించగా.. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన కన్నప్ప పోస్టర్లు, టీజర్లు, పాటలు సినిమా మీద అంచనాల్ని పెంచేశాయి. రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో కన్నప్ప టీం ప్రమోషన్స్‌ను మరింతగా పెంచేసింది. ఈ క్రమంలో మంగళవారం నాడు రఘు బాబు పాత్రకు సంబంధించిన పోస్టర్‌ను రిలీజ్ చేశారు. కన్నప్ప చిత్రంలో రఘు బాబు మల్లు అనే ఓ పాత్రను పోషించారు. ఈ కారెక్టర్‌ను రివీల్ చేస్తూ వదిలిన పోస్టర్ అందరినీ ఆకట్టుకునేలా ఉంది.రఘు బాబు ఈ పోస్టర్లో ఆగ్రహంగా కనిపిస్తున్నారు. చూస్తుంటే ఏదో యాక్షన్ సీన్ కి రెడీ అవుతున్నట్టుగా కనిపిస్తోంది. ఇప్పటికే శివయ్యగా అక్షయ్ కుమార్, పార్వతీ మాతగా కాజల్ అగర్వాల్‌ను, రుద్రుడిగా ప్రభాస్‌ను, మహదేవ శాస్త్రిగా మోహన్ బాబు పాత్రలకు సంబంధించిన పోస్టర్లు అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ట్రైలర్‌ను రిలీజ్ చేసేందుకు కన్నప్ప టీం సంసిద్ధం అవుతోంది. ఏప్రిల్ 25న ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ,మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో రిలీజ్ చేయబోతోన్నారు.


**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**